ఆంధ్రజ్యోతి

20

అమరావతి కృష్ణా

శుక్రవారం 25 ఆగస్టు 2017





వసూలు చేయాల్సిన చార్జీల పట్టిక



అదనంగా రూ. 200 వసూలు చేసి ట్రక్కులోకి ఎత్తుగా పోసిక ఇసుక

# అడ్డగోలు దోపిడీ

- ప్రవేశించే ముందు రూ.400 వసూలు
- లోపల కార్మికులు మరో రూ.200 వసూలు
- రొయ్యూరు ఉచిత ఇసుక క్వారీలో ప్రభుత్వ విధానానికి తూట్లు

9 లో

ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే తాట తీస్తామని, పీడీ యాక్ట్ బనాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చేస్తున్న హెచ్చరికలు తెలుగుదేశం నాయకుల ముందు పని చేయటం లేదు. కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకుని ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏదో ఒక రకంగా దీనికి తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు ప్రజల నుంచి అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారు. తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు క్వారీలో ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్ చార్జీ రూ.300 వసూలు చేయాలని ప్రభుత్వం రేట్లను అధికారికంగా ప్రకటించినా ఇక్కడ రూ. 600 వసూలు చేస్తూ ఉచిత ఇసుక విధానాన్ని నీరుగారుస్తున్నారు. రహదారి అభివృద్ధి పేరుతో మండల స్థాయికి చెందిన ఒక టీడీపీ నేత, ఆయన అనుచరులు క్వారీని నడుపుతున్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం...





ఆధార్ కార్డు చూపిస్తున్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్

# క్షమాపణ చెప్పండి... ససేమిరా!

8 లో

- కబడ్డీ జూనియర్స్ ఎంపిక ప్రక్రియపై క్రీడాకారుల ఆందోళన
- తమకు అవకాశం కల్పించడం లేదంటూ మైదానం వద్ద బైఠాయింపు
- పోలీసుల రంగప్రవేశం

క్రీడాకారులు, అసోసియేషన్ పెద్దల మధ్య విభేదాలు మరోసారి రాజుకున్నాయి. కబడ్డీ జూనియర్స్ ఎంపికకు అవకాశం కల్పించాలంటూ క్రీడాకారులు, క్షమాపణ చెప్పండి తరువాత చూద్దాం అంటూ అసోసియేషన్ పెద్దలు మొండి పట్టు పట్టారు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కొత్త కళను సంతరించుకుంటోంది. అక్టోబరు నెల వరకు సాగే సార్వా నాట్లు ఆగస్టు చివరి నాటికే తుది దశకు చేరుతున్నాయి. ఇప్పటికే 2.11 లక్షల హెక్టార్లలో నాట్లు పూర్తికాగా, ఇంకా ఏడెనిమిది మండలాల్లో కొనసాగుతున్నాయి. సెప్టెంబరు మొదటి వారానికి మొత్తంగా పూర్తవుతాయనే అంచనాలో వ్యవసాయ శాఖ అధికారులున్నారు. సకాలంలో పట్టిసీమ నీరు డెల్టా కు విడుదల కావడం, వరుణుడు కరుణించడంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ గత ఏడాది కంటే మెరుగ్గా ముందుకు సాగుతోంది.

- ఇప్పటికే 2.11 లక్షల హెక్టార్లలో నాట్లు పూర్తి
- సెప్టెంబరు మొదటి వారానికి మొత్తంగా పూర్తి
- ఖరీఫ్‌కు ఊతమిచ్చిన పట్టిసీమ, వర్షాలు

19 లో

# తుది దశకు



కృత్తివెన్నులో నాట్లు వేస్తున్న కూలీలు

# మీ ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ చిరునామా భద్రమేనా..?




మీరు డెస్క్‌టాప్, ల్యాపీ, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ ఏదైనా కానివ్వండి.. ఇంటర్ నెట్ వాడుతున్నారు కదా... అయితే మీ ఆపరేటర్ మీకు ఒక ఐపీ నెంబర్ ఇస్తారు. దానినే ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ నెంబరు అంటారు. మీరు ఏ డివైజ్ నుంచి నెట్ వాడుతున్నా మీకు కేటాయించిన ఐపీ నెంబర్‌తో కనెక్ట్ అవుతుంది. అయితే దీనిని భద్రంగా ఉంచుకునే మార్గం మాత్రం చాలా మందికి తెలియదు. కొన్ని సార్లు మీరు ఏ వెబ్‌సైట్‌ను చూస్తున్నారో, మీ ట్రాక్‌ను మరొకరు చూడొచ్చు. ఇలా కాకుండా మీ ఐపీ అడ్రస్‌ను సురక్షితంగా ఉంచుకోవడం ఎలా అనే దాని మీద చిట్కాలు మీకోసం..

- మొగల్రాజపురం

### ● వీపీఎన్ ద్వారా సురక్షితం

వర్చువల్ ప్రయివేట్ నెట్ వర్క్ ఎన్‌క్రిప్షన్ ద్వారా ఆన్‌లైన్‌లో మీ డేటాను భద్రంగా ఉంచుకోవచ్చు. ఇలా ఉచిత వీపీఎన్‌లు ఆన్‌లైన్‌లో చాలా ఉన్నాయి. మీకు నచ్చిన వీపీఎన్‌ను ఎంచుకోవచ్చు. మీ ఐపీని దాచడానికి ఇంటర్‌నెట్ రిక్వెస్ట్ ప్రాసెస్ చేయబడే అదనపు హబ్ ఉంటుంది.





### ● అప్‌డేట్ అవ్వాలి

మీరు రౌటర్ వాడుతున్నట్లయితే నెట్ వర్క్ బయట నుంచి మీ ఫైర్వాల్ డేటాను సేకరిస్తుంది. మీ రౌటర్‌లో వాడే పాస్ వర్డ్ ఎపుడూ మార్చుతూ ఉండాలని గుర్తుంచుకోండి. ఇక్కడ డిఫాల్ట్ పాస్ వర్డును చాలా సులువుగా ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసుకోవచ్చు.




### ● ప్రాక్సీ సర్వర్

సర్వర్లు, హోమ్‌నెట్ వర్క్ ఇంటర్‌నెట్‌ల మధ్య వారధిగా పనిచేస్తాయి. ప్రాక్సీసర్వర్ మీ డేటాను ఇనేబిల్ చేస్తుంది. అందుకోసం మీ ఐటీ చిరునామాను ఉపయోగిస్తుంది. ఈ హోస్ట్ సర్వర్ ప్రాక్సీ, ఐపీ నెంబరును గుర్తిస్తుంది కాని మీ హోం ఐపీ చిరునామాను మాత్రం కాదు.




### ● టూల్స్

ప్రాక్సీ సర్వర్‌లకు సపోర్టు ఇచ్చే ఇంటర్ నెట్‌లు అందుబాటులో ఉన్నాయి. స్విచ్చోసి అనే పిలవబడే ఫైరాక్స్ వెబ్ బ్రౌజర్‌లో ప్రాక్సీ సర్వర్‌లను కలిగి ఉంటుంది. మీ సెట్టింగ్స్‌ను ప్రయివేట్‌గా మార్చు కునేందుకు వీలుంటుంది. దీంతో మీకు తెలి యని వ్యక్తులు మీ ఐపీ నెంబరును గుర్తించ లేరు.





## ఆండ్రాయిడ్ 8.0 ఓరియో వచ్చేస్తోంది




ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో సరికొత్త వెర్షన్ 8.0 ఓరియో వచ్చేస్తోంది ఆండ్రాయిడ్ 7.0తో పోల్చుకుంటే దీనిలో ఏమి కొత్త ఫీచర్‌లు ఉన్నాయనే సందేహం రావడం సహజం. కొత్త ఫీచర్‌లేంటో చదవండి మీకే తెలుస్తుంది. ఆండ్రాయిడ్ ఓఎస్ ఉన్న డివైజ్‌లో చాలా వాటిల్లో ప్రధాన సమస్య ఒక్కోసారి డివైజ్ దానంతటదే స్విచాఫ్ అయిపోవడం, వెంటనే ఆన్ అవడం జరుగుతుంటుంది. ఒక్కోసారి ఫోన్ సెట్టింగ్స్ కూడా మారిపోతుంటాయి. ఇది ఎందుకు జరుగుతుందో ఇంతవరకు గుర్తించలేకపోయారు. కాని ఈ సమస్యకు మాత్రం బూట్‌లూపింగ్ అని పేరు పెట్టారు. ఈ సమస్యను అధిగమించడానికి ఈ ఓరియోలో రెస్క్యూ పార్టీ పేరుతో ఒక ఫీచర్‌ను ఉంచారు. దీని వల్ల మీ డివైజ్‌లో బూట్ లూపింగ్ సమస్య వస్తే దానంతట అదే గుర్తించి, వెంటనే యాక్టివేట్ అవుతుంది. దీంతో డివైజ్ రికవరీ మోడ్‌లోకి వెళుతుంది. అక్కడ యూజర్ తన ఫోన్‌ను సులభంగా ఫ్యాక్టరీ రీ సెట్ చేసుకోవచ్చు. అలా చేసుకున్నాక డివైజ్ రీ స్టార్ట్ అయి, ఎప్పటిలానే పని చేస్తుంది. మీ ఫోన్ సెట్టింగ్స్ కూడా భద్రంగా ఉంటాయి. ఇంకా మిగిలిన ఫీచర్స్ ఏమిటనేది కంపెనీ వెల్లడించాల్సి ఉంది.

## అత్యంత తక్కువ ధరకే స్మార్ట్ టివి


32 అంగుళాల స్మార్ట్ టివి


39 అంగుళాల స్మార్ట్ టివి

ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ మితాషి అతి చవకైన స్మార్ట్ టీవీని లాంచ్ చేసింది. 32 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీ ధర 22,990, 39 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీ ధర 39,990 రూపాయలుగాను నిర్ణయించింది. ఇవి రెండూ ఆన్‌లైన్ రిటైలర్ అమెజాన్‌లో ప్రత్యేకంగా లభిస్తున్నాయి. వీటిని ప్రత్యేక ఆఫర్ కింద అమెజాన్ 20,990 రూపాయలకు, 34,990 రూపాయలకు అందిస్తోంది. మూడు సంవత్సరాల వారంటీ కూడా ఉంది. ఫీచర్‌ల విషయానికి వస్తే ఆండ్రాయిడ్ 4.4 కిట్‌క్యాట్ ఆపరేటింగ్ సిస్టం, కర్వ్‌డ్ స్క్రీన్ డైనమిక్ కాంట్రాస్ట్, 1.1 గిగా హెడ్జ్ కోర్టెక్స్ ఏ7 ప్రాసెసర్, విత్ మాలి 400 ఇంటూ 2 జిపియు, 1 జీబీ ర్యామ్, 8 జీబీ స్టోరేజ్, మైక్రోఎస్‌డీ కార్డు రీడర్ ద్వారా స్టోరేజ్ సామర్థ్యం పెంచుకోవచ్చు.

### శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

**ప్రత్యేక దర్శనం :** ఆగస్టు 30 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


**కాటేజీలు :** అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

**ఆర్జితం :** అక్టోబర్ 24వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలం కరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్ల ను శుక్రవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్స వాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

**గమనిక :** ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

### దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

# వెల్‌నెస్ సెంటర్లుగా హెల్త్ సబ్‌సెంటరు

## వైద్య ఆరోగ్య శాఖ జేడీ నాగమల్లేశ్వరి



రావివారిపాలెం పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న జేడీ నాగమల్లేశ్వరి

**రావివారిపాలెం (మోపిదేవి):** వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య ఉపకేంద్రాలను వెల్‌నెస్ కేం ద్రాలుగా ఆధునీకరించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా ప్రత్యే కాధికారి ఆర్.నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. గురువారం ఉద యం ఆమె మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ అధికారులు శేషవస్త్రాలతో సత్కరించి స్వామి ప్రసాదాలను ఆమెకు అందించారు. అనంతరం ఆమె రావి వారిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లా డుతూ జిల్లాలో 620 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉండగా, వాటిలో ప్రస్తుతం 74 ఉప కేంద్రాలు సొంత భవనాలు కలిగి ఉండి పనిచేస్తున్నా యన్నారు. వాటిలో మొదటి విడతగా ప్రభుత్వం 12 ఆరోగ్య ఉప కేంద్రాలను గుర్తించి వెల్‌నెస్ సెంటర్లుగా ఆధునీకరించనున్నట్లు చెప్పారు. వెల్‌నెస్ సెంటర్లలో కాన్పులు, పిల్లలకు అవసరమైన వసతులు, కుటుంబ నియంత్రణ, వృద్ధులకు అవసరమైన చికిత్సలు, కంటి వైద్యం, దంత వైద్యంతోపాటు అవసరమైన అన్నిరకాల వైద్యసేవలను వెల్‌నెస్ సెంటర్ల ద్వారా అం దించటమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రస్తుతం ఉప కేంద్రాల్లో మూడు గదులు మాత్రమే ఉన్నాయని, వెల్‌నెస్ సెంటర్లలో అదనంగా రెండు గదులు నిర్మించనున్నట్లు ఆమె తెలిపారు. ఎం.ఆర్ వ్యాక్సిన్ ఇప్పటివరకు 7.50 లక్షల మందికి అందించారన్నారు. జిల్లాలో ఎం.ఆర్ వ్యాక్సిన్ 9.50 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా, 7.50 లక్షల మందికి ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీహెచ్‌ఈవో ఎ.ఎస్.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజిస్టులకు, ఉపాధ్యాయులకు ఎన్‌ఎల్‌పీలో శిక్షణ

**గుడివాడ (రాజేంద్రనగర్) :** అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేయగల శక్తియుక్తులు అందరిలో ఉంటాయని, వాటిని వెలికి తీయాలంటే ఎలా ఉండాలో తెలియచేసే న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రాం(ఎన్‌ఎల్‌పీ)లో సైకాలజిస్టులకు, ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రత్యూషసుబ్బారావు, రాష్ట్ర సెక్రటరీ జనరల్ యు టైటస్‌పాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహంతి ఎం మన్నేలు గురు వారం తెలిపారు. స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ పటమటలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 27న ఎన్‌ఎల్‌పి ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 26 సాయంత్రం 5 గంటలలోపు 9030644440, 9849552532 నంబర్లను సంప్రదించాలన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తారు.



# పాములలంకలో అదుపులోనే జ్వరాలు

**● డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీతమ్మ**



**పాములలంక(తోట్లవల్లూరు) :** మండలంలోని పాము లలంకలో జ్వరాలు విజృంభించిన నాటి నుంచి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో వి.సీతమ్మ ప్రత్యేక వైద్య శిబిరానికి వస్తు న్నారు. గత ఐదు రోజులుగా పాములలంక వచ్చి వైద్యసేవ లను పర్యవేక్షించటమే కాకుండా రోగులను పరీక్షిస్తున్నారు. గురువారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ పాములలం కలో జ్వరాలు అదుపులోకి వస్తున్నాయని చెప్పారు. రక్త పరీ క్షల రిపోర్టులు పరిశీలిస్తే టైఫాయిడ్, డెంగ్యూ పాజిటి వ్‌లుగా రాలేదని, అన్ని వైరల్ జ్వరాలే అని ప్రజలు ఆందోళ న చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రత్యేక వైద్య శిబిరంలో యాంటీబయోటిక్స్, ఫ్లూయిడ్స్ అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచామన్నారు. పాముల నాగరత్నం, శీలం రాజ్యం మృతిపై మాట్లాడుతూ వారు జ్వరంతో చనిపోలేదని, గుండెనొప్పితో మృతి చెందారన్నారు. జ్వరంలో అకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చిందన్నారు.



విజయదుర్గమ్మ దేవస్థానాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

# విజయదుర్గమ్మ దేవస్థానం దేవాదాయ శాఖ స్వాధీనం

**● అర్చకుడికి నోటీసు ఇచ్చిన అధికారులు**

**గుడివాడ టౌన్ :** స్థానిక 34వ వార్డులో ఉన్న విజయదుర్గమ్మ దేవస్థానాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ వై.అనురాధ ఆదేశాల మేరకు గుడివాడ డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె.సురేష్‌బాబు నేతృత్వంలో గురువారం దేవాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ప్రైవేట్ కమిటీ ఆధ్వ ర్యంలో అమ్మవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆలయ అర్చకునికి నోటీసు ఇచ్చారు. సంతకం చేయించుకొని దేవాలయానికి సంబంధించిన ఆస్తుల వివరాలు, అమ్మవారి బంగారు ఆభరణాల వివరాలు నమోదు చేసుకున్నారు. ఆలయంలోని హుండీలకు సీల్ వేశారు. దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె సురేష్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఈ దేవాలయం ప్రైవేట్ కమిటీ నిర్వహణలో నడుస్తోందన్నారు. ఆదాయం ఉన్న దేవాలయాలను దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకుంటుందన్నారు. దీనిలో భాగంగానే ఈ విజయదుర్గమ్మ అమ్మవారి దేవస్థానాన్ని కూడా దేవాదాయ శాఖ తమ ఆధీనంలోకి తీసుకుందన్నారు. దేవాలయ ఆస్తిపాస్తులు, అమ్మవారి బంగారు ఆభరణాలు, దేవాలయ తాళాలు వివరాలు కూడా నమోదు చేసుకున్నామన్నారు. ఏమైనా వివరాలు కావాల్సినవారు దేవాదాయ శాఖ కార్యాలయంలో తెలుసు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సత్రం మేనేజర్ చలసాని శేషగిరి రావు, సింగరాయపాలెం బావాజి మఠం ఈవో వి.శ్రీనివాసరావు, యలమర్రు దేవస్థానం ఈవో కె.వి.ఎల్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### వారసత్వ సంపదకు పర్యాటక రంగానికి

## విడదీయరాని సంబంధం

**నూజివీడు టౌన్:** వారసత్వ సంపదకు పర్యాటక రంగానికి విడదీయరాని సం బంధం ఉందని, నూజివీడు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్ డైరెక్టర్ వి.విదాసు అన్నారు. గురువారం ప్రపంచ పర్యాటక దినోత్స వాన్ని పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్క రించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ కేంద్రాల్లో వరల్డ్ టూరిజం డే సెలబ్రేషన్స్ 2017 సం బంధించి పోటీ పరీక్షలను నిర్వహించ టం అందులో ట్రిపుల్‌ఐటీ ఒక భాగ మవ్వ డంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సివిల్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకుడు జి.చంద్రశేఖర్‌ను ట్రిపుల్ ఐటీ నూజివీడు కేంద్ర నిర్వహణ అధి కారిగా నియమించటంపై ఆయన అభి నందన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ పీఆర్వో సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సినిమాలు

**చల్లపల్లి: సాగర్:** అర్జున్‌రెడ్డి, **కోమల:** వివేకం, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** అర్జున్‌రెడ్డి

## గ్యాస్ సమాచారం

**అవనిగడ్డ:** విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 29 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 27న

(ఆగస్టు 26వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు



కోడూరులో మట్టి విగ్రహాలతో విద్యార్థుల ర్యాలీ

**మోపిదేవి:** పర్యావరణ పరిరక్షణకు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించటం ఎంతో శ్రేయస్కరమని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం ఈవో ఎం.శారదాకుమారి అన్నారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను 500 మందికి ఉచితంగా గురువారం ఉదయం పంపిణీ చేశారు. తొలుత స్వామివారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి మట్టి గణపతులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల వాతావరణ కాలుష్యం విపరీతమై మానవునికి ఎంతో హాని కలిగిస్తాయన్నారు. మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావు, ప్రధాన అర్చకులు బుద్ధు పవన్‌కుమార్‌శర్మ, వేదపండితులు నౌఘూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ పాల్గొన్నారు.

### మట్టి విగ్రహాలే వినియోగించాలి

**కోడూరు:** మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి ఎంతగానో దోహదపడతాయని లింగారెడ్డిపాలెం పాఠశాల హెచ్‌ఎం కె.పార్థు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా గురువారం విద్యార్థులతో కలసి మట్టి విగ్రహాలను తయారు చేసి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగా, మండలంలోని వివిధ గ్రామాల్లో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. కోడూరు వరసిద్ధి వినాయక 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డెరపాలెం వద్ద చలువపందిళ్లు వేశారు.

### పూజా సామాగ్రికి గిరాకీ..

చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కోడూరు ప్రధాన సెంటర్‌లో విక్రయిస్తున్న పూజా సామాగ్రి, మట్టి విగ్రహాలకు భలే గిరాకీ ఏర్పడింది. భారీ సంఖ్యలో పూజా సామాగ్రిని భక్తులు కొనుగోలు చేశారు.

### నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి

**నాగాయలంక:** స్థానిక ప్రసన్న గణపతి ఆలయంలో ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 11 వరకు 60వ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు భక్తబృందం తెలిపింది. 25న ఉదయం 10.20 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పందిరిలో స్వామి ఉత్సవ విగ్రహాన్ని అవనిగడ్డ డీఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా, తహసీల్దార్ ఎస్.నరసింహారావులు ప్రతిష్ఠిస్తారన్నారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు విరివిగా విచ్చేసి జయప్రదం చేయాలని భక్తబృందం కోరింది.

### మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ..

**అవనిగడ్డ:** స్థానిక రెండో వార్డులో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ తోట కృష్ణకిషోర్ గురువారం తెలిపారు. శుక్రవారం వినాయకచవితిని పురస్కరించుకుని మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విగ్రహాలను ట్రాక్టర్‌పై తీసుకెళ్తున్న భక్తులు

### చవితి వేడుకలకు తరలివెళ్తున్న గణనాథులు

**మోపిదేవి:** హిందువులు ఎంతో భక్తిప్రపత్తులతో జరుపుకునే తొలి పర్వదినం వినాయక చవితి. ఈ వేడుకలను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో విశేష పూజలందుకునేందుకు గణనాథులు తరలివెళ్తున్నారు. మోపిదేవిలో రాజస్థాన్ కళాకారులు వివిధ ఆకృతుల్లో ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన గణపతి విగ్రహాలను భక్తులు తీసుకెళ్లేందుకు తరలిరావటంతో గురువారం ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. రాజస్థాన్ కళాకారులు గత సంవత్సర కాలంగా 300 లకుపైగా విగ్రహాలను తయారు చేసి విక్రయించారు. అవనిగడ్డ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.



గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఈవో శారదాకుమారి

### పూజాసామాగ్రితో దుకాణాలు కళకళ

**మోపిదేవి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి పూజలో వినియోగించే పత్రి, వివిధ రకాల పండ్ల దుకాణాలతో మోపిదేవి ప్రధాన కూడలి కళకళలాడుతోంది. ప్రధాన కూడలిలో రహదారికిరువైపులా ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి పూజా సామాగ్రి విక్రయిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి గణపతి విగ్రహాలను తీసుకువెళ్లే భక్తులు దుకాణాల వద్దకు వచ్చి పూజా సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు.

## సంప్రదాయాలు తెలియజేయటమే ముఖ్యఉద్దేశ్యం

**మోపిదేవి:** విద్యార్థి దశ నుంచే హిందూ సంప్రదాయాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే పండుగ ముందు రోజునే వినాయక చవితి వేడుకలు నిర్వహించామని బాషిత హైస్కూల్ డైరెక్టర్ వేములపల్లి రామకృష్ణ చెప్పారు. స్థానిక భాషిత పాఠశాలలో వినాయక చవితి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని వేదికపై ఉంచి వివిధ రకాల పండ్లు, పూజా సామాగ్రితో అలంకరించారు. వేదపండితులచే స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చరిత్ర, హిందూ ధర్మసంప్రదాయాలను చిన్నారులకు వివరించారు.



పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, చిన్నారులు

## వినాయక చవితికి సర్వం సిద్ధం

- చలువపందిళ్లు ఏర్పాటు
- పూలు, పండ్ల విక్రయాలు



ఆకట్టుకుంటున్న గణనాథుని విగ్రహాలు



ఘంటసాలలో పూజాసామాగ్రి విక్రయాలు

**చల్లపల్లి:** వినాయక చవితి వేడుకలకు గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటికే పలు గ్రామాల్లో చలువపందిళ్లు సిద్ధం కాగా, మరికొన్ని చోట్ల పనులు తుదిదశకు చేరుకున్నాయి. చల్లపల్లి సెంటర్‌లోని శ్రీలక్ష్మీగణపతి స్వామి దేవాలయం వద్ద టాక్సీ ఓనర్స్..వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోను, లక్ష్మీపురం కేసీపీ ఆవరణలో గణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పలు దేవాలయాలు, ఇతర ప్రాంతాల్లో పెద్దఎత్తున గణపతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. పత్రి, గణపతి బొమ్మలు, పూలు..పండ్లు, గొడుగులు, పూజా సామాగ్రి విక్రయాలతో చల్లపల్లి సెంటర్ రద్దీగా మారింది. వివిధ గ్రామాల నుంచి చల్లపల్లి వచ్చే భక్తులతో సెంటర్ కిటకిటలాడుతోంది.

### ఘంటసాల మండలంలో..

**ఘంటసాల:** మండలంలోని వివిధ ప్రాంతాల్లో చవితి వేడుకలను పురస్కరించుకుని చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ముందస్తుగా కొనుగోలు చేసి వినాయక విగ్రహాలను పందిళ్లలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పూజా సామాగ్రిని కొనుగోలు చేసేందుకు పలు ప్రాంతాల ప్రజలు తరలిరావడంతో సత్రం సెంటర్ కిటకిటలాడింది.



బాలికల వసతిగృహంలో విద్యార్థినులతో కలసి టిఫిన్ చేస్తున్న జేసీ గంధం చంద్రుడు

## దేశ పురోభివృద్ధికి దోహదపడేది విద్యార్థులే

● బాలుర వసతిగృహంలో జేసీ పల్లెనిద్ర

**అవనిగడ్డ :** దేశ పురోభివృద్ధికి దోహదపడేది విద్యార్థులేననీ, అన్ని రంగాల్లో ముందుకు నడిపించాల్సిన బాధ్యత నేడు వారిపైనే ఉందని జేసీ గంధం చంద్రుడు అన్నారు. పల్లెనిద్రలో భాగంగా గురువారం ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాలను ఆయన సందర్శించారు. బాలుర వసతిగృహంలో స్టడీ అవర్స్‌ను పరిశీలించి విద్యార్థులు చదువుతున్న తీరును నిశితంగా గమనించారు. వివక్ష, అంటరానితనం గాంధీజీని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిచిన విషయాన్ని చిన్నారులకు వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విశేషాలను వివరిస్తూ జిల్లా జడ్జిగా ఉద్యోగం వచ్చినప్పటికీ తన జాతి కోసం, దేశం కోసం సేవలందించేందుకు ఆయన వచ్చిన ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకున్నారని తెలిపారు. బాలికల హాస్టల్‌లో అనుషకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆ విద్యార్థిని పక్కనే కూర్చుని టిఫిన్ చేశారు.

### జేసీకి సమస్యల వెల్లువ

పల్లెనిద్రలో భాగంగా జేసీ స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో నిద్రించే సమయంలో పలువురు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రాజశేఖరపురంలో సరైన రహదారులు లేక ఇబ్బంది పడుతున్నామని, రహదారి చిత్తడిచిత్తడిగా మారటంతో చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా రోడ్డుపై పడుతూ...లేస్తున్నట్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లంకమ్మ మాన్యం, రాజశేఖరపురంలో 28 రహదారులకు సాంకేతిక అనుమతులు వచ్చాయని, బుసక తోలేందుకు అనుమతి ఇప్పించాలని సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, ఈవో రత్నాకరరావు జేసీని కోరారు. సీతాయిలంక, కోటగిరిలంకలో 750 రేషన్‌కార్డులు ఉండగా, కొత్తపేట రోడ్డులో గల షాపువద్దకు వెళ్లి తెచ్చుకునేందుకు పలు ఇబ్బందులు పడుతున్నామని, సీతాయిలంకలో రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకురాగా, ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. పరిష్కారమైన వెంటనే ఫొటోలు తీసి తనకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కె.వెంకటేశ్వరరావు, సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, ఎంపీపీ బి.కనకదుర్గ, ఎంపీడీవో సునీతాశర్మ, తహసీల్దార్ ఆసియానాయక్, పలు శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉదయం కార్యకర్తలతో కలసి జేసీ స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతాయిలంక వద్ద రోడ్డు పక్కనే ఉన్న బడ్డీలో అల్పాహారాన్ని స్వచ్ఛ కార్యకర్తలతో కలసి తీసుకున్నారు. బిల్లును ఆయనే చెల్లించారు.

### ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**మోపిదేవి:** రహదారిపై ప్రమాదాలు నిరోధించే కార్యక్రమంలో భాగంగా మండలంలో పెదప్రోలు నుంచి మోపిదేవి వరకు జాతీయ రహదారిపై వేగ నిరోధకాలను చల్లపల్లి పోలీసులు ఏర్పాటు చేశారు. కాసానగరం, కప్తానుపాలెం, పెదప్రోలు గ్రామాల్లోని మలుపుల వద్ద ఇనుప డబ్బాలకు రేడియమ్ స్టిక్కర్లు అంటించి రహదారిపై ఏర్పాటు చేశారు.

### నాగాయలంక మండలంలో భారీ వర్షం

**నాగాయలంక:** ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా గురువారం మండలంలో భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పాదచారులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**అవనిగడ్డ రూరల్ :** వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వైశ్యుల్లో పేద, మధ్య తరగతివారిని ఆదుకోవాలని గత కొంతకాలంగా ఆర్యవైశ్యులు డిమాండ్ చేస్తుండగా, సీఎం చంద్రబాబు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించటం హర్షణీయమని టీడీపీ వాణిజ్య సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చన్నగిరి సత్యనారాయణ అన్నారు. ఆర్య వైశ్యుల్లో పేదలను ఆదుకోవటంతోపాటు వారి చదువులకు, వ్యాపారాలకు రుణాలు మంజూరు చేయాలని సంఘం సభ్యులు అడుగుతున్న నేపథ్యంలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు చంద్రబాబు సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





చల్లపల్లి సెంటర్‌లో స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రమాదకరంగా గోతులు. ఆంధ్రా బ్యాంక్ వద్ద.. గోతుల కారణంగా విరిగిన రిక్షా రిమ్ము

# ఇవి రహదారులా.. అగాధాలా?!

**చల్లపల్లిలో ఆర్ అండ్ బీ రహదారులు అధ్వానంగా మారడంతో వాహనదారులు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్లపై ఏర్పడిన గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. కళ్ల ముందే పెద్ద పెద్ద అగాధాల మాదిరి కనబడుతున్నా అధికారులు గాని, పాలకులుగాని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గోతులను యుద్ధప్రాతిపదికన పూడ్చించాలని కోరుతున్నారు.**

- ధ్వంసమైన ఆర్‌అండ్‌బీ రోడ్లు
- ప్రమాదకరంగా గోతులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ప్రమాదాలబారిన వాహనదారులు
- ఆందోళనలో ప్రజలు
- అభివృద్ధిపర్చాలని వినతి

(చల్లపల్లి)

చల్లపల్లిలో ఆర్‌అండ్‌బీ రహదారులు పూర్తి అధ్వానంగా మారాయి. విజయవాడ రోడ్డులోని ఆంధ్రా బ్యాంక్ సెంటర్‌లో ఏర్పడిన గోతులు అగాధాలను తలపిస్తూ వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సమీపంలో ఉన్న స్పీడ్‌బ్రేకర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం వర్షాలు పడుతుండటం.. రోడ్డుపై నీరు నిలవటంతో వాహన దారులు వేగంగా వెళుతూ గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. పాతరోడ్డు సైతం బయటపడేలా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. స్పీడ్ బ్రేకర్ ఉన్నట్లు గుర్తులు లేకపోవటం ఒకటైతే, గోతుల్లో ఒక్కోసారి వాహనాలు సడన్‌గా ఆగిపోవటంతో దానిని వెనుక నుంచి వచ్చే వాహనాలు గుద్దుకోవటం జరుగుతోంది.

### వర్షాలు తగ్గిన వెంటనే గోతులు పూడుస్తాం

**సంగీత, ఇన్‌చార్జి ఏఈ-ఆర్ అండ్ బీ**

రహదారులు ధ్వంసమైన విషయం నా దృష్టికి వచ్చింది. భారీగా వర్షాలు కురుస్తుండడంతో గోతులను పూడ్చేందుకు వీలు కుదరడం లేదు. వర్షాలు తగ్గిన వెంటనే రహదారులను అభివృద్ధి పరుస్తాం.

ఆటోలు, లోడు రిక్షాలు గోతుల్లోపడి దెబ్బతింటున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రహదారి..ఇరుకు మార్గం కావటంతో స్పీడ్‌బ్రేకర్ల వద్ద పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. గోతులను తప్పించుకుని అటో..ఇటో వెళుతుండటం.. ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోంది. నిత్యం గోతుల్లో వాహనాలు పడటం..ముందు వాహనానికి వెనుక వాహనం గుద్దుకోవటం జరుగుతూనే ఉంది.

ప్రమాదాలకు నిలయమైన రహదారులను అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరుగక ముందే గోతులను యుద్ధప్రాతిపదిక పూడ్చించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### గోతులు పూడ్చించాలి

**బత్తుల ప్రసాద్, చల్లపల్లి**



స్పీడ్ బ్రేకర్ల వద్ద ఏర్పడిన గోతులు ప్రమాదకరంగా మారాయి. వర్షాల కారణంగా గోతుల్లో నీరు నిలిచి గొయ్యి కనిపించటంలేదు. నిత్యం గోతిలోపడి వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గోతులను పూడ్చించాలి.



ర్యాలీ నిర్వహిస్తున్న పూర్ణశక్తి కేంద్రం సభ్యులు

## లింగనిర్ధారణ అరికట్టాలి

**అశ్వారావుపాలెం (అవనిగడ్డ రూరల్):** మండల పరిధిలోని అశ్వారావుపాలెంలో పూర్ణశక్తి కేంద్రం డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ పులవర్తి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో లింగనిర్ధారణ అరికట్టాలంటూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్కానింగ్ ద్వారా లింగనిర్ధారణ చేయటం... తద్వారా ఆడపిల్లలైతే అబార్షన్ చేయటాన్ని నిరోధించాలన్నారు. ఈనాటి ఆడపిల్లలే రేపటి తల్లి అని, సృష్టికి కారణం స్త్రీయే కాబట్టి ఆడపిల్లల జననంకు తల్లీతండ్రి, సమాజం అంగీకారాన్ని తెలపాలని అన్నారు. పూర్ణశక్తి మండల కో-ఆర్డినేటర్ పి.వరలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాదారులపై వాల్టా చట్టం

**పులిగడ్డ (అవనిగడ్డ రూరల్):** ఇసుక అక్రమ రవాణా దారులపై వాల్టా చట్టాన్ని ప్రయోగించనున్నట్లు తహసీల్దార్ ఆసియానాయక్ గురువారం తెలిపారు. దివిసీమ ప్రాంతానికి చెందిన మట్టి, ఇసుకను ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తుంటే సహించేదిలేదన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై జరిమానా విధించటంతోపాటు వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**మోపిదేవి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగపర్చుకోవాలని తహసీల్దార్ విమలకుమారి విజ్ఞప్తి చేశారు. భూములు, రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కరించి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. గురువారం మోపిదేవిలో ఇన్‌చార్జ్ సర్పంచ్ కర్లపూడి పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీడీవో స్వర్ణభారతి, ఆర్ఐ పి.శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు రావి రత్నగిరి, కార్యదర్శి పి.వి.మాధవేంద్రరావు, సర్వేయర్ అప్పారావు, వీఆర్వోలు మూర్తి, బి.శ్రీనివాస్, పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు. 120 మంది రైతులు అర్జీలను అధికారులకు అందజేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ విమలకుమారి

## వీఆర్‌ఏల రాష్ట్రస్థాయి రిలేదీక్షలు ప్రారంభం

**చల్లపల్లి:** సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడ ధర్నాచౌక్‌లో వీఆర్‌ఏల రాష్ట్రస్థాయి రిలే నిరాహారదీక్షలు ప్రారంభమైనట్లు సీఐటీయూ దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. రాష్ట్రంలో 26,700 మంది వీఆర్‌ఏలుగా పనిచేస్తున్నా ప్రభుత్వం వారి పట్ల సానుకూలంగా స్పందించకపోవటం దారుణమన్నారు. జిల్లాల వారీగా రిలే దీక్షల్లో వీఆర్‌ఏలు పాల్గొంటున్నారన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తెలంగాణలో వలెనే ఏపీలోనూ వీఆర్‌ఏలకు వేతనాలు పెంచాలనీ, డీఏ, ఇంక్రిమెంట్లు ఇవ్వాలనీ, పే స్కేల్ అమలుచేయాలనీ, తెల్లరేషన్ కార్డులకు అర్హులుగా చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలనీ, పదో పీఆర్సీని అమలు చేయాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 400 మంది లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**చల్లపల్లి:** స్థానిక మండల కార్యాలయంలో పలు కార్పొరేషన్ల రుణాలకు సంబంధించి బీసీ, కాపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 400 మంది లబ్ధిదారులను ఎంపిక కమిటీ సభ్యులు, బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూ చేశారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, ఎమ్డీవో పి.వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు పుట్టి వీరాస్వామి, పరిశె మల్లీశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల శ్రీకన్య, మెండు ఏడుకొండలు, కొర్రపాటి భాస్కరరావు పాల్గొన్నారు.

## 95 యూనిట్లకు 1515 మంది అభ్యర్థులు

**నాగాయలంక:** బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. బీసీలకు 95 యూనిట్లు కేటాయించగా 1515 మంది దరఖాస్తు చేసుకున్నారు. వివిధ శాఖల బ్యాంక్ అధి కారులు, ఎంపిక కమిటీ సభ్యులు, కార్యదర్శులు దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె. ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.

## హుండీల ఆదాయం లెక్కింపు 30న

**మోపిదేవి :** మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీలను ఈ నెల 30న లెక్కించనున్నట్టు ఆలయ ఈవో ఎం.శారదాకుమారి గురువారం తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖాధికారుల పర్యవేక్షణలో నిర్వహించే హుండీల లెక్కింపుల్లో పాల్గొనదలచిన భక్తులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## కోలాట శిక్షణ అభినందనీయం

**వక్కలగడ్డ (చల్లపల్లి):** ప్రాచీన కళ కోలాటాన్ని నేర్చుకుని ప్రదర్శించటం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి పేర్కొన్నారు. వక్కలగడ్డ గ్రామానికి చెందిన 32 మంది బృందంగా ఏర్పడి కోలాటం నేర్చుకోగా, స్థానిక రామాలయం వద్ద ప్రముఖుల సమక్షంలో కోలాట ప్రదర్శనతో అరంగేట్రం చేశారు. బృందానికి నాదెళ్లవారిపాలెంకు చెందిన నాదెళ్ల నవీన్ రూ.10వేల సాయంతో గజ్జెలు సమకూర్చారు. మురాల సాంబశివరావు యూనిఫాం, వీర్ల రాంబాబు, ఎన్.పూర్ణచంద్రరావు చిడతలు, ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు గురువాకం జరిగిన కార్యక్రమంలో దాతలను సత్కరించారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, సర్పంచ్ పరిశె మల్లీశ్వరి, డాక్టర్ జయప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, అడ్డాడ దుర్గా నాగేశ్వరరావు, కోలాటం గురువు కత్తిక నాగేశ్వరరావు, అర్చకులు మారుతీ రామరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, చిత్రంలో ఎంపీపీ లంకబాబు

# రహదారులకు అనుసంధానం

- ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, గ్రోత్‌కారిడార్‌పై చర్చలు
- శాఖమూరు ఉద్యానవనం పనులు చక చకా
- సీఆర్డీయే, ఏడీసీల భేటీ

(ఆంధ్రజ్యోతి, అమరావతి)
రాజధానిలోని అంతర్గత రహదారులను దాని చుట్టూ ఉన్న జాతీయ, ప్రాంతీయ రహదారులతో అనుసంధానించేందుకు గల అవకాశాలపై సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు విపులంగా చర్చించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్, ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారధిలు అమరావతి ప్రతిపాదిత ఇన్నర్ రింగ్‌రోడ్ (ఐఆర్ఆర్), అవుటర్ రింగ్‌రోడ్ల (ఓఆర్ఆర్)కు రాజధానిలోని అంతర్గత రహదారులను కలపడంపై సమాలోచనలు జరిపారు. ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ ప్రాజెక్టుల అలైన్మెంట్లు, గ్రోత్‌కారిడార్లపై సమీక్షించారు. హైదరాబాద్ వైపు నుంచి చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలోని కాజ వరకు రహదారుల అనుసంధానతతోపాటు అమరావతి పశ్చిమం వైపు నుంచి అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ వేకు రాజధానిలోని ఎన్-13 రోడ్డును అనుసంధానించడం ద్వారా దక్షిణం నుంచి ఉత్తరదిశ వైపు కల్పించాల్సిన లింకేజ్‌పై చర్చించారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు నుంచి ఈ-5 ద్వారా తూర్పు వైపు నుంచి పశ్చిమదిశగా అనుసంధానత, కృష్ణానదిపై ప్రతిపాదిత 5 వంతెనల ఆవశ్యకతపై కూడా సమాలోచనలు జరిపారు. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు జాతీయ రహదారుల సంస్థ ఫీజిబిలిటీ నివేదిక రూపొందింపజేస్తోందని, దీనికి సంబంధించిన లైడార్ సర్వేకు డీజీసీఏ ఇప్పటికే అనుమతులు ఇవ్వగా, కేంద్ర రక్షణ శాఖ నుంచి ఒకట్రెండు వారాల్లో అనుమతి లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. లైడార్ సర్వే ముగిసిన తర్వాత ఓఆర్ఆర్‌పై పూర్తిస్థాయి నివేదిక వస్తుందన్నారు. విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణావశ్యకతపై కూడా చర్చ జరిగింది.





సమావేశంలో పాల్గొన్న లక్ష్మీ పార్థసారధి, శ్రీధర్ తదితరులు, సీడ్‌యాక్సెస్ రోడ్డును పరిశీలిస్తున్న లక్ష్మీ పార్థసారధి

### ప్రధాన పర్యాటక ఆకర్షణగా శాఖమూరు ఉద్యానవనం

శాఖమూరులో నిర్మించనున్న పార్కు నవ్యాంధ్ర రాజధానికే తలమానికంగా నిలవనుందని, దీనిని విఖ్యాత ఆర్కిటెక్ట్‌లతో దాని డిజైన్లను రూపొందింపజేస్తున్నామని లక్ష్మీ పార్థసారధి ఈ సందర్భంగా శ్రీధర్‌కు తెలిపారు. శాఖమూరు ఉద్యానవనంలో అణువణువునా ఆహ్లాదం, ప్రకృతి సౌందర్యం తొణికిసలాడేందుకు పలు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పర్యావరణానికి చిరునామాగా దీనిని మలచేందుకు చుట్టూ పచ్చదనం (పెరిఫెరల్ ప్లాంటేషన్), నక్షత్ర, రాశివనాలు, పలు జాతుల వృక్షజాలాన్ని అభివృద్ధి పరచనున్నామని పేర్కొన్నారు. హెచ్‌సీపీ కన్సల్టెంట్ సంస్థ నేతృత్వంలో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ నితీష్ రాయ్ రోజ్‌గార్డెన్‌కు డిజైన్లను రూపొందించగా, ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి, ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ కిషోర్ ప్రధాన్‌తదితరుల సేవలనూ పొందుతున్నట్లు తెలిపారు. వీరందరూ తయారుచేసిన ఆకృతులను ఇప్పటికే తాము రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఈ పార్కులో అన్ని వర్గాల వారినీ ఆకట్టుకోగలిగే క్రాఫ్ట్ బజార్, లేజర్ షో, వాటర్ ఫౌంటెన్లు, అమ్యూజ్‌మెంట్ పార్క్, యాంఫీ థియేటర్, ల్యాండ్ స్కేపింగ్, భారీ అంబేడ్కర్ విగ్రహం, మ్యూజికల్ షో, చిల్డ్రన్స్ అడ్వెంచర్, జిమ్, అథ్లెటిక్స్, జాగర్స్ పార్క్, రోజ్ గార్డెన్‌తదితర ఎన్నో ఆకర్షణలను కల్పించనున్నట్లు చెప్పారు.

నీరుకొండ రిజర్వాయర్ అంచులను సుందరీకరించడంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఏడీసీ అర్బన్ ప్రణాళికా విభాగాధిపతి పి.సురేష్‌బాబు, ఇన్‌ఫ్రా విభాగా ధిపతి గణేష్‌బాబు, సీఆర్డీయే ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ విభాగపు ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్ఆర్.అరవింద్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు, సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, అనుబంధ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

### రోడ్ల నిర్మాణంలో పైపులైన్లకు నష్టం జరగరాదు

సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా దిగువకు వెళ్లే నీటి పైపులైన్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి ఆదేశించారు. రాజధానిలో నిర్మాణంలో ఉన్న సీడ్ యాక్సెస్ రహదారి పనుల పురోగతిని గురువారం పరిశీలించిన ఆమె అబ్బరాజుపాలెం వద్ద కృష్ణానది నుంచి తాత్కాలిక సచివాలయానికి నీటిని సరఫరా చేసే ఏపీఐడీసీకి చెందిన పైపు లైన్ ఏమాత్రం దెబ్బ తినకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు. మల్కాపురం వద్ద గ్రామీణ నీటిసరఫరా శాఖకు చెందిన పంప్‌హౌస్, మందడం ఎస్.సి. కాలనీకి నీటిని సరఫరా చేస్తున్న పంప్‌హౌస్‌లు రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్నందున వాటిని అక్కడి నుంచి తొలగించి, సమీ పంలోని ఇతర ప్రదేశాలకు మార్చే పనులను శీఘ్రంగా చేపట్టాలన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం మరింత చురుగ్గా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ సీఈ టి.మోజెస్‌కుమార్, డీఈఈ వై.కృష్ణయ్య, సీడ్‌యాక్సెస్ రోడ్డును నిర్మిస్తున్న ఎన్‌సీసీ ప్రతినిధి వెంకటేశ్వర్లు, పీఎంసీ టీం లీడర్ రమేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

---

# ఫిఫ్టీ... ఫిఫ్టీ

- ఆర్థిక నగరానికి భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న జక్కంపూడి, వేమవరం రైతులు
- 60 - 40 ను కాదని... ఫిఫ్టీ - ఫిఫ్టీ ప్రతిపాదన
- సగం మంది ఓకే.. మిగిలిన వారే వ్యతిరేకత
- రైతులతో చర్చించిన ఆర్డీవో హరీష్
- భూ సమీకరణ విధానం మేలని సూచన
- ససేమిరా అంటున్నరైతులు



విజయవాడ ఆర్డీవో హరీష్‌తో వాగ్వాదానికి దిగిన రైతులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ):
అమరావతి రాజధాని ప్రాంతంలో ... ఎకనమిక్ సిటీ (ఆర్థిక నగరం) జక్కంపూడిలో హౌసింగ్ టౌన్‌షిప్ నిర్మాణానికి అవసరమైన భూములను సమీకరించే విషయంలో రైతుల నుంచి ప్రతిఘటన ఎదురౌతోంది. భూ సమీకరణలో భాగంగా రైతుల నుంచి 60 - 40 పద్ధతిని రైతులంతా పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఫిఫ్టీ - ఫిఫ్టీ అయితే తప్ప భూములు ఇచ్చే ప్రసక్తి లేదని కొంతమంది రైతులు అధికారుల ముందు తేల్చి చెప్పారు. గురువారం సబ్ కలెక్టరేట్‌లో ఆర్డీవో హరీష్ అధ్యక్షతన జక్కంపూడి, వేమవరం రైతులతో జరిగిన సమావేశం వాడిగా వేడిగా జరిగింది. హరీష్ పదేపదే చేసిన విజ్ఞప్తిని రైతులు అంగీకరించలేదు. దీంతో రైతుల అభిప్రాయాలను కలెక్టర్ లక్ష్మీకాంతం దృష్టికి తీసుకువెళ్ళిన తర్వాత ఆయన ఇచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి కార్యాచరణకు దిగాలని ఆర్డీవో హరీష్ భావిస్తున్నారు. విజయవాడకు వాయువ్య దిశన ఉన్న జక్కంపూడి

### ఇదీ పరిస్థితి..

రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేస్తున్న దశలో భూముల విలువ భవిష్యత్తులో పెరుగుతుందని భూ సమీకరణ విధానమే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని విజయవాడ డివిజన్ ఆర్డీవో

అమరావతి రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా వివిధ వర్గాల ప్రజలు తరలి వచ్చి నివశించటానికి వీలుగా అర్బన్ హౌసింగ్ చేపట్టాలనుకుంది. దాదాపుగా ఈ ఏడాది 29 వేల ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని భావించింది. తొలి దశలో భాగంగా 10 వేల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అల్పాదాయ, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారికి ముందుగా ఇళ్ళను కేటాయించాలని నిర్ణయించారు. విజయవాడ నగరంలో ఆక్రమణల తొలగింపు బాధితులైన వారిలో లబ్దిదారులను గుర్తించారు. ఏపీటౌన్‌షిప్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో ) శాఖ నేతృత్వంలో వివిధ వర్గాల ప్రజల కోసం జక్కంపూడిలో ఇళ్ళ నిర్మాణం చేపట్టవలసి ఉంది. జక్కంపూడిలో మొత్తం 230 ఎకరాలను ఏపీ టిడ్కోకు జిల్లా యంత్రాంగం బదలాయించాల్సి ఉంది. వీటిలో ప్రభుత్వ భూములు, ఇబ్బందిలేనివి పోగా జక్కంపూడి, వేమవరం గ్రామాల్లో ఇంకా 190 ఎకరాల భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి. ఈ భూములలో మొత్తం 115మంది పట్టాదారులు ఉన్నారు. ఈ భూములను భూ సమీకరణ విధానంలో సేకరించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. గతంలో జక్కంపూడిలో తలపెట్టిన ఇళ్ళ నిర్మాణ సమయంలో రాష్ట్రంలోనే రాజధాని రైతుల కంటే ముందుగా తొలిసారి తాము భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చామని, తిరిగి రెండోసారి మళ్ళీ తమ ప్రాంతంలో భూములు అడగబోమని హామీ ఇచ్చిన తర్వాతే భూములు ఇచ్చామని గురువారం ఆర్డీవో హరీష్ దగ్గర రైతులు మొరపెట్టుకున్నారు. 60-40 విధానంలో తమకు ఇవ్వాల్సిన ప్లాట్లకు సంబంధించి ఈ రోజుకు కూడా అప్పటి వాగ్దానాలను నెరవేర్చలేకపోయారని, మళ్ళీ భూ సమీకరణను తాము అంగీకరించమని స్పష్టం చేశారు. యాన్యుటీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ భూ సమీకరణ విధానం వల్ల 1,800 గజాల స్థలం ఇవ్వటం జరుగుతుందని అభివృద్ధి చెందే ప్రాంతం కాబట్టి రానున్న రోజుల్లో భూముల విలువ పెరుగుతుందని చెప్పారు. అయినా రైతులు ససేమిరా అన్నారు. కొంత మంది రైతులు మాత్రం సానుకూలంగా స్పందించారు. తాము 60 - 40 విధానంలో కాకుండా 50 - 50 విధానంలో ఇస్తామని సుముఖత వ్యక్తం చేశారు. మరికొందరు తమకు రోడ్డు పక్కన ప్లాట్లు ఇస్తామంటేనే భూములు ఇస్తామని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని కలెక్టర్‌కు వివరించాలని ఆర్డీవో హరీష్ భావిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మరో దఫా రైతులతో సమావేశం నిర్వహిస్తారు.

# ఉప రాష్ట్రపతి పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

- అసెంబ్లీ ఆవరణ వద్ద రేపు సన్మానం
- తెనాలిలోనూ పర్యటన
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శశిధర్, ఎస్పీ అప్పలనాయుడు

**తుళ్లూరు/గుంటూరు:** ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న ఎం.వెంకయ్యనాయుడుకు జరుగనున్న పౌరసన్మానం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం తుళ్ళూరులోని ఏఎస్పీ కార్యాలయంలో రూరల్ ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. రాజధానిలోని వెలగపూడిలో జరిగే సన్మాన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జరిగే ఊరేగింపు మార్గం, హెలిప్యాడ్, పౌర సన్మానం జరిగే ప్రదేశం, సభ జరిగే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా రూట్లలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు మ్యాప్‌ల ద్వారా వివరించారు. బందోబస్తు నిమిత్తం సుమారు 1,100 మంది పోలీసులను నియమించినట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండేందుకు గాను ఆయా రూట్లలో ట్రాఫిక్ పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు. పౌర సన్మానం జరిగే ప్రదేశం, పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుళ్ళూరు ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావుతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బందికి రూరల్ ఎస్పీ తగు సూచనలు చేశారు. అనంతరం సన్మాన కార్యక్రమ వేదిక ప్రాంతం వద్ద కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతి ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్నారు.



యార్డులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శశిధర్, ఎమ్మెల్యే ఆలపాటి తదితరులు, సచివాలయం వద్ద మ్యాప్ పరిశీలిస్తున్న ఎస్పీ అప్పలనాయుడు

### తెనాలిలో ఏర్పాట్ల పరిశీలన

**తెనాలి రూరల్ :** ఈ నెల 26న భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు తెనాలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో జరుగుతున్న హెలిప్యాడ్ నిర్మాణం, చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరుగుతున్న సభావేదిక ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు తదితరులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను గురించి ఆర్అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సభావేదిక ఏర్పాట్లు, పార్కింగ్ విషయాలపై డీఎస్పీ రమణమూర్తితో చర్చించారు. ఈ సందర్భంగా విలేకర్లతో చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి సాయంత్రం 3.50 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో దిగుతారని, నాలుగు గంటలకు కళ్యాణ మండపానికి చేరుకుంటారని అన్నారు. ఎస్పీ అప్పలనాయుడు మాట్లాడుతూ మొత్తం 300మంది సిబ్బందితో ఏఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంటెలిజన్స్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరప్ప, ఇంటెలిజన్స్ డీఎస్పీ అశోక్‌బాబు, ఆర్డీవో నరసింహులు, ఎస్‌వీ ఇన్‌స్పెక్టర్ సుభాషిణి, డీఎస్పీ రమణమూర్తి, ఆర్అండ్‌బీ ఈఈ పకీర్‌బాబు, విద్యుత్ శాఖ డీఈ మురళీకృష్ణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణకుమారి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, కమిషనర్ కె.శకుంతల, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, కార్యక్రమ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ రంగంలో విస్తృత అవకాశాలు

- పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో వినోద్ బెహారి

**తాడేపల్లి :** విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక సామర్థ్యం అవసరమని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకున్నప్పుడే వారికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో వినోద్ బెహారి అన్నారు. వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. విద్యుత్ రంగంలో రానున్న పదేళ్ళకు 16 లక్షల మంది ఉద్యోగులను భర్తీ చేసే లక్ష్యంతో సామర్థ్య అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖకు చెందిన పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, కేఎల్ యూనివర్సిటీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా బెహారీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కంపెనీలకు అనుగుణంగా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యుత్‌కు గణనీయమైన డిమాండ్ ఉందని, పవర్ సెక్టార్ రంగంలో కూడా విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, అయితే ఉద్యోగులలో సామర్థ్యం పట్ల కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. అనంతరం వినోద్ బెహారీ కేఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో కెఎల్‌యు ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, చాన్స్‌లర్ రామ్మూర్తి, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, హెచ్‌వోడీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న కేఎల్‌యూ, పవర్ సెక్టార్ ప్రతినిధులు

## కృష్ణా జిల్లా పరిషత్ సీఈవోగా శ్రీదేవి

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** కృష్ణా జిల్లా పరిషత్ సీఈవోగా శ్రీదేవిని నియమిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు డీపీవోగా పనిచేసిన శ్రీదేవి ఆరు నెలల క్రితం బాపట్లలోని ఉద్యోగుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆమెను కృష్ణా జడ్పీ సీఈవోగా నియమించారు.



## విపత్తుల శాఖ సాంకేతికత భేష్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జనార్ధనరెడ్డి



విపత్తుల నిర్వహణ శాఖ పనితీరును వివరిస్తున్న కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు, పక్కన జనార్ధనరెడ్డి

**తాడేపల్లి :** రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అమలు చేస్తున్న ఆధునిక టెక్నాలజీని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా అమలు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.జనార్ధనరెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని రాష్ట్ర విపత్తుల శాఖ కార్యాలయంను సందర్శించి ఈ శాఖ అవలంబిస్తున్న అత్యాధునిక పరిజ్ఞానాన్ని స్వయంగా విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబును అడిగి తెలుసుకున్నారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో 24/ 7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విపత్తుల శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు పిడుగుపాటు సమాచారాన్ని సంబంధిత అధికారులకు 30 నిమిషాల ముందుగానే అందించే సాంకేతికతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలానాధికారి వి.నాన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూజీ కోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు

**ఏఎన్‌యూ:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను యూజీ కోర్సుల్లో ప్రథమ సంవత్సరం ప్రవేశం, కళాశాల, విశ్వవిద్యాలయాల బదిలీ, రీ అడ్మిషన్స్ గడువును పొడిగించినట్లు అకడమిక్ విభాగ జె.ఆర్.మత్తయ్య తెలిపారు. తొలుత నిర్ణయించిన గడువు ఈనెల 10వ తేదీ ఉండగా కొన్ని కళాశాలలు, విద్యార్థుల వినతి మేరకు ఈనెల 28వ తేదీ వరకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

## గిన్నిస్ రికార్డు కోసం 31న స్కేటింగ్ ప్రదర్శన

**ఏఎన్‌యూ:** ప్రముఖ స్కేటింగ్ క్రీడాకారుడు, చిచ్చర పిడుగు, చిరంజీవి దేవీశ్రీప్రసాద్ ఈనెల 31న గిన్నిస్ బుక్‌ఆఫ్ రికార్డ్‌కు ఏఎన్‌యూలో ప్రదర్శన ఇవ్వనున్నారు. లింబో స్కేటింగ్‌లో రెండు రికార్డులు సృష్టించడానికి, రెండు రికార్డులను బద్దల కొట్టడానికి మొత్తం నాలుగు రికార్డులు నెలకొల్పి స్కేటింగ్ ప్రదర్శనకు - గిన్నిస్ బుక్ ప్రతినిధులు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న రామకృష్ణ హౌసింగ్ ఎస్టేట్స్ యాజమాన్యం కార్యక్రమ నిర్వహణ కోసం రూ.8 లక్షల వ్యయంతో రోడ్డును, వేదికను సిద్ధం చేస్తున్నారు. రెనాల్డ్ కంపెనీ వారు 60 డస్టర్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 10న జాతీయ విపత్తు రక్షణ దళం, వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల విభాగం సహకారాన్ని అందిస్తుంది.

## సుప్రీం తీర్పుతో ముస్లిం మహిళల్లో మనోధైర్యం

నన్నపనేని రాజకుమారి



రాజకుమారికి మిఠాయిలు తినిపిస్తున్న మహిళలు

**విజయవాడ :** ట్రిపుల్ తలాక్ బారిన పడి మానసికంగా కుంగిపోయిన ఎందరో అమాయక ముస్లిం మహిళలకు న్యాయస్థానం తీర్పు మనోధైర్యాన్నిచ్చిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. స్టేట్ గెస్ట్‌హౌస్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మతాచారం ముసుగులో ఎందరో అమాయక ముస్లిం మహిళల జీవితాలు ఛిద్రం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మహిళల సుదీర్ఘకాల పోరాటాలకు సుప్రీం తీర్పుతో ఫలితం దక్కిందన్నారు. యావత్తు భారత మహిళాలోకం ముక్తకంఠంతో ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించారని మహిళల జీవితాలు నాశనం చేసే ఆచారాలు, కట్టుబాట్లకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళపై లైంగిక దాడులకు పాల్పడుతున్న నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కోర్టు తీర్పును స్వాగతిస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.



ఎంపికలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు



క్రీడాకారులతో మాట్లాడుతున్న పోలీసులు

# క్షమాపణ చెప్పండి... ససేమిరా!

**● కబడ్డీ జూనియర్స్ ఎంపిక ప్రక్రియపై క్రీడాకారుల ఆందోళన ● తమకు అవకాశం కల్పించడంలేదంటూ మైదానం వద్ద బైఠాయింపు ● పోలీసుల రంగప్రవేశం**

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** క్రీడాకారులకు, అసోసియేషన్ పెద్దల మధ్య విభేదాలు మరోసారి రాజుకున్నాయి. కబడ్డీ జూనియర్స్ ఎంపికకు అవకాశం కల్పించాలంటూ క్రీడాకారులు, క్షమాపణ చెప్పండి తరువాత చూద్దాం అంటూ అసోసియేషన్ పెద్దలు మొండి పట్టు పట్టారు. దీంతో అసోసియేషన్ వైఖరిని వ్యతిరేకిస్తూ క్రీడాకారులు మైదానం వద్దే బైఠాయించారు. సహనం కోల్పోయిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎంపిక ప్రక్రియకు క్రీడాకారులను దూరం పెట్టింది. సంవత్సరం నుంచి సాగుతున్న ఫిర్యాదుల ప్రక్రియకు తమ భవిష్యత్తును పణంగా పెడుతున్నారంటూ క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేయగా, అసోసియేషన్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆ క్రీడాకారులకు ఏకంగా షోకాజ్ నోటీసులను జారీ చేసింది. పోలీసులు రంగప్రవేశం చేసి నచ్చజెప్పచూసినా.. ఫలితం లేకుండా పోయింది.

జిల్లా స్థాయి జూనియర్స్ కబడ్డీ జట్టు ఎంపిక నిమిత్తం సుమారు వారం క్రితం అసోసియేషన్ సభ్యులు ఓ పత్రికా ప్రకటన ఇచ్చారు. దానిపై స్పందించిన సుమారు 300 మంది క్రీడాకారులు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో గురువారం జట్టు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారు. వారిలో నలుగురు క్రీడాకారులను పక్కన పెట్టి మిగతా వారికి ఎంపిక ప్రక్రియను చేపట్టడంపై ఆ నలుగురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తమను పక్కన పెట్టారని, అర్హత లేని వాళ్లకు అవకాశం కల్పిస్తున్నారంటూ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ఆధార్ కార్డు ఆధారంగానే ఎంపిక జరుగుతున్నట్లు కృష్ణా జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ వై.శ్రీకాంత్ ఆరోపణల్ని కొట్టిపారేస్తున్నారు.

### ● షోకాజ్ నోటీసులు

అసోసియేషన్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారన్న కారణం కింద నలుగురు క్రీడాకారులకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో వారంలోపు సమాధానం తెలియజేయాలంటూ షోకాజ్ నోటీసులను జారీ చేశారు. అందులోనూ జిల్లా లేదా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నుంచి ఏ విధమైన లెటర్‌హెడ్‌పై కాకుండా కేవలం తెల్ల కాగితంపై స్టాంప్ వేసి పైన షోకాజ్ నోటీసు అని రాసి అందజేయడంపట్ల ఆ క్రీడాకారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

### ● ఆధార్ ఆధారం

వయసు ధ్రువీకరణ పత్రం కింద సాధారణ ప్రాతిపదికగా తీసుకునే పదో తరగతి సర్టిఫికెట్‌ను కాదని, ఆధార్ కార్డులో ఉన్న పుట్టిన తేదీ ఆధారంగా అసోసియేషన్ ఎంపిక జరుపుతున్నట్లుగా ఆ నలుగురు క్రీడాకారులు చెబుతున్నారు. ఇదే తరహాలో గతంలో కూడా తమపట్ల పక్షపాతవైఖరిని అవలంభించిన కారణంగా జిల్లా కలెక్టర్‌కు, సీఐడీకి, స్టేట్ కబడ్డీ అసోసియేషన్‌కు, డీఎస్‌డీఓకు ఫిర్యాదులు అందించామని అంటున్నారు. ఆ కక్షతో తమ క్రీడా భవిష్యత్తుతో ఆడుకుంటూ సంవత్సరంగా జట్టుకు ఎంపిక చేయడం లేదంటూ ఆరోపిస్తున్నారు. దీనిపై శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్సెస్సీ సర్టిఫికెట్ ప్రాతిపదికగా అవసరం లేదని, ఆధార్ కార్డును కూడా ఆధారంగా పరిగణలోకి తీసుకోవచ్చని ఆ క్రీడాకారుల వెనుక ఉన్న కొందరు పెద్దలు ఉద్దేశపూర్వకంగా వారిని రెచ్చగొడుతూ ఆందోళనకు తెర తీస్తున్నారని చెప్పారు. అసోసియేషన్‌కు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయని, వాటికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంపికకు తీసుకోబోమని స్పష్టం చేశారు.

### ● పోలీసుల రంగప్రవేశం

ముదిరిన ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు స్టేడియంకు చేరుకున్నారు. అసోసియేషన్ సభ్యులకు, క్రీడాకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఫిర్యాదులు కలెక్టర్ స్థాయిలో ఉన్నాయి కాబట్టి క్షమాపణ ఉత్తరం అనేది వ్యక్తిగతంగా ఇవ్వడం సరికాదని, ఆ ఫిర్యాదులకు ఈ ఎంపికకు సంబంధం లేకుండా ఎంపికకు అనుమతించాలనే విధంగా అభ్యర్థన పత్రం ఇవ్వాల్సిందిగా ఇరువురికి నచ్చజెప్పారు. అందుకు సరేనని అటు క్రీడాకారులు, ఇటు అసోసియేషన్ సభ్యులు ఒప్పుకున్నారు. ఇంతలో ఏమయిందో తెలీదుకానీ.. క్షమాపణ చెప్పని కారణంగా క్రీడాకారులకు షోకాజ్ నోటీసులను సాయంత్రం అందించారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం. శిక్షణా తరగతులకు హాజరైన ఉపాధ్యాయులు

# విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలి

**ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల్లో కలెక్టర్ లక్ష్మీకాంతం**

**విజయవాడ:** విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. నగరంలోని మాంటిస్సోరీ కళాశాల ప్రాంగణంలో గురువారం ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్య, ఆహారపు అలవాట్లు, మొక్కలు నాటడం వంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. శనివారం నగర పర్యటనకు రానున్న భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు విద్యార్థులు ఆత్మీయ ఆహ్వానం పలికేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున ముందస్తు ప్రణాళిక ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పాఠశాల అడిషనల్ డైరెక్టర్ పార్వతి, డీఈఓ బ్రహ్మానందరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

యువజన సదస్సు పోస్టర్ ఆవిష్కరణలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు

**విజయవాడ సెంట్రల్:** రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, వివిధ విభాగాల్లో ఉన్న ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయాలని, ఉపాధి, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27న విభజన హామీలు-ఖాళీల భర్తీ-ఉపాధి, అభివృద్ధిపై యువజన సదస్సు నిర్వహించనున్నట్టు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి యం. సూర్యారావు తెలిపారు. సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను డీవైఎఫ్ఐ నేతలు గురువారం గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ రాఘవయ్య పార్కు సమీపంలోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమౌతుందని తెలిపారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందన్నారు. ఇంటికొక ఉద్యోగం పేరుతో చంద్రబాబు ప్రభుత్వం యువతను మోసగించిందన్నారు. కేంద్రంలో 14.50 లక్షలు ఖాళీలుంటే భర్తీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో 2.21 లక్షల ఖాళీలు నింపకుండా చంద్రబాబు ప్రభుత్వాలు కాలక్షేపం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ కార్యదర్శి కె. స్వామి, పశ్చిమ కార్యదర్శి కె. భార్గవ్, తూర్పు కార్యదర్శి ఏ. రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



యువజన సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సమాఖ్య నేతలు

## మొక్కలు నాటడంలో జిల్లా ముందంజ: కలెక్టర్

**విజయవాడ :** మొక్కలు నాటే ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మికాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రక్రియలో 428 కి.మీ దూరంలో లక్షా 71 వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. బండ్ ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా చెరువు గట్లపై పదమూడు వేల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రాంతాలలో 184 స్మశాన వాటికలు, 186 పాఠశాలలు అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. నందిగామ మండలం జొన్నలగడ్డ గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పది పంట సంజీవని కుంటలు తవ్వే పనులు ప్రారంభించామన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టులకు మోక్షం

**విజయవాడ :** జిల్లాలో బ్యాక్‌లాగ్ నియామకాలలో భాగంగా తక్షణమే పోస్టులు వెల్లడించారు. గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో బ్యాక్‌లాగ్ పోస్టుల నియామకాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల నియామకాలు తక్షణమే జరిగే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్, డీఆర్వో, జిల్లా ఉపాధి కల్పనాధికారులతో కూడిన కమిటీ నివేదిక ఆధారంగా నియామకాలు చేస్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులను పూర్తి పారదర్శకతతో చేపట్టిన ఇంటర్వ్యూలను మెరిట్ విధానంలో గుర్తించిన జాబితా ప్రకారం ఉద్యోగాలు నియామకాలు చేయనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మికాంతం వెల్లడించారు.

## ఫుట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

**లబ్బీపేట స్పోర్ట్స్:** జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం ఫుట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఎంపికల ప్రక్రియను జిల్లా స్కూల్‌గేమ్స్ సెక్రటరీ కె.శకుంతలదేవి ఆధ్వర్యంలో శాప్ ఫుట్‌బాల్ కోచ్ ఎండీ సిరాజుద్దిన్ టెక్నికల్ అఫిషియల్‌గా వ్యవహరించారు. ఎంపికైన బాల, బాలికలు అండర్ - 14లో కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో, అండర్ - 17లో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

## హుండీల ఆదాయం లెక్కింపు 30న

**మోపిదేవి :** మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీలను ఈ నెల 30న లెక్కించనున్నట్టు ఆలయ ఈవో ఎం.శారదా కుమారి గురువారం తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖాధికారుల పర్యవేక్షణలో నిర్వహించే హుండీల లెక్కింపుల్లో పాల్గొనదలచిన భక్తులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## రొయ్యూరు ఇసుక క్వారీలో

# అడ్డగోలు వసూళ్లు

- ప్రవేశించే ముందు రూ 400 వసూలు
- లోపల కార్మికులు మరో రూ 200 వసూలు
- టీడీపీ నేత అనుచరుల అక్రమ వసూళ్లు





క్వారీలోకి వెళ్లే ట్రాక్టర్లకు స్లిప్పులు రాసి డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బంది

**తోట్లవల్లూరు :** రొయ్యూరు ఇసుక క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన ఈ నెల 22న రొయ్యూరు క్వారీ ప్రారంభించి సీఎం ఆదేశాల మేరకు ఒక ట్రాక్టర్ లోడింగ్ చార్జీ రూ 300 , రహదారి మరమ్మతులు చేయడానికి ఒక్కో ట్రాక్టర్ నుంచి రూ 100 వసూలు చేయాలని ఆదేశించారు. ఇవేమీ పాటించకుండా. రహదారి పేరుతో తెలుగుదేశం నాయకుడు తన అనుచరులను క్వారీవద్ద ఏర్పాటు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. క్వారీలోకి వెళ్ళే ట్రాక్టరు డ్రైవర్ ముందుగా స్లిప్ తీసుకుని రూ 400 చెల్లిస్తున్నాడు. వీటిలో రూ 300 కార్మికులకు, రూ 100 రహదారికి అని చెపుతున్నారు. స్లిప్ తీసుకుని క్వారీలోకి వెళ్ళిన తరువాత అక్కడ కార్మికులు మరో రూ 200 వసూలు చేసి ట్రక్కుపై వరకు ఎత్తుగా ఇసుకను పోస్తున్నారు. రూ. 200 ఇవ్వకుంటే ట్రక్కుకు సమాంతరంగా పోస్తున్నారు. సమాంతరంగా పోస్తే గోతుల రహదారిలో కరకట్ట ఎక్కేలోపు సగం గుంట ఏర్పడుతుందని, వినియోగదారుడు తక్కువ రేటుకి కొంటారని ట్రాక్టర్ డ్రైవర్లు చెపుతున్నారు. అందుచేత రూ 200 అదనంగా ఇచ్చి ట్రక్కుకి నిండుగా ఇసుక పోయించుకుంటున్నామని డ్రైవర్లు చెప్పారు. ఈ లెక్కన ఒక ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్‌కి రూ 600 చెల్లించినట్టవుతోందని చెప్పారు. ఇలా ఎక్కువగా వసూలు చేయటం వల్ల ఆ భారం వినియోగదారుడిపైనే పడుతుంది.

**ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చేస్తున్న హెచ్చరికలు బేఖాతర్ చేసున్నారు. తోట్లవల్లూరు మండలం రొయ్యూరు క్వారీలో కార్మికులు, అధికార పార్టీ నాయకులు ట్రాక్టర్ ఇసుక లోడింగ్ చార్జీ రూ 300 వసూలు చేయాల్సింది పోయి రూ .600 వసూలు చేస్తున్నారు.**

**రహదారి అభివృద్ధి పేరుతో మండల స్థాయికి చెందిన ఒక టీడీపీ నేత, ఆయన అనుచరులు అక్రమ వసూళ్లుకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**

### రహదారి పేరుతో రోజుకి రూ. 40వేలు జేబుల్లోకి

రొయ్యూరు క్వారీకి బుధవారం 300 ట్రాక్టర్లు రాగా గురువారం సుమారు 400 ట్రాక్టర్లు వచ్చినట్టు క్వారీవద్ద కొందరు చెప్పారు. ఒక ట్రాక్టర్ నుంచి రహదారి మెయింటినెన్స్‌కి రూ 100 వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన రోజుకి రూ 30వేల నుంచి, రూ 40వేల వరకు వసూలవుతున్నాయి. గతంలో ఒక్కోరోజు 500 ట్రాక్టర్లపైగానే వచ్చిన సందర్భాలున్నాయి. 500 ట్రాక్టర్లు వస్తే రూ 50 వేలు వసూలవుతాయి. అంటే నెలకు రూ 40 లక్షలు, 50 లక్షలు రహదారి పేరుతో నాయకులు వసూలు చేస్తున్నట్టవుతోంది. రహదారుల మరమ్మతులకు రూ 40లక్షల్లో నెలకు ఐదారు లక్షలు కూడా ఖర్చవవని తెలుస్తోంది. ఇక్కడే అవినీతి నడుస్తోంది. రహదారికి ఒక రోజుకి రూ 40 వేలు వసూలు చేస్తున్నా అభివృద్ధి అధ్వాన్నంగా ఉంది. రహదారిని గోతులు లేకుండా అభివృద్ధి చేస్తే చాలని ట్రాక్టర్ల డ్రైవర్లు కోరుతున్నారు.




గోతుల వల్ల టైరు పంక్చర్ అయి మధ్యలోనే నిలిచిన ఇసుక ట్రాక్టర్

### అందరికీ వాటాలు

గతంలో మూడు నెలలు క్వారీ నడిచింది. అపుడు నెలకు రూ 60, 70 లక్షలు రహదారి అభివృద్ధి పేరుతో వసూలయినట్టు బహిరంగంగా చెపుతున్నారు. ఈ డబ్బుల్లో అందరికి వాటాలు వెళ్ళాయని విమర్శలు ఉన్నాయి. అధికారులు, రాజకీయ నాయకులు, కొందరు పెద్ద వ్యక్తులకు వాటాలు అందాయని తెలిసింది. ఇపుడు ఆ విధంగానే ఒడంబడిక జరిగినట్టు తెలుస్తోంది. నియోజకవర్గ నేతకు సింహ భాగం చేరుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పామర్రు మండలానికి చెందిన ఒక టీడీపీ నాయకుడు రొయ్యూరు క్వారీని నడిపి రహదారి పేరుతో లక్షలు వసూలు చేయగా ఇపుడు తోట్లవల్లూరు మండలానికి చెందిన టీడీపీ నాయకుడు వచ్చాడు. ఆ టీడీపీ నేత విశాఖ పట్నం నుంచి ఒక వ్యక్తిని తీసుకు వచ్చి రొయ్యూరు క్వారీ వద్దపెట్టి డబ్బులు వసూలు చేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

## న్యూట్రిషనిస్ట్ ఎంటర్ ప్రెన్యూరియల్ ప్రోగ్రాంకు సుష్మా ఎంపిక



విశ్వాస్ వెల్నెస్ ఎల్ఎల్‌పీ సర్టిఫికెట్ అందుకుంటున్న సుష్మా గుమ్మా

**విజయవాడ కల్చరల్ :** ముంబైలోని విశ్వాస్ వెల్నెస్ ఎల్ఎల్‌పీ సంస్థ నిర్వహించిన ఆరు నెలల న్యూట్రిషనిస్ట్ - ఎంటర్ ప్రెన్యూరియల్ ప్రోగ్రాంలో రాష్ట్రం నుంచి సుష్మాగుమ్మా ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 15 మందిని ఎంపిక చేసినట్లు ఆ సంస్థ అధిపతి విశాల్ మార్వా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్‌గా ఆమె హాస్పటల్‌లో పని చేయటమే కాకుండా సొంతంగా ప్రాక్టీస్ పెట్టుకునే అర్హత సంపాదించారని ఆయన తెలిపారు. ఈ సంస్థలో తర్ఫీదు ముగిసిన సందర్భంగా ఇచ్చిన సర్టిఫికెట్‌ను మండలి బుద్ధప్రసాద్ గురువారం కల్చరల్ సెంటర్‌లో ఆమెకు అందించి అభినందించారు. కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, గోళ్ల నారాయణరావు, సందీప్ మండవలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం 27న

**ఉంగుటూరు:** ఆత్కూరు గ్రామం స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణలో ఈ నెల 27న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రఖ్యాత స్టార్, మణిపాల్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2 వరకు నరాలు, కీళ్ళు, హృద్రోగాలు, రొమ్ముక్యాన్సర్, సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. హృద్రోగ నిపుణులు జి. రమేష్, జగదీష్, విజయ చైతన్య, నరాల వైద్య నిపుణులు వి.రవికాంత్, సాధారణ వైద్య నిపుణలు కే.శ్రీరామ్, రేడియాలజిస్ట్ వి.రామకృష్ణ, కాట్రగడ్డ అజయ్ రోగులను పరీక్షిస్తారని, వైద్యశిబిరం ప్రారంభించిన అనం తరం ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ట్రైనీలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి, ముఖాముఖిలో పాల్గొంటారన్నారు.

## అన్నదాతను విస్మరిస్తున్న ప్రభుత్వం

- 17న రైతు సమర భేరి
- వడ్డే శోభనాద్రీశ్వరరావు



మాట్లాడుతున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, చిత్రంలో ఆయా రైతు సంఘాల నాయకులు

**పటమట :** అందరికీ అన్నం పెట్టే అన్నదాత పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకుండా, రుణాలు సక్రమంగా ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి, రైతు రక్షణ కమిటీ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆరోపించారు. ఆటోనగర్ గేటు వద్ద నున్న ఎగ్జిబిషన్ సొసైటీ హాలులో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 17న అన్ని రైతు సంఘాల నేతలతో కలసి రైతు రక్షణ యాత్ర చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో రైతు సమరభేరీ నిర్వహించనున్నట్లు తెలిపారు. వడ్డే మాట్లాడుతూ మార్కెట్‌లో దళారుల మోసాలకు గురవుతూ, ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు అందక వడ్డీ వ్యాపారుల ఊబిలో చిక్కుకుని బయటపడలేక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారన్నారు. అవసరం లేకున్నా, అవసరానికి మించి భూసేకరణ చేయడం వల్ల రైతాంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకుని కొబ్బరి, నూనె గింజలు, వేరుశనగ, తదితర పంటలకు ప్రోత్సాహం కల్పించి, రుణాలను సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు యెర్నేని నాగేంద్రనాథ్,రైతు సంఘం అధ్యక్షుడు కేశవరావు, చెరకు రైతు సంఘం అధ్యక్షుడు ఎన్ఎస్‌పీ శర్మ, కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి కన్వీనర్ కొలనుకొండ శివాజీ, అఖిల భారత కిసాన్ మహాసభ జాతీయ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు ఎన్ నరసింహయ్య పాల్గొన్నారు.

## మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

### ఆదివాసి సంఘం డిమాండ్

**పూర్ణానందంపేట (పాతరాజరాజేశ్వరి పేట) :** దళితులను, గిరిజనులను అవమానపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులను నమోదు చేయాలని యునైటెడ్ ట్రైబల్ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కుందనాటి సంజయ్ డిమాండ్ చేశారు. బాప్టిస్ట్ నగర్‌లోని యూటీ ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులకు వందేళ్లు రిజర్వేషన్లు కల్పించిన అభివృద్ధి సాధించలేరని, కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కృష్ణ హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేయడంతో అతనికి ప్రాణహాని ఏర్పడిందని, ఆయనకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ అవైర్‌నెస్ వెల్ఫేర్ అసోసియేషన్ (స్టెడ్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి సత్యం, యూటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, అర్బన్ ప్రెసిడెంట్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడి వినియోగంపై అవగాహన



వినాయక చవితి రోజున మట్టి వినాయకుడిని పూజించమంటూ మ్యారిస్ స్టెల్లా కళాశాల ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. చేపట్టారు. ముఖ్య అతిథిగా డీసీపీ భూపతి రాజు మాట్లాడుతూ మట్టి వినాయకుడికి పూజలు నిర్వహించాలని సూచించారు. అనంతరం మట్టి వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రేఖ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. - **పటమట**

## సూపర్‌విజ్‌కు ఆలిండియా 2వ ర్యాంకు

**(విజయవాడ,ఆంధ్రజ్యోతి):** జూన్ 2017లో జరిగిన ఐసీడబ్ల్యుఏ ఫైనల్, ఇంటర్ పరీక్షలకు సంబం.ధించిన ర్యాంకులను ఐసీడబ్ల్యుఏ (సీఎంఏ) చాప్టర్ వారు అధికారికంగా గురువారం ప్రకటించారు. ఈ ఫలితాల్లో సూపర్‌విజ్ విద్యార్థులు ఐసీడబ్ల్యుఏ ఫైనల్లో ఆలిండియా 2వ ర్యాంకుతో పాటు ఐసీడబ్ల్యుఏ ఇంటర్‌లో 7, 20, 24, 28, 37, 40 ర్యాంకుల సహా ఏడు ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా సూపర్‌విజ్ ప్రిన్సిపాల్ సబ్బినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ విద్యార్థులు నేడు ర్యాంకులు సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ ర్యాంకులు సాధించడానికి గుప్తా టెక్నిక్స్‌తోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ఐసీడబ్ల్యుఏ ఫైనల్లో ఆలిండియా 2వ ర్యాంకు సాధించిన కృష్ణా జిల్లా కైకలూరుకు చెందిన కొణిజేటి సాయి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ తన తండ్రి బిజినెస్ చేస్తుంటారని, అందుకు తగ్గట్లుగా బిజినెస్‌కు గానీ, ఉద్యోగానికి గానీ ఉపయోగపడే కోర్సులు చేయాలన్న కృత నిశ్చయంతో తాను ఈ కోర్సును ఎంచుకున్నానన్నారు.



గణపతి బొప్పా మోరియా... ఆదా లడ్డూ కాలియా నినాదాలు... యువత తీన్ మార్ డ్యాన్స్‌లు ఒకవైపు.. కలిసికట్టుగా పూజలు, భజనలు మరోవైపు.. ఇదీ నగరంలో వినాయక చవితి సందడి. ఇదంతా ఓ పది రోజులే.. తర్వాత ఎవరి దారి వారిదే అనుకుంటాం. కానీ.. గణపతి విగ్రహ ఏర్పాటుతో అనేక కొత్త విషయాలు తెలుసుకోవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందామా..

- ఆర్థిక సర్దుబాట్లపై అవగాహన
- కొత్త స్నేహాలకు అవకాశం
- శ్రమపడే తత్వం అలవాటు

ఫైల్‌ఫొటో

# చవితి నేర్పే జీవన పాఠాలు

(విజయవాడ)

యువతకు సామాజిక బాధ్యతను పెంచడంతో పాటు పర్యావరణంపై అవగాహన తీసుకురావడానికి వినాయక చవితి దోహద పడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. కొత్త పరిచయాలు, ఆర్థిక సర్దుబాట్లు, అధికారులతో పరిచయాలు.. ఇంతే కాదు సామాజిక విషయాలపై అవగాహన ఏర్పడుతుందంటున్నారు. ముఖ్యంగా లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా అనే అంశంపై చవితి వేడుకలు అనేక పాఠాలు నేర్పుతాయని అంటున్నారు.

## పరిచయాలు పెంచుతుంది..

మారుతున్న కాలంతో మనిషి పరుగులు తీస్తున్నాడు. విద్యార్థులైతే ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి వరకు బిజీ షెడ్యూల్‌తో గడిపేస్తున్నారు. కనీసం పక్కింట్లో ఎవరుంటున్నారో కూడా తెలియని లోకంలో బతికేస్తున్నారు. స్కూల్, కళాశాల ఫ్రెండ్స్ తప్పితే కాలనీ, బస్తీలో తమ వయసు వారు ఉంటున్నారని కూడా మరిచిపోతున్నారు. ఈ నేపథ్యంలో వినాయక నవరాత్రి వేడుకలు వయసుతో నిమిత్తం లేకుండా కొత్త పరిచయాలను పెంచుతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. వేడుకల్లో ఏర్పడ్డ పరిచయాలు చాలా కాలం అలాగే కొనసాగుతున్నాయని ఇటీవల ఓ సర్వేలో చెబుతుంది.

## పర్యావరణ పాఠాలు..

రసాయనాలతో చేసిన విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని యువత తెలుసుకుంటున్నారు. చాలా మంది సహజ రంగులతో చేసిన వాటినే కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. మట్టి వినాయకులను పూజించడంతో పాటు కాలుష్యం కలిగించే వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

## టీం స్పిరిట్..

ఏదైనా సాధించాలంటే శ్రమతో పాటు టీం స్పిరిట్ కూడా ముఖ్యమే. ఓ బృందంగా ఉంటూ ఎవరి మనసు నొప్పించకుండా ఎలా వ్యవహరించాలో నవరాత్రి ఉత్సవాలు యువతకు నేర్పుతాయి. ఉత్సవ కమిటీలో కనీసం ఇరవై మందికి పైగా ఉంటారు. వీరంతా వేడుకలకు పదిహేను రోజుల ముందు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. బృందంలో ఎలా నడుచుకోవాలనే విషయం నవరాత్రి ఉత్సవాలు నేర్పిస్తాయి. దీనివల్ల నైతిక స్థైర్యం పెరుగుతుంది.

## ఆర్థిక సంస్కరణలపై అవగాహన..

వేడుకల నిర్వహణ ఖర్చుతో కూడుకున్న పని. స్థాయిని బట్టి వేల రూపాయల నుంచి లక్షల వరకు వెళుతుంది. వచ్చిన చందాలతోనే ఉత్సవాలు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. దీని వల్ల ఆర్థిక వ్యయంపై యువతకు అవగాహన కలుగుతుంది. మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు తెలుసుకునే వెసులు బాటు లభిస్తుంది.



పాత చిత్రం



# బెజవాడలో వినాయకుడు

వక్రతుండ మహాకాయ... కోటి సూర్య సమప్రభ.. నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు.... అంటూ వీనుల విందుగా చెవికి ఇంపుగా వినబడుతున్న ప్రార్ధనకు కైలాసంలో నిద్రలో ఉన్న వినాయకుడికి ఒక్క సారిగా మెలుకువ వచ్చింది. వినాయకుడు నిద్రలో నుంచి లేవడం గమనించి, అప్పటికే సిద్ధంగా ఉన్న వినాయకుడి వాహనం అనింద్యుడు (మూషికం) వినయంగా నమస్కరించింది. అనింద్యా.. ఈ రోజు వినాయకచవితి కదా.. భూలోకంలో మంచి సందడిగా ఉంటుంది కదా.. ఒక సారి వెళ్లి వద్దాం.. సిద్ధంగా ఉండు... అని ఆజ్ఞాపించాడు.

పట్టుపీతాంబరాలతో, వజ్రవైఢూర్యాభరణాలతో చూడముచ్చటైన అలంకారంతో సిద్ధమయిన వినాయకుడు తన వాహనం ఎక్కి భూలోకానికి పయనమయ్యాడు. నవ్యాంధ్రలో ముఖ్యమైన పట్టణం.. విద్యలవాడ అయిన విజయవాడలో దిగాడు. - మొగల్రాజపురం

## ● జీఎస్టీ అంటే ఏమిటి నాయనా...

అసలే కొండ ఎక్కి, దిగి.. విపరీతమైన ఆకలితో ఉన్న వినాయకుడిని గమనించిన అనింద్యుడు స్వామీ! ఈ సమీపంలోనే మంచి భోజనశాల ఉంది అక్కడికి వెళదాం రండి... అంటూ హోటల్‌కు తీసుకెళ్లాడు. ఇద్దరూ కలిసి రెండు ప్లేట్ల ఇడ్లీ, రెండు ప్లేట్ల గారె తిన్నారు. ఇక చాలు అని వెయిటర్‌కు చెప్పి చేయి కడుగుదామనుకుంటుండగానే వెయిటర్ చిన్నప్లేటుతో వచ్చాడు. ఇదేమి నాయనా? అంటే బిల్లు స్వామీ! అని చూపెట్టాడు. బిల్లు చూసిన అనింద్యుడు కళ్లు తిరిగి కింద పడిపోయాడు. వినాయకుడు కంగారు పడుతూ బిల్లును చూశాడు. ఆయనకూ కళ్లు బైర్లు కమ్మాయి. కాసేపటికి తేరుకుని ఏమి నాయనా! ఈ కాస్త అల్పాహారానికి బిల్లు 450 రూపాయల 30 పైసలా? అని అడిగాడు. అవును స్వామీ! జీఎస్టీ.. అసలు కొంటే.. కొసరు ముద్దు.. అని బిల్లుమీద జీఎస్టీ వేయడం వల్ల అంత అయింది అని సెలవిచ్చాడు వెయిటర్. ఇంతలో తేరుకున్న అనింద్యుడు ఇంతకూ జీఎస్టీ అంటే ఏమిటి? అని అడగ్గా, అది మా యజమానికే సరిగా అర్థం కాలేదు స్వామి.. మాకేం తెలుస్తుంది? ముందు బిల్లు కట్టండి.. అని గట్టిగా అడగడంతో వెయిటర్ ప్లేట్లులో నోట్లు వేసి, చిల్లర కోసం కూడా చూడకుండా బయటకు వచ్చేశారు.

## ● ఫ్లైవోవర్ భలే భలే..



అలా బయటకు వచ్చి బీసెంట్ రోడ్డుకు వెళ్లారు. అక్కడ కోలాహలం చూసిన వినాయకుడు అనింద్యా గతంలో మనం వచ్చినప్పటికీ ఇప్పటికీ బీసెంట్ రోడ్డు ఏమీ మారలేదంటూ అక్కడి నుంచి బెంజ్‌సర్కిల్ వద్దకు వచ్చారు. అక్కడ బారులు తీరి ఉన్న వాహనాలను చూసిన అనింద్యుడు స్వామీ! వాహనాలు బారులు తీరి ఉన్నాయి. మనం ముందుకు వెళ్లలేం. నా మీద ఆసీనులుకండి.. ఆకాశమార్గాన ముందుకు వెళదాం.. అనడంతో సరే అంటూ వినాయకుడు అనింద్యుడి మీద ఆసీనుడయ్యాడు. గాల్లోకి లేవగానే అసలు సంగతి అవగతం అయింది. రెండు పక్కలా పెద్ద పెద్ద యంత్రాలు పెట్టి ఏవో పనులు చేస్తున్నారు. వాహనాలు నిదానంగా వెళుతున్నాయి. ఇదేమిటో తెలుసుకునేందుకు కిందకు దిగి, ఓ ఆటోవాలాను వివరం అడిగారు. 'ఏమీ లేదు స్వామీ! ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు పోవడానికి మా సీఎం ఫ్లైవోవర్ కట్టిస్తున్నారు. అవే మీరు చూస్తున్న పనులు'. అని బదులిచ్చాడు. ఇద్దరూ భేష్.. అంటూ ముందుకు సాగారు.



## ● అమ్మ దర్శనానికి మూడు వందలా!

విజయవాడలో దిగడంతోనే అనింద్యుడు స్వామీ నగర ప్రవేశానికి ముందు ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మను దర్శించుకుని వెళదాం అని అభ్యర్థించాడు. వినాయకుడు సరేనన్నాడు. కృష్ణానదిలో మరో సారి స్నానం చేసి, దర్శనానికి ఘాట్ రోడ్డు వద్దకు వెళ్లాడు. అక్కడ సెక్యూరిటీ వారు వినాయకుడ్ని చూసి దసరా వేషగాడు వస్తున్నాడుకుని అయ్యా! ఇటు కాదు... అటు అటు.. అంటూ అర్జున వీధి వైపు చూపించారు. పాపం వినాయకుడు నడుచుకుంటూ అర్జున వీధిలోకి వచ్చాడు. అక్కడ అడ్డదిడ్డంగా ఉన్న మార్గం నుంచి కాంప్లెక్స్‌లోకి వెళ్లి ఏడు అంతస్థులు మెట్లెక్కి, ఆయాసపడ్తూ పైకి వెళ్లాడు. తిన్నగా వెళ్లబోతే అంతరాలయ దర్శనం టికెట్ ఉందా? అని మరో హుంకరింపు. టికెట్ ఏమిటి నాయనా? అని ప్రశ్నిస్తే.. 300 రూపాయలతో టికెట్ కొంటేనే అమ్మను చూడటానికి లోపలకి అనుమతి అని చెప్పారు. ఏమిటీ? మూడు వందలా? అని వినాయకుడు నోరు తెరిచాడు. సామాన్య భక్తుడు అంతరాలయంలో అమ్మను చూడాలంటే సాధ్యమేనా! అంటూ బయట నుంచి బయటే దర్శనం చేసుకుని కిందకు వచ్చేశాడు.

## ● ఏమిటీ బాదుడు నాయనలారా..!

స్వామీ! ఎంత సేపు నగర పర్యటనేనా? ఒక స్మాల్ బ్రేక్ తీసుకుందాం.. అంటూ అనింద్యుడు ఒక మల్టీప్లెక్స్‌కు దారి తీశాడు. టికెట్ తీసుకుని లోపలికి వెళ్లి సినిమా చూస్తుండగా, అనింద్యుడుకు దాహం అయింది. బయటకు వచ్చి వాటర్ బాటిల్‌తో పాటు పాప్‌కారన్ టబ్ అడిగాడు. 50+250 అన్నాడు కౌంటర్‌లోని వ్యక్తి. ఏమిటీ! కాసిని పేలాలు, మంచినీళ్లు 300 రూపాయలా! అని మరో సారి కళ్లు తిరిగి కింద పడ్డాడు అనిం ద్యుడు. బయటకు వెళ్లిన అనింద్యుడు ఎంతకూ తిరిగి రాక పోవడంతో వినాయకుడు తానూ బయటకు వచ్చాడు. ఆ పక్కనే కింద పడి ఉన్న అనింద్యుడు కనిపించాడు. వినాయకుడికి విషయం అర్థమయింది. అనింద్యుడ్ని తీసుకుని బయటకు పరుగు తీశాడు.

## ● మన కైలాసమే బెటర్

అనింద్యుడ్ని భుజాన వేసుకుని బయటకు వచ్చిన వినాయకుడు ఆయాసంతోనే పరిగెడుతూ పరిగెడుతూ ఒక చోట ఆగాడు. చుట్టూ అన్నీ పొలాలే కనిపించాయి. హుషారుగా ఈల వేసుకుంటూ వస్తున్న ఓ వ్యక్తిని అపాడు వినాయకుడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తనకు ఎదురైన అనుభవాలను అతనికి చెప్పాడు. అంతా విన్న ఆ వ్యక్తి నవ్వాడు. మీరు వచ్చింది నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ స్వామి.. మీరు గతంలో చూసిన విజయవాడకు ఇప్పటి విజయవాడకు తేడా ఉంది స్వామి... నన్ను చూడండి.. రియల్ ఎస్టేట్ చేస్తున్నా బోల్డంత డబ్బు... ఈ స్వల్పకాలంలోనే పెద్ద పెద్ద భవంతులు, స్టార్ హోటళ్లు, మల్టీప్లెక్స్‌లు, ఫ్లైవోవర్‌లు, అంతర్జాతీయ విమానాలు.. అబ్బో ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉంది... స్వామి.. అంతా లగ్జరీనే.. ఒక పక్కన అభివృద్ధివైపు దూసుకెళుతుంటే అందులో ఇమడలేని సామాన్యుడు మాత్రం దిగాలుగా ఉండిపోయాడు.' అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు. అయినా స్వామీ! మీరు నిజంగా వినాయకుడేనా? అంటూ ప్రశ్న సంధించాడు... వినాయకుడికి ఏం చేప్పాలో తెలియక.. విజయవాడ మారింది కానీ మా కైలాసం ఏ మాత్రం మారలేదు... మనదే బెటర్ అనుకుంటూ ఠింగున మాయం అయిపోయాడు..



జిల్లా కేంద్రం బందరు కోనేరుసెంటరులో

# అంతటా చవితి సందడి



బంటుమిల్లిలో పూల అమ్మకాలు



గుడివాడలో పత్రి దుకాణం

మచిలీపట్నం : జిల్లా అంతటా చవితి పండగ సందడే. గణపతి పూజల్లో వినియోగించే సామగ్రి కొనేందుకు గురువారం ఉదయం నుంచి భక్తులు మార్కెట్‌లకు తరలివచ్చారు. గణపతి పూజలో 21 పత్రాలు వినియోగించడం ఆనవాయితీ. గరిక, జిల్లేడు, మాచి పత్రం, బృహతీ పత్రం, బిల్వ పత్రం, దుద్దూర పత్రం, బదిరీ పత్రం, చూత పత్రం, కరవీర పత్రం, విష్ణు క్రాంత, దాడిమీ పత్రం, దేవదారు పత్రం, మరువక పత్రం, సింధూర పత్రం, జాజి ఆకులు, గండకీ పత్రం, శమీపత్రం, అశ్వత్థ పత్రం అర్జున పత్రం ముఖ్యమైనవి. బందరు కోనేరు సెంటరు, గుడివాడ, బంటుమిల్లి, నందిగామ, గూడూరు, నూజివీడు సెంటర్లు పత్రి, పూలు అమ్మే వారితో, భక్తులతో సందడిగా ఉన్నాయి. పూజకు వినియోగించే పత్రాలతో పాటు మామిడి ఆకులు, తోరణాలు, మట్టి వినాయకులు, చిన్నచిన్న పూజా విగ్రహాలను ఆయా ప్రాంతాల్లో విక్రయించారు.

## ● సిద్ధమైన మండపాలు...

కాలనీల్లోనూ, కూడళ్ల పందిళ్లనూ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. యువజన సంఘాలతో పాటు కులసంఘాలు కూడా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సమాయత్తమయ్యారు. ఈ మేరకు చందాల వసూళ్ల కార్యక్రమం కూడా చురుగ్గా సాగుతోంది.

## పర్యావరణ పంచముఖ గణపతి

నందిగామరూరల్: ప్రకృతిని కాపాడుకుంటూ రథంబజార్ ముక్కోటి మహామండపం గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 15 సంవత్సరాలుగా ముక్కోటి మహా మండపంలో యువకులు దేశంలోని మహిమాన్విత వినాయకుల విగ్రహాలను మట్టితో తయారు చేయించి నవరాత్రి ఉత్సవాల్లో ఏర్పాటు చేసి ప్రజల మన్ననలను పొందుతున్నారు. షిర్డీకి వెళ్లిన భక్తులు ముందుగా అక్కడ పంచముఖ విష్ణు మహాగణపతిని దర్శించుకుంటారు. పర్యావరణాన్ని పరిరక్షించి ప్రకృతి కాపాడాలని యువకులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలకు షిర్డీ క్షేత్ర పాలకుడైన పంచముఖ విష్ణు గణపతి విగ్రహాన్ని జమ్మలమడుగు గ్రామ సమీపంలో ప్రత్యేకంగా తయారు చేయించారు. మహా విష్ణువు స్వరూపమైన లక్ష్మీ గణనాథుడికి పంచముఖాలతో శేషవాహనంపై తయారు చేయించారు.



నందిగామలో మట్టితో తయారు చేసిన పంచముఖ గణపతి



గూడూరులోని పండ్ల దుకాణం

## పండ్లు, పూల ధరలకు రెక్కలు

గూడూరు :

వినాయక చవితిని పురస్కరించుకుని వివిధ రకాల పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. సాధారణ రోజుల్లో డజను రూ. 150 వరకు ఉన్న సాధారణ యాపిల్స్ రూ.250 వరకు పలికాయి. అరటిపళ్ళు రూ.50, బత్తాయి రూ.100 నుంచి 200 వరకు, దానిమ్మ డజను రూ.250కు పైగా, వంద ఉండే ద్రాక్ష 140 రూపాయలకు విక్రయిస్తున్నారు. మల్లెపూలు మూర సాధారణ రోజుల్లో రూ.15లు ఉండగా రూ.30లు పలికింది.

# తాత్కాలిక వంతెనలతో తంటా!

● వర్షం పడితే నిలిచిపోతున్న రాకపోకలు ● మునిగిపోతున్న కల్వర్టులు
● పట్టిసీమ కాలువ పరివాహకప్రాంత ప్రజల ఆందోళన



**నూజివీడు రూరల్:** పట్టిసీమ కాలువ తమకు ఎంతకలిసొచ్చిందో తెలియదు కాని, దానివల్ల తాము పడుతున్న ఇబ్బందులు అంతాఇంతా కాదని నూజివీడు మండలం కాలువ పరివాహకప్రాంత ప్రజలు వాపోతున్నారు. అటు కాలువ వల్ల చెరువుల్లోకి ఫీడర్ చానల్స్ ఆగిపోవడమే కాక వర్షంపడితే గ్రామాల్లోకి రాకపోకలు కూడా నిలిచిపోతున్నాయని, అందుకు కారణం కాలువపై నిర్మించిన తాత్కాలిక వంతెనలేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వంతెనలు బాగా దిగువకు ఉండటంతో వర్షం వచ్చినప్పుడు పట్టిసీమ నీటితో పాటు వర్షపునీరు కూడా తోడై కాలువలపై నిర్మించిన కల్వర్టులు మునుగుతున్నాయని ఫలితంగా రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంటుందంటూ పల్లెర్లమూడి, సీతారాంపురం, ఎమ్ఎన్ పాలెం గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

మర్రిబంధం నుంచి సీతారాంపురం, ఎమ్ఎన్ పాలెం నుంచి పల్లెర్లమూడి, పల్లెర్లమూడి నుంచి మడిచర్ల, సీతారాంపురం నుంచి వేలేరు గ్రామాలకు వెళ్లే రహదారులపై తాత్కాలిక వంతెనలు నిర్మిం చారు. అయితే వర్షంపడితే ఈ వంతెనలపై సుమారు మూడు అడుగుల మేర నీరు నిలిచిపోవ డంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. అదేవిధంగా బాపులపాడు మండలానికి వెళ్లే రహదారులపై కూడా ఈ తాత్కాలిక వంతెనల నిర్మాణం జరగడంతో మల్లవల్లి నుంచి రంగన్నగూడెం, మల్లవల్లి నుంచి వీరవల్లి, రేమల్లె నుంచి వేలేరు వెళ్లే గ్రామాల ప్రజలు కూడా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం ఈ వంతెనలను తక్కువ ఎత్తులో నిర్మించటం వల్లే వర్షం పడినప్పుడు సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయని నూజివీడు, బాపుల పాడు మండల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టిసీమ కాలువపై నిర్మాణంలో వున్న రోడ్డు కమ్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రయాణానికి అనువుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

# సమానత్వంతోనే సాధికారం

● ఆత్మవిశ్వాసంతోనే సాధ్యం ● రేపు అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్)**

మహిళలు సుకుమారులని, పురుషుల మాటునే వారికి రక్షణ అని, వారికి ఏ హక్కులూ అవసరం లేదనే వారి వాదనలు పటాపంచలైన రోజది. అన్నింటా తాము సమానులమేనని చాటి చెబుతూ, ఏడు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం సాగించి, అమెరికన్ మహిళలు విజయం సాధించిన రోజు. ఇంకెంత కాలం స్వేచ్ఛకోసం నిరీక్షించాలని వేలాది మంది మహిళలు ఆ దేశాధ్యక్షుణ్ణి నిలదీసి ఓటు హక్కు కోసం చట్టం చేయించడంలో సఫలమయిన రోజు. తొలిసారిగా అమెరికాలో మహిళలు ఓటు హక్కు కోసం పోరాడి విజయం సాధించిన రోజు. 1920 ఆగస్టు 26.. అమెరికా తన దేశ మహిళల పోరాటాలకు దిగి వచ్చి, వారికి ఓటు హక్కు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేసింది.

మన దేశంలోనూ చట్టసభల్లో సగభాగం కావాలని నారీలోకం నినదిస్తోంది. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించిన అతివలు మహిళాబిల్లు భారత పార్లమెంట్ ఆమోదం పొందితే చట్టసభల్లోనూ సరైన ప్రాతినిధ్యం సాధించడానికి మార్గం సుగమవుతుందనేది వీరి ఆకాంక్ష. శనివారం అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు అతివల మనోగతం ఇది..

**ఆశలకు, ఆశయాలకు అడ్డుకట్ట వేయకూడదు**
**గద్దె అనురాధ, జడ్పీ ఛైర్‌పర్సన్**

మహిళలు ఎవరి కోసమో తమ ఆశలు, ఆశయాలకు అడ్డుకట్ట వేయకూడదు. లక్ష్యాన్ని సాధించే వరకూ శ్రమించాలి. మహిళా సమానత్వమంటే సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయపరంగా మహిళకు సమాన అవకాశాలు కల్పించడం. ప్రపంచంలో ఆర్థిక మాంద్యానికి కారణం స్త్రీల పట్ల నేటికీ కొనసాగుతున్న వివక్షే.

**స్వశక్తిపై ఎదగాలి**
**టి.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్,**
**శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల**

విద్యతో ఆలోచనాశక్తి పెంచుకోవాలి. ఉపాధిమార్గాన్ని ఎంచుకుని ఆర్థికంగా పరిపుష్టం కావాలి. అప్పుడే మహిళాసాధికారత సాధ్యం. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి. జాతీయ మహిళా కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలి.

**ప్రాతినిధ్యం పెరగాలి**
**ఎం.కృష్ణశ్రీ, వైద్యురాలు**

చట్టాలు చేసే స్థాయిలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి. నేటి జీవనశైలి తెస్తున్న మానసిక ఒత్తిడితో స్త్రీలు తమ ఆరోగ్యాన్ని అలక్ష్యం చేస్తున్నారు. ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అన్ని విధాలా బలంగా ఉంటేనే సమానత్వాన్ని సాధించగలం.

**సమాజ తోడ్పాటు అవసరం**
**పి.అరుణ, బికాం,**

మహిళలకు రాజకీయాధికారం వస్తే సమాజం ఆర్థికంగా విద్యాపరంగా ఎదుగుతుంది. ఆర్థికంగా సమానవాటా దక్కించుకునేందుకు ప్రయత్నించాలి. మహిళల రక్షణకు ఉద్దేశించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలి.

**అసమానతలు అలాగే ఉన్నాయి**
**ఆలపాటి మానస, ఎంబీఏ,**
**మిక్ ఇంజనీరింగ్ కళాశాల**

అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నా సమాజంలో మహిళల పట్ల అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆడపిల్లల చదువుకు తల్లిదండ్రులు వెనుకాడకూడదు. రాజకీయంగా మహిళల ప్రాతినిధ్యం పెరగాలంటే మహిళాబిల్లు ఆమోదించాలి.

# విద్యార్థి అదృశ్యంపై కేసు



**కోరుమిల్లి జగదీష్‌కుమార్**

**నూజివీడు రూరల్:** నూజివీడు మండలం వెంకటాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న రాజవంండ్రికి చెందిన కోరుమిల్లి జగదీష్ కుమార్ అదృశ్యమైనట్లు గురువారం నూజివీడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగదీష్ కుమార్ తండ్రి శ్రీనివాస్ తన కుమారుడు ఈనెల 22వ తేదీనుంచి కనిపించకుండా పోయాడని గురువారం ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏఎస్సై ఎస్.ఆర్.కెరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## అధికారులకు కలెక్టర్ ఆదేశం

**నందిగామ రూరల్:** మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లెనిద్ర కార్యక్రమం ప్రశాంతంగా ముగియ డంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలోని బీసీ హాస్టల్‌లో పల్లెనిద్ర చేసిన కలెక్టర్ గురువారం తెల్లవారుజామున ఐదు గంటలకు లేచారు. గ్రామంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొండూరు, రామిరెడ్డిపల్లి గ్రామాల సర్పంచ్‌లు తోట నాగమల్లేశ్వరరావు, అబ్బూరి నాగమణి దళితవాడలలో రోడ్ల అభివృద్ధి, మంచినీటి సమస్య పైప్‌లైన్ విస్తరణ, వాటర్ ట్యాంక్, ఎల్ఈడీ బల్బులతో పాటు సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధరలేక సక్రమంగా కొనుగోళ్లు జరగక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. జొన్నలగడ్డ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించిన కలెక్టర్ లక్ష్మీకాంతంను సర్పంచ్ లగడపాటి పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సువర్చల తోపాటు పలువురు సర్పంచ్‌లు దుశ్శాలువా లతో కలెక్టర్‌ను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.



**జొన్నలగడ్డలో కలెక్టర్ లక్ష్మీకాంతంను సన్మానిస్తున్న సర్పంచ్ పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు సువర్చల తదితరులు**



వినాయక చవితి శుభాకాంక్షలు



## టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

# మనింట్లోనే మహా గణపతి

**విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.**

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.


9




## మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

**కావాల్సినవి :**

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్ )
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

**తయారీ :**

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

## మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

## రంగులు వేయండి





## ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.

తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

## మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

## చుక్కలు కలపండి



# భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

**పామర్రు:** ఉరుటూరులో భార్యను కొట్టి హత్య చేసిన భర్త పల్లపోతు సత్యనారాయణను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. గుడివాడ డీఎస్పీ పి.మహేష్ పామర్రు పోలీసుస్టేషన్‌లో విలేఖరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉరుటూరుకు చెందిన వ్యవసాయ కూలి పల్లపోతు సత్యనారాయణ (47), జ్యోతి (42) భార్యాభర్తలు. వీరికి వివాహమైన కుమార్తె ఉంది. స్థానికుడైన వి.శ్రీనివాసరావు (38)తో జ్యోతి వివాహేతర సంబంధం కలిగి ఉండడంపై భార్యాభర్తల మధ్య కొంతకాలం నుంచి వివాదాలు జరుగుతున్నాయి. భర్త వారించినా వినకుండా సంబంధం కొనసాగిస్తుండడంతో విభేదాలు తీవ్రమై ఒకే ఇంటిలోనే భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నెల 21 రాత్రి సుమారు 8 గంటల సమయంలో జ్యోతి, శ్రీనివాసరావు ఇంటిలో ఉండగా పొలం పనులకు వెళ్లి వచ్చిన సత్యనారాయణ చూశాడు. ఆవేశానికి లోనై భార్యతో ఘర్షణకు దిగి కొట్టి చంపాడు. జ్యోతి సోదరుడు జె.నాగార్జునరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.




నిందితుడితో గుడివాడ డీఎస్పీ మహేష్, సిబ్బంది

### యువకుడి మృతి కేసులో దర్యాప్తు వేగవంతం చేస్తాం

కురుమద్దాలిలో ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన లారీ క్లీనర్ బాలిగ రమేష్ (24) కేసులో పోస్టుమార్టమ్ నివేదిక కోసం చూస్తున్నామని, నివేదిక రాగానే దర్యాప్తు వేగవంతం చేస్తామని గుడివాడ డీఎస్పీ పి.మహేష్ తెలిపారు. పామర్రు పోలీసుస్టేషన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, ఇటీవల పంటబోదెలో రమేష్ మృతదేహం లభ్యమైందని, ఈ కేసుకు సంబంధించి ఆర్ఎఫ్ఎస్ఎల్ నివేదిక రావాల్సి ఉందన్నారు. నివేదిక వస్తే మరణ కారణం స్పష్టమవుతుందని, దీని ప్రకారం కేసు దర్యాప్తు చేయవచ్చన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సీఐ జి.శ్రీనివాసు, ఎస్సై బి.అభిమన్యు పాల్గొన్నారు.



పోస్టుమార్టం నిమిత్తం శ్మశానంలో మృతదేహాన్ని వెలికితీయిస్తున్న అధికారులు

# యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం

**పెనుగంచిప్రోలు:** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పెనుగంచిప్రోలు డౌన్ సెంటర్‌కు చెందిన దామాల సైదులు మృతదేహానికి గురువారం తహసీల్దారు కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.అనిల్‌కుమార్ పోస్టుమార్టం చేశారు. గ్రామంలోని డౌన్ సెంటర్‌కు చెందిన దామాల సైదులు (25) ఈ నెల 20న రాత్రి బైపాస్ రోడ్డులోని వైన్‌షాపు సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మరుసటి రోజు అతడి మృతదేహాన్ని శ్మశానంలో ఖననం చేశారు. అయితే తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని, పోస్టుమార్టం నిర్వహించి తగిన న్యాయం చేయాలని తల్లి జానమ్మ పోలీసులను కోరింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దారు పర్యవేక్షణలో సీఐ వై.వి.వి.ఎల్. నాయుడు, ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో సైదులు మృతదేహాన్ని వెలికి తీయించి పోస్టుమార్టం నిర్వహించారు. సైదులుకు కుమారుడు, భార్య ఉన్నారు.

# మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన యువతికి మూడేళ్ల జైలు

**నందిగామ:** పోస్టుమెన్ ఉద్యోగాల రాత పరీక్షలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన గూడూరుకు చెందిన గల్లా స్వాతికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తూ నందిగామ అడిషనల్ జడ్జి ప్రభాకరరావు గురువారం తీర్పు చెప్పారు. 2015 డిసెంబర్ 12న కంచికచర్ల అమ్రిత సాయి కళాశాలలో పోస్టుమెన్ పరీక్షలు రాస్తూ సెల్‌ఫోన్ నుంచి వాట్సప్ ద్వారా ప్రశ్నాపత్రాన్ని బయటకు పంపి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన స్వాతిపై కేసు నమోదు చేశారు. కేసును ఎస్సై ఎ.వి.ఎస్.రామకృష్ణ విచారించి నివేదికను కోర్టుకు సమర్పించారు. నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

# చోరీ కేసుల్లో ఇద్దరికి ఆరు నెలల జైలు

**నందిగామరూరల్:** నందిగామ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన రెండు దొంగతనాల కేసుల్లో ఇద్దరు నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష విధించారు. పలు ప్రాంతాలలో నగదు, వెండి, బంగారం ఆభరణాలు దొంగిలించిన షేక్ సాదిక్, షేక్ ఆసీఫ్‌లకు న్యాయమూర్తి ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధించారని నందిగామ స్టేషన్ ఎస్‌హెచ్‌వో పి.వి.రమణ చెప్పారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలి

### గుడివాడ డీఎస్పీ మహేష్

**పామర్రు:** పామర్రులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గుడివాడ డీఎస్పీ పి.మహేష్ తెలిపారు. పామర్రు పోలీసుస్టేషన్‌లో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పుల్లేరు నూతన వంతెన పాదచారుల మార్గంలో తోపుడుబండ్ల నిర్వాహకులు ఆక్రమించి, పాదచారులు రాకపోకలకు అవకాశం లేకుండా చేశారని, వంతెనపై నిలిపిన ఆటోలను దాటుకుని రోడ్డు మధ్యలోకి పాదచార్లు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని విలేఖరులు ఆయన దృష్టికి తెచ్చారు. ప్రధాన రహదార్లపై వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారని, రోడ్డు అంచులవరకు దుకాణదారులు ఆక్రమించడంతో వాహనాలను రోడ్లపైనే నిలిపే దుస్థితి ఏర్పడుతోందన్నారు. వీటిపై పరిశీలించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని డీఎస్పీ చెప్పారు. నాలుగురోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన అధిక రిజల్యూషన్ కలిగిన కెమెరాలతో చిత్రీకరణ స్పష్టంగా ఉందని, ఈ తరహాలో మిగిలిన కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సులభమవుతుందన్నారు. ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసు, ఎస్సై అభిమన్యు పాల్గొన్నారు.



పామర్రులో నాలుగు రోడ్ల కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యాలు

# నందలూరులో రూ.4 లక్షల గుట్కా నిల్వలు స్వాధీనం

**వీరులపాడు:** వీరులపాడు మండలం నందలూరులో గురువారం తెల్లవారు జామున సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన గుట్కా నిల్వలను ఎస్సై పరిమికిషోర్ పట్టుకున్నారు. గ్రామానికి చెందిన కిలారు వెంకటేశ్వరరావు ఇంట్లో 15 గుట్కా బాక్సులు నిల్వ ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నామని ఎస్సై చెప్పారు. కంచికచర్ల మండలం కీసర గ్రామానికి చెందిన కాకాని ముక్తేశ్వరరావు గుట్కాలు నిల్వచేసినట్లు గుర్తించామన్నారు. అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముక్తేశ్వరరావు వెనుక ఎవరు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. కాగా కీసర గ్రామం గుట్కా వ్యాపారానికి కేంద్ర బిందువుగా మారిందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గతంలో పలువురిపై కేసులు నమోదు చేసినా వ్యాపారానికి మాత్రం తెరపడటం లేదని స్థానికులు అంటున్నారు.

# రూ.8 లక్షల ఖైనీ స్వాధీనం 8 మంది అరెస్టు

**గుణదల:** నగరంలోని పలు ప్రదేశాల్లో ఖైనీ ప్యాకెట్లు విక్రయిస్తున్న ఎనిమిది మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, నగరంలోని పలు ప్రాంతాల్లో ఖైనీ ప్యాకెట్ల విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నట్లు పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్‌కు సమాచారం అందింది. సీపీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్, సీఐ ఆర్.సురేష్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడి చేశారు. మాచవరం, పటమట, టూటౌన్ పోలీసుస్టేషన్ల పరిధిలో దాడులు చేసి ఖైనీలు విక్రయిస్తున్న ఎ.ప్రసాద్, వి.గాలయ్య, ఎం.వెంకట్రావ్, టి.సుధాకర్, టి.శ్రీరామమూర్తి, డి.రవి, సిహెచ్.చౌదరి, సిహెచ్.చంద్రారెడ్డి తదితరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8 లక్షల విలువైన ఖైనీ ప్యాకెట్లు, ఆటో, బైక్, పది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారణ నిమిత్తం మాచవరం, పటమట, టూ టౌన్ పోలీసులకు అప్పగించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**నందిగామరూరల్:** కంచికచర్ల మండలం కీసర ఇన్వెంటా వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కీసర గ్రామానికి చెందిన కలతోటి జోజి టీవీఎస్ మోపెడ్‌పై స్వగ్రామం నుంచి కంచికచర్ల వైపు పొలానికి వెళుతుండగా అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న బైక్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన జోజిని టోల్‌ప్లాజా అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తీసుకువెళ్లారు.



తీవ్రంగా గాయపడిన జోజి

# రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

**నందిగామరూరల్:** మండలంలోని అంబారుపేట, ఐతవరం గ్రామాల మధ్య బుధవారం రాత్రి రెండు ఇసుక ట్రాక్టర్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మునేటి నుంచి ఇసుకను తీసుకువెళుతున్న ట్రాక్టర్‌లను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

# రోడ్లపై పశువులు తిరగకుండా చర్యలు

### జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి

**మచిలీపట్నం-టౌన్:** బందరు పట్టణంలో రోడ్లపై పశువులు తిరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి అన్నారు. పట్టణంలోని వివిధ సమస్యలపై గురువారం మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్‌తో ఎస్పీ త్రిపాఠి చర్చలు జరిపారు. రోడ్లపై పశువులను వదిలితే బందెల దొడ్డిలో పెట్టి జరిమానాలు విధించాలన్నారు. కూడలి ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆటోలను క్రమబద్ధీకరించేందుకు ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేద్దామన్నారు. ఇందుకు పోలీసు, పురపాలక సంఘ అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేద్దామన్నారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ, తమ వంతుగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు.



మునిసిపల్ ఛైర్మన్ బాబా ప్రసాద్‌తో చర్చలు జరుపుతున్న ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి

# What is "Reverse Repo" ?

## BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

**1. The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

**2. Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

**3. 'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

**4. What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

**5. What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

**6. Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

**7. As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

**8. When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

**9. Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

**10. What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

**11. Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

**12. Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

**13. Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (EoIs) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

**14. The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

**15. 86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

**16. The Insolvency and Bankruptcy Code, ( IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

**17. How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

**18. When Asset Quality Review (AQR) exercisewas undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

**19. CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

**20. In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

**21. All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

## BANK PO/ CLERKS EXAM SPECIAL

**22. Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

**23. Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

**24. The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

**25. Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

**26. The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

**Praturi Potayya Sarma**

**ANSWERS**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 7) b | 12) a | 17) a | 22) d |
| | | 8) c | 13) d | 18) b | 23) d |
| 1) d | 4) b | 9) a | 14) b | 19) b | 24) b |
| 2) b | 5) c | 10) a | 15) c | 20) b | 25) c |
| 3) c | 6) d | 11) e | 16) d | 21) b | 26) b |

## ఉద్యోగాలు

### ఎన్‌హెచ్ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 32
**పోస్టులు - ఖాళీలు:** డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
**అర్హత:** పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
**దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** అక్టోబరు 3
**చిరునామా:** NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
**వెబ్‌సైట్:** www.nhidcl.com

### ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 101
**ట్రేడ్స్ వారీ ఖాళీలు:** ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
**అర్హత:** దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
**వయసు:** దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**దరఖాస్తు ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 21
**వెబ్‌సైట్:** www.rcf.indianrailways.gov.in

### చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 10
**క్రీడా విభాగాలు:** ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
**అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
**వయసు:** ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ:** అక్టోబరు 3
**చిరునామా:** Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
**వెబ్‌సైట్:** www.clw.indianrailways.gov.in

# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) డి | 7) ఎ | 13) బి | 20) డి | 27) ఎ | 34) సి |
| 2) సి | 8) బి | 14) సి | 21) బి | 28) సి | 35) సి |
| 3) బి | 9) ఎ | 15) బి | 22) ఎ | 29) బి | 36) డి |
| 4) సి | 10) బి | 16) ఎ | 23) డి | 30) సి | 37) డి |
| 5) బి | 11) ఎ | 17) బి | 24) సి | 31) సి | 38) సి |
| 6) ఎ | 12) సి | 18) డి | 25) సి | 32) డి | 39) ఎ |
| | | 19) సి | 26) ఎ | 33) సి | 40) బి |

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 26
**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13
**అర్హత:** సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 40
**కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న
**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 25
**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంపిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న
**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 16
**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు**
**ఖాళీలు:** 11
**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25
**వెబ్‌సైట్:** www.nalcoindia.com

సినిమాలు

| | |
|---|---|
| నటరాజ్ | : రతీమన్మథులు |
| రేవతి | : గౌతమ్‌నంద |
| మినీ రేవతి | : నిన్నుకోరి |
| వినాయక్ | : జయజానకినాయక |
| సిరికృష్ణ | : లై |
| సిరి వెంకట్ | : ఫిదా |
| వెంకటేశ్వర | : నేనే రాజు నేనే మంత్రి |
| రామ్‌కాంతి | : నక్షత్రం |
| బృందావన్ | : దువ్వాడ జగన్నాధం |
| రామరాజు | : టాయిలెట్ |

ఉపాధి హామీ పథకం కూలీలకు

# త్వరలో అందనున్న వేతనాలు

రెండు నెలలుగా ఎదురు చూపు • కూలీల ఖాతాలకు జమ కానున్న రూ.1.20 కోట్లు

**మచిలీపట్నం-రూరల్:** గత రెండు నెలలుగా కూలి సొమ్ము కోసం ఎదురు చూస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు త్వరలో వేతనాలు అందనున్నాయి. మండలంలో ఉపాధి హామీ పనులు జోరుగా నిర్వహించారు. చెరువుల పూడికతీత, పంటబోదెలు, పంట సంజీవని వంటి పనులతో వేలాది మంది కూలీలకు పనులు కల్పించారు. జిల్లాలో బందరు మండలానికి ఉపాధి హామీ పనుల్లో మొదటి స్థానం దక్కేలా అధికారులు కృషి చేశారు. అయితే రెండు నెలలుగా కూలీలకు వేతనాలు అందలేదు. వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఒత్తిడికి గురయ్యారు.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.411 కోట్లు ఉపాధి హామీ నిధులు విడుదలైనట్లు తెలియడంతో ఊరట చెందుతున్నారు. మండలంలో 2.75 లక్షల పనిదినాలు లక్ష్యంగా ఇస్తే గ్రామాల్లో ఉన్న కరువు పరిస్థితుల కారణంగా అధికారులు దాదాపు 4 లక్షల పనిదినాలు కల్పించారు. ఈ నిధుల విడుదలతో దాదాపు లక్ష పనిదినాలకు గాను కోటి 20 లక్షల వరకు కూలీలకు అందనున్నాయి. ఆయా శాఖల ద్వారా ఈ మొత్తాలు కొద్ది రోజుల్లో కూలీలకు చేరతాయని అధికారులు చెబుతున్నారు. మెటీరియల్ కాంపొండ్ ద్వారా మండలాభివృద్ధికి మరిన్ని నిధులు వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. త్వరగా వేతనాలు అందించి తమను ఆదుకోవాలని కూలీలు కోరుతున్నారు.




ఎస్.ఎన్.గొల్లపాలెంలో చెరువు తవ్వకం పనులు చేస్తున్న కూలీలు (పాత చిత్రం)

## పురసేవ యాప్‌తో సమస్యల పరిష్కారం

- యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న 1,249 మంది
- ఫిర్యాదు అందిన వెంటనే పరిష్కరిస్తున్న అధికారులు

**మచిలీపట్నం-టౌన్:** పట్టణ ప్రజలు పురసేవ యాప్ ద్వారా తమ వార్డులోని సమస్యలను మునిసిపల్ అధికారులకు తెలిపి పరిష్కరించుకుంటున్నారు. మునిసిపల్ కార్యాలయానికి రాకుండా ఇంట్లో ఉండే తమ సమస్యలను సెల్‌ఫోన్ ద్వారా పురసేవ యాప్‌లో ఉంచుతున్నారు. వీధి దీపాలు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్యం తదితర సమస్యలను పురసేవ యాప్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. ఈ యాప్ సీఎం డాష్‌బోర్డుకు లింక్ కావడం వల్ల మునిసిపల్ అధికారులు సత్వరం సమస్యను పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమస్యను పరిష్కరించినట్లు చెబుతున్నారు. పట్టణంలో 1,249 మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈనాటికి 380 ఫిర్యాదులు యాప్ ద్వారా పంపారు. ఈ ఫిర్యాదులు మునిసిపల్ శాఖ డైరెక్టర్ డాష్‌బోర్డులో కనబడతాయి.

- ఈడేపల్లికి చెందిన ఎం.రాంబాబు తమ ప్రాంతంలో వీధి దీపం వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించారు.
- నోబుల్ కళాశాలకు వెళ్లే రోడ్డులో తాగునీరు సరిగా అందడం లేదని, ఈ ప్రాంతంలో రాత్రి 11 గంటలకు నీరు రావడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు, మూడు రోజుల పాటు నీరు అందలేదని భైరెడ్డి మహేష్ ఫిర్యాదు చేయగా, ఆ ప్రాంతానికి ట్యాంకర్ పంపారు.




పురసేవ యాప్

కార్పొరేషన్ల రుణాల మంజూరుకు..

## 29, 30న ఇంటర్వ్యూలు

**మచిలీపట్నం-టౌన్:** బందరు మునిసిపాలిటీ పరిధిలో వివిధ కార్పొరేషన్లకు రుణాల కోసం దరఖాస్తు చేసిన బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల వారికి ఈనెల 29, 30 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 885 మందికి రుణాలు ఇచ్చే లక్ష్యం కాగా 4,889 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 310 రుణాలకు 350 మంది, ఎస్టీ కార్పొరేషన్‌కు 21 రుణాలకు 137 మంది, బీసీ కార్పొరేషన్‌కు 184 రుణాలకు 1,514 మంది, కాపు కార్పొరేషన్‌కు 260 రుణాలకు 1,722 మంది, ముస్లిం మైనారిటీలకు 86 రుణాలకు 1,152 మంది, క్రిస్టియన్ మైనారిటీ 24 రుణాలకు 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారికి రుణాలు ఇచ్చేందుకు స్థానిక అంబేద్కర్ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఎ.జస్వంతరావు తెలిపారు.

## డీఏ బకాయిలు ఇవ్వాలని వినతి

**మచిలీపట్నం-రూరల్:** తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసి పదవి విరమణ చేసిన కె.శ్రీరామచంద్రమూర్తి తనకు రావాల్సిన డీఏ బకాయిలు విడుదల చేయించాలని డీఈవోకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ తనకు డీఏ బకాయిలు చెల్లించే విధంగా తాళ్లపాలె జడ్పీ హైస్కూల్ హెచ్ఎంకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. తనకు ఏ బ్యాంక్‌లో రుణాలు లేవని, పదవి విరమణ చేసి సంవత్సర కాలం అవుతున్నందున ఇంక జాప్యం చేయకుండా వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని కోరారు.

మీ ఇంటికి - మీ భూమితో..

## రైతు సమస్యల పరిష్కారం

**మచిలీపట్నం-రూరల్:** మీ ఇంటికి - మీ భూమి ద్వారా రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్‌వో బొర్రా అనురాధ అన్నారు. మండల పరిధిలోని పొట్లపాలెం, గోపువానిపాలెంలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. భూ సమస్యల వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు, ఎరువులపై సబ్సిడీ తదితరాలు రైతులు పొందలేకపోతున్నారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశంతో రైతులు లబ్ధిపొందవచ్చునన్నారు. పొలం విస్తీర్ణం, అడంగల్, వారసత్వపు హక్కులు తదితర సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు. పొట్లపాలెంలో 7, గోపువానిపాలెంలో 12 అర్జీలను రెవెన్యూ అధికారులు రైతుల నుంచి స్వీకరించారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**మచిలీపట్నం-టౌన్:** యువత స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని బందరు ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజరు టి.రాధాకృష్ణ అన్నారు.

స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నిరుద్యోగ యువతకు వ్యాపార రంగంలో మెళకువలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాధాకృష్ణ మాట్లాడుతూ, శిక్షణ పొందిన యువతీ యువకులు ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ, శిక్షణ పొందిన అభ్యర్థులకు బ్యాంకర్లు రుణాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫ్యాకల్టీ అంబటి రాజేంద్ర, పి.ఏసురత్నం, వి.కిషోర్‌వర్మ, ప్రసాదరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



35వ వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న చైర్మన్ బాబాప్రసాద్

## పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**మచిలీపట్నం-టౌన్:** వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ సూచించారు. గురువారం 35వ వార్డులో పారిశుద్య పనులను ఆయన పరిశీలించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ హయాంలో ఒక్కో ఇంటికి రెండున్నర లక్షల సబ్సిడీ ఇస్తున్నామని, లబ్ధిదారులు సత్వరం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. పుర ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక శుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల రమేష్, మోటమర్రి రామాంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలసాయిలో కమ్యూనికేషన్ వర్క్‌షాపు

**మచిలీపట్నం-రూరల్:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో స్థానిక బాలసాయి డిగ్రీ కాలేజీలో గురువారం కమ్యూనికేషన్ వర్క్‌షాపు నిర్వహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ దశరథమిశాల్ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ వర్క్‌షాపు ద్వారా మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించటానికి నైపుణ్యం పెంపొందించుకోగలుగుతారన్నారు. హెచ్ఆర్, గ్రూప్ డిస్కషన్స్, ఇంగ్లీషు భాష, భావ వ్యక్తీకరణ తదితర అంశాలపై మెళకువలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీశుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ గణపతి ప్రతిమల పంపిణీ

**మచిలీపట్నం-రూరల్:** నాగార్జున స్కూల్ ఆధ్వర్యంలో సీడ్ (విత్తనాల) గణపతి ప్రతిమలను తయారు చేసి గురువారం పంపిణీ చేశారు. స్కూల్ గ్రీన్ క్లబ్ విద్యార్థులు వినూత్నంగా సీడ్ గణపతి ప్రతిమలను తయారు చేశారు. ఈ ప్రతిమలను కుండీల్లో, చెట్ల మొదట్లో ఉంచి నీళ్లు పోస్తే ఔషధ గుణాలు కల మొక్కలు మొలుస్తాయని సంస్థ అధినేత వి.సుందరరామ్ తెలిపారు. విద్యార్థులు రెండు వందల ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి నాయకురాలు ఎం.లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలకు విద్యార్థులు స్ఫూర్తినివ్వాలి

**మచిలీపట్నం-రూరల్:** జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదు ఇవ్వాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విద్యార్థులే స్ఫూర్తిగా నిలవాలని విజయకృష్ణా జన జాగృతి సంస్థ అధ్యక్షుడు సికినం కాళిదాసు అన్నారు. స్థానిక కెకెఆర్ గౌతమ్, ఫ్లోరా పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు గురువారం సంతకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పింగళి జీవిత చరిత్రను విద్యార్థులకు తెలిపారు. పింగళికి భారతరత్న ఇవ్వాలని 1,500 మంది విద్యార్థులు సంతకాలు చేశారు. కెకెఆర్ గౌతమ్ ప్రిన్సిపాల్ ఎం.సింహాచలంనాయుడు, ఫ్లోరా స్కూల్ ప్రిన్సిపాల్ ఐ.వి.వి.ఎన్.కుమార్, ఆదినారాయణ, అమర్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌లో మార్పుల నమోదుకు అవకాశం

**మచిలీపట్నం-రూరల్:** ఆధార్ కార్డుల్లో పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకు తపాల కార్యాలయంలో అవకాశం కలదని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ సిహెచ్.సూర్యనారాయణ గురువారం తెలిపారు. ఆధార్ కార్డు బ్లాక్ అండ్ వైట్ ప్రింట్లకు గాను 10 నుంచి 20 రూపాయల వరకు రుసుము వసూలుకు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు.

# దినఫలాలు

ఆగస్టు 25 శుక్రవారం

## అదృష్టసంఖ్యలు: 6, 7

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియత ముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

**మిథునరాశి: (మే21-జూన్21):** ప్రేమాను బంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలి గిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసర మైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్టు23):** సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23):** షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పను లను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరి స్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించు కుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొం టారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,స మావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయా ణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలి గిస్తాయి.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్ర మాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## బ్రాయిలర్ ధరలు

**అమరావతి (రూ.లలో)**

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 91, 99, 110 |
| చికెన్ విత్ స్కిన్ | 176 |
| చికెన్ స్కిన్‌లెస్ | 186 |

## బ్రాయిలర్ ధరలు

**వెన్‌కాబ్ (రూ.లలో)**

| | |
|---|---|
| ఫారం ధర | 84 |
| రిటైల్ ధర | 99 |
| చికెన్ విత్ స్కిన్ | 139 |
| చికెన్ స్కిన్‌లెస్ | 163 |

## బులియన్

| | |
|---|---|
| బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం | రూ.3,01,000 |
| 22 క్యారెట్లు (10 గ్రా) | రూ.27,800 |
| వెండి (కిలో) | రూ40,200 |
| వెండి (10 గ్రా) | రూ.402 |

## ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ ఫెయిర్

గుడివాడ (రాజేంద్రనగర్) : వికెఆర్, వినవి అండ్ ఎజికె ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబరు 1, 2 తేదీల్లో జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి దాసరధి గురువారం తెలిపారు. ఈ జాబ్‌ఫెయిర్‌లో 8 ఐటీ కంపెనీలు, 4 నాన్ ఐటీ కంపెనీలు నియామకాలు చేపడతాయన్నారు. 2015, 2016, 2017 సంవత్సరాల్లో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ పూర్తిచేసిన విద్యార్థులు ఈ జాబ్‌ఫెయిర్‌లో పాల్గొనడానికి అర్హులని, ఈ నెల 25వ తేదీ నుంచి ఆసక్తిగల విద్యార్థులు ఎంట్రీపాం పూర్తిచేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుల నుంచి ప్రముఖ కంపెనీల హెచ్‌ఆర్‌లు రాత పరీక్ష, బృంద చర్చ, ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. ఆసక్తిగలవారు జాబ్‌ఫెయిర్ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ కోరారు. మరిన్ని వివరాలకు 9652022188, 9703322747 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం 27న

**పెనుగంచిప్రోలు:** ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడలోని యనమదలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి ప్రభాకర్, కార్యదర్శి పచ్చల సునీల్‌కుమార్ తెలిపారు. గురువారం పెనుగంచిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2003 తరువాత ఉద్యోగంలో చేరిన వారికి పాత పించను విధానాన్ని అమలు చేయాలన్నారు. పీఆర్‌టీయూ నాయకులు, కార్యకర్తలు, సకాలంలో సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని ప్రభాకర్, సునీల్‌కుమార్‌లు కోరారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుంచు శ్రీనివాసరావు, ఆవుల రాంబాబు, జిల్లా కౌన్సిలర్లు శనగవరపు వెంకటేశ్వరరావు, షేక్ నజీర్, నాయకులు నక్కా బాబూరావు, షేక్ జాఫర్, శివకుమార్, సైదులు, బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఏకపాత్రాభినయ పోటీలు 27 నుంచి

**మచిలీపట్నం-టౌన్ :** మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సువర్ణ కల్యాణ మండపంలో ఆదివారం నుంచి రెండు రోజుల పాటు జిల్లా స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించనున్నట్లు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రవణం లక్ష్మీపతి తెలిపారు. ఆదివారం సాయంత్రం న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రారంభిస్తారన్నారు. ఈ ప్రారంభోత్సవ సభలో నాయకులు

## కరాటేలో ఉషోదయ విద్యార్థికి వెండి పతకం

**పామర్రు :** జుజువరం ఉషోదయ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎండి . రిహాన్‌కు కరాటేలో వెండి పతకం లభించింది. మంగళగిరిలో ఇటీవల జరిగిన స్టేట్ కరాటే చాంపియన్‌షిప్ 13 ఏళ్ల లోపు విభాగం వ్యక్తిగత కటాలో ఈ పతకం లభించింది. ప్రిన్సిపాల్ ఎండి రఫీ, కోచ్ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వెండిపతకం సాధించిన రిహాన్

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు లావణ్య ఎంపిక

**అవనిగడ్డ :** స్థానిక ఎస్‌వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని చింతా లావణ్య రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ నెల 22వ తేదీ విజయవాడ సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో కృష్ణాజిల్లా అండర్ -16 సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్‌లో లావణ్య విజయం సాధించినట్లు చెప్పారు. ఒంగోలులో సెప్టెంబర్ 1 నుంచి జరుగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో లావణ్య పాల్గొంటుందని చెప్పారు. ఈ సందర్భంగా లావణ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.నాగేశ్వరరావు, పీడీ గాజుల శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు అభినందించారు.



## తిరుపతమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ నాగేశ్వరరావు

**పెనుగంచిప్రోలు:** ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు గురువారం తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం నాగేశ్వరరావుకు ఏఈవో మేడా గోపాలరావు, అమ్మవారి ప్రసాదాలను, స్వామివారి శేష వస్త్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ముక్కా సత్యనారాయణ, షేక్ దస్తగిరి, ఆలయ ధర్మకర్తలమండలి సభ్యులు బొల్లం లింగయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావుకు అమ్మవారి ప్రసాదాలు, శేష వస్త్రాన్ని బహుకరిస్తున్న ఆలయ ఏఈవో గోపాలరావు

# దినఫలాలు

ఆగస్టు 26 శనివారం

## అదృష్టసంఖ్యలు: 5, 7

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకుం టారు. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలకు అనుకూలం. క్లెయిములు మంజూరవుతాయి. యోగ ధ్యానాలపై దృష్టి పెడతారు.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొను గోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరం.

**మిథునరాశి: (మే21-జూన్21):** వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బదిలీలు, సీట్ల మార్పిడి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. హోటల్, క్యాటరింగ్, ఔషధ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** విద్యా రులు లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియత ముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరి స్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

**సింహరాశి: (జూలై24-ఆగస్టు23):** వాయి దాపడుతున్న ఆర్థిక వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇల్లు మార్పు, స్థలసేకరణకు నిధులు సర్దుబాటవుతాయి. గృహరుణాలు మంజూరుకు, వాయిదాల చెల్లింపులకు అనుకూలం.

**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23):** కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. సోదరీసో దరుల విషయాలు, ప్రయాణాలు, చర్చలకు అను కూలం. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. మొండి బకాయిలు వసూలవుతాయి. గతంలో మీరు చేసిన కృషికి ఫలితం అందుకుంటారు. ఫొటోగ్రఫీ, గ్రానైట్, మత్స్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన వ్యవహా రాల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. యూని యన్లు, సహకార సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** పూర్వానుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తిపరమైన చర్చలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రు లతో వేడుకల్లో పాల్గొంటారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు విస్తరి స్తాయి. బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవు తాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవు తాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# తుది దశకు

- ఇప్పటికే 2.11 లక్షల హెక్టార్లలో నాట్లు పూర్తి
- సెప్టెంబరు మొదటి వారానికి మొత్తంగా పూర్తి

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ప్రతి ఏడాది అక్టోబరు నెల వరకు సాగే సార్వా నాట్లు ఆగస్టు చివరి నాటికే తుది దశకు చేరుతున్నాయి. సెప్టెంబరు మొదటి వా రానికి మొత్తంగా పూర్తవుతాయనే అంచనాలో వ్యవసాయ శాఖ అధికారులున్నారు. సకాలంలో పట్టిసీమ నీరు డెల్టాకు విడుదల కావడం, వరుణుడు కరుణించడంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ గత ఏడాది కంటే మెరుగ్గా ముం దుకు సాగుతోంది. ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జిల్లాలో 3.30 లక్షల హెక్టార్లు కాగా గత ఖరీఫ్‌లో మూడు లక్షల హెక్టార్లలోనే పంటలు సాగయ్యాయి. జూన్ నుంచి అక్టోబర్ వరకు ఖరీఫ్ సీజన్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన అక్టోబరు వరకు సాగైన పంట విస్తీర్ణం 3 లక్షల హెక్టార్లు కాగా ఈ ఏడాది ఆగస్టు నాటికే మూడు లక్షల హెక్టార్లు పూర్తి కావడం గమనార్హం. సాగునీటి సమస్యలు, వర్షాభా వ పరిస్థితులతో గత ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రతికూల పరిస్థితులకు గురయిన విషయం తెలిసిందే. అంతకు ముందు సంవత్సరం ఇదే పరిస్థితి కొనసాగింది. ఈ నేపథ్యంలో పట్టిసీమ నుంచి గోదావరి నీరు విడుదల కావడంతో గత ఏడాది కొంతమేర ఈ ఏడాది పూర్తి స్థాయిలో ఖరీఫ్ సాగు సకాలంలో పూర్తి కావడానికి ఉపక రించాయి.

## 2.11 లక్షల హెక్టార్లలో నాట్లు పూర్తి

జిల్లాలో ఇప్పటి వరకు 2.11 లక్షల హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయి. ఖరీఫ్‌లో భాగంగా సార్వా వరి సాధారణ సాగు విస్తీర్ణం 2.35 లక్షల హెక్టార్లు కాగా గత రెండేళ్ళగా వరుసగా 2.10 లక్షల హెక్టార్లు, 2.16 లక్షల హెక్టార్లలో మాత్రమే నాట్లు పడ్డాయి. అదీ అక్టోబరు నెలాఖరు వరకు ఆలస్యంగా చేసిన సాగును కలుపుకుని ఈ లెక్కలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది జిల్లాలో అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. 2.11 లక్షల హెక్టార్లలో నాట్లు పూర్తి కావడం ఇందుకు నిదర్శనం. మిగిలిన విస్తీర్ణంలో సెప్టెంబర్ మొదటి వారం నాటికి నాట్లు పూర్తయ్యే అవ కాశం ఉంది. ఆయకట్టు చివరి భూముల్లో ఇప్పుడే నాట్లు ఊపందుకున్నాయి.

దివిసీమలోని అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాలతో పాటు మచిలీపట్నం, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో నాట్లు ముమ్మరం అయ్యాయి. నిన్న మొన్నటి వరకు ఆయా మండలాలకు పూర్తి స్థాయిలో నీటి సరఫరా జరగక పోవడంతో నాట్లు ఆలస్యం అయ్యాయి. దీంతో నారొచ్చినా నీరు లేక పోవడంతో అన్నదాతలు అవస్థలకు గుర య్యారు. ప్రస్తుతం పట్టిసీమ నీరు పంట కాలువలకు పుష్కలంగా సరఫరా కావడంతో చివరి భూముల్లోను నాట్లు ఊపం దుకున్నాయి. ఇంకో పదిహేను వేల హెక్టార్ల వరకు నాట్లు పడే అవకాశం ఉంది. ఫలితంగా ఈ ఏడాది 2.26 లక్షల హెక్టార్లలో సార్వా పంట సాగుకు ఆస్కారం కనిపిస్తోంది. సార్వా సాధారణ సాగు విస్తీర్ణం 2.35 లక్షల హెక్టార్లు కాగా పెనమలూరు, కంకిపాడు, గుడివాడ మం డలాల్లో పట్టణీకరణ పెరగడంతో పాటు కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి తదితర మండలాల్లో ఆక్వా సాగు విస్తరించడంతో సార్వాసాగు తగ్గనుంది.

## అటు పట్టిసీమ.. ఇటు వర్షాలు...

ఈ ఏడాది ఖరీఫ్‌ను అటు పట్టిసీమ నీరు ఇటు వర్షాలు ఆదుకున్నాయి. జూన్‌లోనే పట్టిసీమ నీరు విడుదల కాగా ప్రస్తుత సీజన్‌లో పలుమార్లు కురిసిన వర్షాలు సాగు పూర్తి కావడానికి ఉపకరించాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి చుక్క నీరు విడుదల కాకపోయినప్పటికీ కేవలం పట్టిసీమ నీటితోనే సార్వా గట్టెక్కే పరిస్థితి కనిపిస్తోంది. ఆల్మట్టి నీరంతా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలే వినియోగించుకుంటున్నాయి. దీంతో రిజర్వాయర్ల నుంచి నీటి బొట్టు డెల్టాకు విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. ఒకవేళ ఆయా రాష్ట్రాల కరువు తీరాక సెప్టెంబర్ మాసాంతానికి గాని మనకు సాగర్‌నీరు సరఫరా అయ్యే పరిస్థితి లేదు.

పట్టిసీమ నీరు రావడంతో డెల్టా బతికి బట్టకడుతోంది. ఖరీఫ్ సీజన్‌కు కృష్ణాతో పాటు గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుకుని 145 టిఎంసీల సాగునీరు కావాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు పట్టిసీమ నుంచే 47 టిఎంసీల నీరు విడుదలయింది. నవంబరు వరకు ఈ ప్రాజెక్టు నీరు డెల్టాకు విడుదల కానుంది.

పట్టిసీమతో పాటు మరోపక్క వర్షాలు ఖరీఫ్‌కు ఉపయోగపడుతూనే ఉన్నాయి. జూన్‌లో 98 మి.మీ సగటు వర్షపాతం జిల్లాలో నమోదు కావాల్సి ఉండగా 167 మి.మీ వర్షపాతం నమో దయింది. జులైలో 211 మి.మీకి గాను 206 మి.మీ నమో దుకాగా, ఈ నెలలో 213 మి.మీ సగటు వర్షపాతానికి గాను ఇప్పటి వరకు 115 మి.మీ వర్షపాతమే నమోదయింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ఆవర్తనంతో మూడు రోజుల పాటు కోస్తా జిల్లాలకు వర్షసూచన ఉన్నట్టు వాతావరణశాఖ సూచిస్తోంది. ఆ రీతిలో వర్షాలు కురిస్తే లోటు పూడే అవకాశం ఉంది.

**ఖరీఫ్ పంటల సాగు ఇలా... (హెక్టార్లలో)**

| పంట | విస్తీర్ణం | 2016లో | ప్రస్తుతం |
|---|---|---|---|
| ఖరీఫ్ | 3.30లక్షలు | 3.01లక్షలు | 2.99లక్షలు |
| వరి | 3.35లక్షలు | 2.15లక్షలు | 2.11లక్షలు |
| పత్తి | 53,897 | 37,312 | 47000 |

**వర్షపాతం ఇలా (మి.మీ)....**

| నెల | సాధారణం | నమోదు |
|---|---|---|
| జూన్ | 98 | 167 |
| జులై | 211 | 206 |
| ఆగస్టు | 213 | 115 (24.8.17నాటికి) |

# తెల్లజిల్లేడు, పసుపుకొమ్ములతో గణనాథుడు



**నూజివీడు టౌన్:** కాలుష్యరహిత గణపతి నవరాత్రుల నిర్వహణే లక్ష్యంగా నూజివీడు యువత వినూత్నంగా తెల్లజిల్లేడు, పసుపుకొమ్ములతో గణనాథుడిని తయారు చేశారు. నూజివీడు రామిశెట్టి మురళి యూత్ ఆధ్వర్యంలో వాసాల దుర్గాప్రసాద్ నేతృత్వంలో స్థానిక మునలిరామమందిరం సెంటర్లో ఈ గణనాథుడిని తయారు చేశారు. గణేష్ నవరాత్రుల 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాలుష్యానికి దూరంగా ఈ సంవత్సరం గణేష్ నవరాత్రులను జరపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, పది రోజులుగా విగ్రహ తయారీ జరుపుతుండగా ఇందుకు రూ.50వేల వరకు ఖర్చుఅయినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

## మైదా పిండితో ప్రతిమ

**మచిలీపట్నం-టౌన్ :** బందరు కళాకారిణి గోళ్ళ ఝాన్సీ గత 19 ఏళ్లగా ప్రతియేటా ఒక వినూత్న రీతిలో వినాయక ప్రతిమలు చేస్తూ తన సృజనాత్మకతను చాటి చెప్పుకుంటోంది. ఈ ఏడాది మైదా పిండితో అందమైన వినాయక ప్రతిమను చేశారు. స్థానిక సంతోష్‌హోటల్ పక్కనే నివసిస్తున్న ఝాన్సీ బాల్యం నుంచి చిత్రలేఖనంలో దిట్ట. అపురూపమైన చిత్రాలు గీసి రాష్ట్ర స్థాయిలో బహుమతులు పొందిన ఈమె వినాయకుని భక్తురాలు. 1998 నుంచి వినాయకుని బొమ్మలు తయారు చేస్తున్నారు. 1998లో స్టీలు సామాగ్రితో, 1999లో కొబ్బరి చిప్పలతో, 2000లో కూరగాయలతో, 2001లో సబ్బులతో, 2002లో ఆట వస్తువులతో.. ఇలా ప్రతి ఏడాది ఒక్కో వస్తువుతో వినాయకుణ్ణి తయారు చేస్తున్నారు.



**వినాయకునిపై భక్తితోనే**

వినాయకునిపై ఉన్న భక్తితో ప్రతి యేటా ఒక కొత్త ఆలోచనతో వినాయకుని ప్రతిమలు చేస్తున్నాను. ప్రజలు, కళాకారులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లనే గణపతిబొమ్మలు చేయగలుగుతున్నాను. ఇటీవల కొందరు యువతులకు ఈ కళలో మెళకువలు నేర్పుతున్నాను. విగ్రహం తయారు చేయడానికి ముందుగా ప్రణాళిక రూపొందించుకోవాలి. గణేశుని ఆకృతిపై అవగాహన ఉంటే బొమ్మ చక్కగా తయార వుతుంది.



గోళ్ళ ఝాన్సీ

# అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

**నందిగామ:** నందిగామ రామలింగేశ్వర నగర్‌లోని సాయి అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయంలోని అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని కేరళ సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్దయెత్తున హాజరై పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి శరణఘోషతో ఆ ప్రాంతం మార్మోగింది. సాయిబాబాను గురువారం పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు


జగ్గయ్యపేటలోని అక్షరభారతి స్కూల్‌లో మట్టి ప్రతిమలతో చిన్నారులు


నందిగామ మండలం పల్లగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన


వినాయక వేషధారణలో బందరు రామానాయుడుపేటకు చెందిన మణికుమార్ బహదూర్

# మట్టి గణపతిని పూజిద్దాం

## పర్యావరణాన్ని కాపాడుదాం

వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలని పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడి భావి తరాలకు మెరుగైన జీవితాలను అందించాలని పలువురు ఉపాధ్యాయులు, సామాజికవేత్తలు పిలుపునిస్తున్నారు.


గుడివాడ మాంటిస్సోరి పాఠశాలలో కూరగాయల కార్వింగ్ గణనాథుడు


నందిగామలో శివలింగాకారంలో మట్టి ప్రతిమలు


గుడివాడ శ్రీసాయి షైనింగ్ స్టార్ స్కూలులో వినాయక ప్రతిమలు చేస్తున్న చిన్నారులు




మోపిదేవి, నందిగామల్లో పూజా సామగ్రిని విక్రయిస్తున్న వ్యాపారులు

## జాతీయ జెండా రంగులతో గణేశుడు




(నూజివీడు టౌన్): పర్యావరణ అనుకూల గణపతి నవరాత్రులను నిర్వహించే ఉద్దేశంతో నూజివీడు త్రివిధ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి గణనాథులను తయారుచేసి మన జాతీయ జెండా రంగులు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్‌తోనూ, ఇతర ప్రమాదకరమైన రసాయనాల రంగులతో తయారయ్యే విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

## సినిమాలు

| | |
|---|---|
| నటరాజ్ | : రతీమన్మధులు |
| రేవతి | : గౌతమ్‌నంద |
| మినీ రేవతి | : నిన్నుకోరి |
| వినాయక్ | : జయజానకినాయక |
| సిరికృష్ణ | : లై |
| సిరి వెంకట్ | : ఫిదా |
| వెంకటేశ్వర | : నేనే రాజు నేనే మంత్రి |
| రామ్‌శాంతి | : నక్షత్రం |
| బృందావన్ | : దువ్వాడ జగన్నాధం |
| రామరాజు | : టాయిలెట్ |

ఉపాధి హామీ పథకం కూలీలకు

# త్వరలో అందనున్న వేతనాలు

**రెండు నెలలుగా ఎదురు చూపు • కూలీల ఖాతాలకు జమ కానున్న రూ.1.20 కోట్లు**

**మచిలీపట్నం-రూరల్:** గత రెండు నెలలుగా కూలి సొమ్ము కోసం ఎదురు చూస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు త్వరలో వేతనాలు అందనున్నాయి. మండలంలో ఉపాధి హామీ పనులు జోరుగా నిర్వహించారు. చెరువుల పూడికతీత, పంటబోదెలు, పంట సంజీవని వంటి పనులతో వేలాది మంది కూలీలకు పనులు కల్పించారు. జిల్లాలో బందరు మండలానికి ఉపాధి హామీ పనుల్లో మొదటి స్థానం దక్కేలా అధికారులు కృషి చేశారు. అయితే రెండు నెలలుగా కూలీలకు వేతనాలు అందలేదు. వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఒత్తిడికి గురయ్యారు.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.411 కోట్లు ఉపాధి హామీ నిధులు విడుదలైనట్లు తెలియడంతో ఊరట చెందుతున్నారు. మండలంలో 2.75 లక్షల పనిదినాలు లక్ష్యంగా ఇస్తే గ్రామాల్లో ఉన్న కరువు పరిస్థితుల కారణంగా అధికారులు దాదాపు 4 లక్షల పనిదినాలు కల్పించారు. ఈ నిధుల విడుదలతో దాదాపు లక్ష పనిదినాలకు గాను కోటి 20 లక్షల వరకు కూలీలకు అందనున్నాయి. ఆయా శాఖల ద్వారా ఈ మొత్తాలు కొద్ది రోజుల్లో కూలీలకు చేరతాయని అధికారులు చెబుతున్నారు. మెటీరియల్ కాంపోండ్ ద్వారా మండలాభివృద్ధికి మరిన్ని నిధులు వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. త్వరగా వేతనాలు అందించి తమను ఆదుకోవాలని కూలీలు కోరుతున్నారు.



ఎస్.ఎన్.గొల్లపాలెంలో చెరువు తవ్వకం పనులు చేస్తున్న కూలీలు (పాత చిత్రం)



35వ వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న చైర్మన్ బాబాప్రసాద్

## పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**మచిలీపట్నం-టౌన్:** వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ సూచించారు. గురువారం 35వ వార్డులో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ హయాంలో ఒక్కో ఇంటికి రెండున్నర లక్షల సబ్సిడీ ఇస్తున్నామని, లబ్ధిదారులు సత్వరం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. పురప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక శుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల రమేష్, మోటమర్రి రామాంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలసాయిలో కమ్యూనికేషన్ వర్క్‌షాపు

**మచిలీపట్నం-రూరల్:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో స్థానిక బాలసాయి డిగ్రీ కాలేజీలో గురువారం కమ్యూనికేషన్ వర్క్‌షాపు నిర్వహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ దశరథమిశాల్ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ వర్క్‌షాపు ద్వారా మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించటానికి నైపుణ్యం పెంపొందించుకోగలుగుతారన్నారు. హెచ్ఆర్, గ్రూప్ డిస్కషన్స్, ఇంగ్లీషు భాష, భావ వ్యక్తీకరణ తదితర అంశాలపై మెళకువలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీశుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ గణపతి ప్రతిమల పంపిణీ

**మచిలీపట్నం-రూరల్:** నాగార్జున స్కూల్ ఆధ్వర్యంలో సీడ్ (విత్తనాల) గణపతి ప్రతిమలను తయారు చేసి గురువారం పంపిణీ చేశారు. స్కూల్ గ్రీన్ క్లబ్ విద్యార్థులు వినూత్నంగా సీడ్ గణపతి ప్రతిమలను తయారు చేశారు. ఈ ప్రతిమలను కుండీల్లో, చెట్ల మొదట్లో ఉంచి నీళ్లు పోస్తే ఔషధ గుణాలు కల మొక్కలు మొలుస్తాయని సంస్థ అధినేత వి.సుందరరామ్ తెలిపారు. విద్యార్థులు రెండు వందల ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి నాయకురాలు ఎం.లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలకు విద్యార్థులు స్ఫూర్తినివ్వాలి

**మచిలీపట్నం-రూరల్:** జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదు ఇవ్వాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విద్యార్థులే స్ఫూర్తిగా నిలవాలని విజయకృష్ణా జన జాగృతి సంస్థ అధ్యక్షుడు సికినం కాళిదాసు అన్నారు. స్థానిక కెకెఆర్ గౌతమ్, ఫ్లోరా పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు గురువారం సంతకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పింగళి జీవిత చరిత్రను విద్యార్థులకు తెలిపారు. పింగళికి భారతరత్న ఇవ్వాలని 1,500 మంది విద్యార్థులు సంతకాలు చేశారు. కెకెఆర్ గౌతమ్ ప్రిన్సిపాల్ ఎం.సింహాచలంనాయుడు, ఫ్లోరా స్కూల్ ప్రిన్సిపాల్ ఐ.వి.వి.ఎన్.కుమార్, ఆదినారాయణ, అమర్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌లో మార్పుల నమోదుకు అవకాశం

**మచిలీపట్నం-రూరల్:** ఆధార్ కార్డులో పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకు తపాల కార్యాలయంలో అవకాశం కలదని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ సిహెచ్.సూర్యనారాయణ గురువారం తెలిపారు. ఆధార్ కార్డు బ్లాక్ అండ్ వైట్ ప్రింట్లకు గాను 10 నుంచి 20 రూపాయల వరకు రుసుము వసూలుకు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు.


## పురసేవ యాప్‌తో సమస్యల పరిష్కారం

- **యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న 1,249 మంది**
- **ఫిర్యాదు అందిన వెంటనే పరిష్కరిస్తున్న అధికారులు**

**మచిలీపట్నం-టౌన్:** పట్టణ ప్రజలు పురసేవ యాప్ ద్వారా తమ వార్డులోని సమస్యలను మునిసిపల్ అధికారులకు తెలిపి పరిష్కరించుకుంటున్నారు. మునిసిపల్ కార్యాలయానికి రాకుండా ఇంట్లో ఉండే తమ సమస్యలను సెల్‌ఫోన్ ద్వారా పురసేవ యాప్‌లో ఉంచుతున్నారు. వీధి దీపాలు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం తదితర సమస్యలను పురసేవ యాప్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. ఈ యాప్ సీఎం డాష్‌బోర్డుకు లింక్ కావడం వల్ల మునిసిపల్ అధికారులు సత్వరం సమస్యను పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమస్యను పరిష్కరించినట్లు చెబుతున్నారు. పట్టణంలో 1,249 మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈనాటికి 380 ఫిర్యాదులు యాప్ ద్వారా పంపారు. ఈ ఫిర్యాదులు మునిసిపల్ శాఖ డైరెక్టర్ డాష్‌బోర్డులో కనబడతాయి.

● ఈడేపల్లికి చెందిన ఎం.రాంబాబు తమ ప్రాంతంలో వీధి దీపం వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించారు.

●నోబుల్ కళాశాలకు వెళ్లే రోడ్డులో తాగునీరు సరిగా అందడం లేదని, ఈ ప్రాంతంలో రాత్రి 11 గంటలకు నీరు రావడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు, మూడు రోజుల పాటు నీరు అందలేదని బైరెడ్డి మహేష్ ఫిర్యాదు చేయగా, ఆ ప్రాంతానికి ట్యాంకర్ పంపారు.




పురసేవ యాప్

**కార్పొరేషన్ల రుణాల మంజూరుకు..**

## 29, 30న ఇంటర్వ్యూలు

**మచిలీపట్నం-టౌన్:** బందరు మునిసిపాలిటీ పరిధిలో వివిధ కార్పొరేషన్లకు రుణాల కోసం దరఖాస్తు చేసిన బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల వారికి ఈనెల 29, 30 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 885 మందికి రుణాలు ఇచ్చే లక్ష్యం కాగా 4,889 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 310 రుణాలకు 350 మంది, ఎస్టీ కార్పొరేషన్‌కు 21 రుణాలకు 137 మంది, బీసీ కార్పొరేషన్‌కు 184 రుణాలకు 1,514 మంది, కాపు కార్పొరేషన్‌కు 260 రుణాలకు 1,722 మంది, ముస్లిం మైనారిటీలకు 86 రుణాలకు 1,152 మంది, క్రిస్టియన్ మైనారిటీ 24 రుణాలకు 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారికి రుణాలు ఇచ్చేందుకు స్థానిక అంబేద్కర్ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మునిసిపల్ కమిషనర్ ఎ.జస్వంతరావు తెలిపారు.

## డీఏ బకాయిలు ఇవ్వాలని వినతి

**మచిలీపట్నం-రూరల్:** తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసి పదవి విరమణ చేసిన కె.శ్రీరామచంద్రమూర్తి తనకు రావాల్సిన డీఏ బకాయిలు విడుదల చేయించాలని డీఈవోకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ తనకు డీఏ బకాయిలు చెల్లించే విధంగా తాళ్లపాలెం జడ్పీ హైస్కూల్ హెచ్ఎంకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. తనకు ఏ బ్యాంక్‌లో రుణాలు లేవని, పదవి విరమణ చేసి సంవత్సర కాలం అవుతున్నందున ఇంక జాప్యం చేయకుండా వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని కోరారు.

**మీ ఇంటికి - మీ భూమితో..**

## రైతు సమస్యల పరిష్కారం

**మచిలీపట్నం-రూరల్:** మీ ఇంటికి - మీ భూమి ద్వారా రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్‌డీ బొర్రా అనురాధ అన్నారు. మండల పరిధిలోని పొట్లపాలెం, గోపువానిపాలెంలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. భూ సమస్యల వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు, ఎరువులపై సబ్సిడీ తదితరాలు రైతులు పొందలేకపోతున్నారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశంతో రైతులు లబ్ధిపొందవచ్చునన్నారు. పొలం విస్తీర్ణం, అడంగల్, వారసత్వపు హక్కులు తదితర సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు. పొట్లపాలెంలో 7, గోపువానిపాలెంలో 12 అర్జీలను రెవెన్యూ అధికారులు రైతుల నుంచి స్వీకరించారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**మచిలీపట్నం-టౌన్:** యువత స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని బందరు ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజరు టి.రాధాకృష్ణ అన్నారు.

స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నిరుద్యోగ యువతకు వ్యాపార రంగంలో మెళకువలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాధాకృష్ణ మాట్లాడుతూ, శిక్షణ పొందిన యువతీ యువకులు ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ, శిక్షణ పొందిన అభ్యర్థులకు బ్యాంకర్లు రుణాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫ్యాకల్టీ అంబటి రాజేంద్ర, పి.ఏసురత్నం, వి.కిషోర్‌వర్మ, ప్రసాదరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్‌పై దాడులను సహించం

**మచిలీపట్నం-రూరల్:** రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్స్‌పై దాడులను సహించబోమని, ఇటీవల కర్నూలులో ప్రైవేట్ స్కూల్స్‌పై దాడుల జరిపిన వారిని శిక్షించాలని ఆర్టీవో సాయిబాబుకు గురువారం ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షుడు సుంద రరామయ్య, చంద్రశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రైవేట్ స్కూల్స్‌పై దాడులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ మచిలీపట్నం డివిజన్ అధ్య క్షులు జి.ఎ.భాను, నాగప్రవీణ్, గౌరి, వేణు తదితరులు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతీదేవి

# విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించాలి

### గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతీదేవి

**మచిలీపట్నం-టౌన్:** పాఠశాలల్లో గ్రంథాలయాలను సద్వినియోగపరుస్తూ విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతీదేవి అన్నారు. స్థానిక హిందూ కళాశాల ఆడిటోరియంలో గురువారం జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు బాల్యం నుంచి టీవీలు, సెల్‌ఫోన్‌లకు అల వాటు పడటం వల్ల పుస్తక పఠనం తగ్గి పోతోందన్నారు. పాఠశాలల్లో గ్రంథాలయ పిరియడ్‌లో విధిగా విద్యార్థులతో గ్రంథ పఠనం చేయించాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లోని జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖలకు విద్యార్థులను పంపించే అలవాటు చేయించాలన్నారు. ఈ సమావేశంలో సీఈ బోర్డు సెక్రటరీ లలితా మోహన్, బందరు డీవైఈవో గిరికుమారి, గుడివాడ డీవైఈవో కమలకుమారి, సుబ్ర హ్మణ్యం తదితరులు మాట్లాడారు.

## టాలీలో ఉచిత శిక్షణ

**మచిలీపట్నం-టౌన్:** పట్టణ పేదరిక నిర్మూలన (మెప్మా) సహకారంతో డ్రెడ్-ఐటి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అకౌంటింగ్, ఫైనాన్స్, బీపీవో, టాలీ కోర్సుల్లో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తామని నిర్వాహకులు కంతేటి శివరావు తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు వెనుక ఆంజనేయస్వామి వారి ఆలయం ఎదురుగా ఉన్న ఐశ్వర్య కంప్యూటర్స్‌లో ఈ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9440320220, 9052792802కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

## వలందపాలెం నుంచి తరలి వెళుతున్న వినాయక విగ్రహాలు

**మచిలీపట్నం-టౌన్:** బందరు వలందపాలెం నుంచి పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు ట్రాక్టర్లు, లారీలపై మేళతాళాలతో వందలాది వినాయక విగ్రహాలు తరలి వెళుతున్నాయి. గురువారం ఉదయం నుంచే వలందపాలెం, హుస్సేన్‌పాలెంలో వినాయక విగ్రహాల కొనుగోళ్లకు పలు ప్రాంతాల నుంచి పందిళ్ల నిర్వాహకులు తరలిరావడంతో పెద్ద ఎత్తున కోలాహలం కనబడింది. యువత ట్రాక్టర్లకు మైకులు తగిలించి గులాలు జల్లుకుంటూ డాన్స్ చేస్తూ తమ ప్రాంతాలకు వినాయక విగ్రహాలను తీసుకు వెళ్లారు.

## వీఆర్‌ఏల దీక్షలు విజయవంతం చేయాలి

**చల్లపల్లి:** సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడ ధర్నాచౌక్‌లో వీఆర్‌ఏల రాష్ట్రస్థాయి రిలే నిరాహారదీక్షలు ప్రారంభమైనట్లు సీఐటీయూ దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. వీఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవటం దారుణమన్నారు. దీక్షల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


స్కౌట్ శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కౌటింగ్

### మునిసిపల్ చైర్మన్ బాబా ప్రసాద్

**మచిలీపట్నం-టౌన్:** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కౌటింగ్ ప్రవేశ పెట్టాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. స్థానిక జడ్పీ సెంటర్‌లోని స్కౌట్ శిక్షణ ప్రాంగణంలో 65 పాఠశాలల నుంచి ఎంపికైన ఉపాధ్యాయులకు గురువారం చైర్మన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్మన్ ప్రసంగించారు. ప్రతి మునిసిపల్ పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ యూనిట్లు పారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, విద్యార్థులకు స్కౌటింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు టీచర్లు ముందుకు రావడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ కార్యదర్శి కెక్కెలా సలపతి, దిట్టకవి శ్రీనివాసాచార్యులు, డా. బి.శ్రీనివాసాచార్యులు, అబ్దుల్ అజీం, రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో జేసీ పల్లెనిద్ర

**అవనిగడ్డ :** దేశ పురోభివృద్ధికి దోహదపడేది విద్యార్థులేననీ, అన్ని రంగాల్లో ముందుకు నడిపించాల్సిన బాధ్యత నేడు వారిపైనే ఉందని జేసీ గంధం చంద్రుడు అన్నారు. పల్లెనిద్రలో భాగంగా గురువారం ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాలను ఆయన సందర్శించారు. బాలుర వసతిగృహంలో స్టడీ అవర్స్‌ను పరిశీలించి విద్యార్థులు చదువుతున్న తీరును నిశితంగా గమనించారు. వివక్ష, అంటరానితనం గాంధీజీని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించిన విషయాన్ని చిన్నారులకు వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విశేషాలను వివరిస్తూ జిల్లా జడ్జిగా ఉద్యోగం వచ్చినప్పటికీ తన జాతి కోసం, దేశం కోసం సేవ లందించేందుకు ఆయన వచ్చిన ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా వదులుకున్నారని తెలిపారు. బాలికల హాస్టల్‌లో అనూషకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆ విద్యార్థిని పక్కనే కూర్చుని టిఫిన్ చేశారు.


విద్యార్థినులతో కలసి టిఫిన్ చేస్తున్న జేసీ గంధం చంద్రుడు



## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**అవనిగడ్డ రూరల్ :** వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వైశ్యుల్లో పేద, మధ్య తరగతి వారిని ఆదుకోవాలని కొంతకాలంగా ఆర్యవైశ్యులు డిమాండ్ చేస్తుండగా, సీఎం చంద్రబాబు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించటం హర్షణీయమని టీడీపీ వాణిజ్య సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చన్నగిరి సత్యనారాయణ అన్నారు.


జిల్లా కోర్టు సెంటర్‌లో వినాయక ప్రతిమలు, పత్రి విక్రయాలతో రద్దీ

## పత్రి విక్రయాలతో కోనేరు సెంటర్‌లో రద్దీ

**మచిలీపట్నం-టౌన్:** వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని కోనేరుసెంటర్‌లో గురువారం వినాయక ప్రతిమలు, పత్రి, పాలవెల్లిలు కొనుగోలు చేసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. దీంతో కోనేరుసెంటర్ కిక్కిరిసి పోయింది. వినాయక మట్టి ప్రతిమలు, పత్రి, రంగురంగుల గొడుగులు, పళ్ళు పూలు విక్రయిస్తున్నారు.

కోనేరుసెంటర్ నుంచి రాజాసెంటర్ వరకు, జిల్లాకోర్టు సెంటర్, రైతుబజారు వద్ద మట్టి వినాయక ప్రతిమలు, పత్రి విక్రయాలతో రద్దీ నెలకొంది.

# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్టి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 20) డి | 27) ఎ | 34) సి |
| 1) డి | 7) ఎ | 14) సి | 21) బి | 28) సి | 35) సి |
| 2) సి | 8) బి | 15) బి | 22) ఎ | 29) బి | 36) డి |
| 3) బి | 9) ఎ | 16) ఎ | 23) డి | 30) సి | 37) డి |
| 4) సి | 10) బి | 17) బి | 24) సి | 31) సి | 38) సి |
| 5) బి | 11) ఎ | 18) డి | 25) సి | 32) డి | 39) ఎ |
| 6) ఎ | 12) సి | 19) సి | 26) ఎ | 33) సి | 40) బి |

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

**మొత్తం ఖాళీలు:** 26

**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13

**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి

**వయసు:** 28 ఏళ్లు మించరాదు

**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13

**అర్హత:** సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

**వయసు:** 28 ఏళ్లు మించరాదు

**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

**దరఖాస్తు ఫీజు:** రూ.300

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31

**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11

**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010

**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 40

**కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.

**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు

**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా

**దరఖాస్తు ఫీజు:** రూ.1000

**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న

**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033

**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

**మొత్తం ఖాళీలు:** 25

**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5

**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1

**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి

**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20

**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2

**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి

**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు

**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా

**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న

**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012

**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

**మొత్తం ఖాళీలు:** 16

**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5

**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు

**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు**

**ఖాళీలు:** 11

**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1

**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి

**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15

**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25

**వెబ్‌సైట్:** www.nalcoindia.com

## కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

**కృత్తివెన్ను :** కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో కృత్తివెన్ను ఇండియన్ బ్యాంక్, లక్ష్మీపురం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పరిధి గ్రామాల్లో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు బ్యాంక్ అధికారులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇంటర్వ్యూ చేశారు. అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసిరావు, సర్పంచ్‌లు బస్వాని బంగార్రాజు, మందపాటి జోసఫ్, కూనసాని శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎమ్డీవో కళావతి, ఆయా బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


కృత్తివెన్నులో ముస్తాబైన వినాయకుని ఆలయం


మట్టి వినాయకుని విగ్రహాలను అందజేస్తున్న సూర్యప్రకాష్

# ఎక్కడ చూసినా చవితి కోలాహలం

**కృత్తివెన్ను :** వినాయక చవితి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు వినాయకుని ఆలయాలతో పాటు గ్రామాల ప్రధాన సెంటర్‌లల్లో ఆలయాల ముందు చలువ పందిళ్ళు వేసి, ముస్తాబు చేశారు. గురువారం సాయంత్రానికి యువత ఉత్సాహంతో వినాయకుని విగ్రహాలను ఊరేగింపుగా గ్రామాలకు తీసుకొచ్చారు. కృత్తివెన్ను, లక్ష్మీపురం తదితర సెంటర్‌లల్లో వినాయకుని పూజకు కావాల్సిన సామాగ్రి దుకాణాలను ఏర్పాటు చేశారు.

**విద్యార్థుల ప్రతిజ్ఞ**

మట్టి వినాయకుడినే పూజించి, కాలుష్య రహిత సమాజానికి సహకరిస్తామని లక్ష్మీపురం హైస్కూల్ విధ్యార్థులు గురువారం ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన 100కు పైగ మట్టి విగ్రహాలను ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందుకున్నారు. ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**బంటుమిల్లి :** మండలంలోని ప్రతి గ్రామంలో చవితి పందిళ్ళు ఏర్పడ్డాయి. గురువారం సాయంత్రం నుంచి పందిళ్ల, దేవాలయాలు విద్యుత్ దీపాలంకరణతో కళకళలాడుతున్నాయి. స్వచ్ఛంద సేవా సంస్థలు విద్యాసంస్థలు, మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడండి అంటూ ప్రచారం చేస్తున్నారు. పూలు, పళ్ల, వినాయక ప్రతిమల ధరలు ఆకాశాన్ని అంటాయి.



**మట్టి ప్రతిమల పంపిణీ**

బంటుమిల్లి లయన్స్ క్లబ్ గోల్డు, అర్తమూరు గురుదేవ మోరల్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.లక్ష్మీపురం సెంటర్‌లో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చోడవరపు రాధాకృష్ణ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు, పత్రిలను సర్పంచ్ పద్మజ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గురుదేవ మోరల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కాగిత రమేష్ మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు అందజేశారు. లయన్స్ కొమ్మారెడ్డి కిషోర్, విఠల్, కిరణ్‌కుమార్, శరబయ్య, తిరుమాని శ్రీనివాసరావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

**గూడూరులో**

గణపతి నవరాత్రి వేడుకలకు ఆయా గ్రామాలలోని గణపతి ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. హుస్సేన్‌పాలెం, పెడనలోని విగ్రహాల తయారీ కేంద్రాల నుంచి గణనాధులను వాహనాలలో పందిళ్ళ వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. గణపతి ఆలయం వద్ద భారీ చలువ పందిరి ఏర్పాటు చేశారు. చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పంచాయతీ కార్యాలయాల ఆడిట్

**బంటుమిల్లి :** మండలంలోని నాన్ నోటిఫైడ్ పంచాయతీల జమా ఖర్చులను సీనియర్ ఆడిటర్ లక్ష్మి ఆడిట్ చేస్తున్నారు. మల్లేశ్వరం పంచాయతీ కార్యాలయంలో గురువారం రికార్డులను, జమా ఖర్చులను పరిశీలించారు. జిల్లా ఆడిట్ కార్యాలయం ఆదేశాల మేరకు మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాలను ఆడిట్ చేయనున్నట్టు ఆమె తెలిపారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**పెడన :** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కళాంజలి హైస్కూల్‌లో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆడపిల్లలు స్వీయ రక్షణ ఎలా చేసుకోవాలో తెలియజేశారు. మాదక ద్రవ్యాల వల్ల యువత ఎలా నిర్వీర్యమవుతుందో ఈ సదస్సులో వివరించారు. జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సరస్వతీదేవి, మచిలీపట్నం బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, న్యాయవాది ముసలయ్య, ఎక్సైజ్ సీఐ వేములపల్లి వైకుంఠరావు, తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## అధ్వానంగా జాతీయ రహదారి

**బంటుమిల్లి :** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 216 జాతీయ రహదారిపై నీరు నిలిచి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్తమూరు గ్రామంలో జాతీయ రహదారి నీట మునగడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లు గోతుల మయం అయింది. పెద్ద వాహనాలు రాకపోకల వల్ల నివాసగృహాల అరుగుల పైకి నీరు చేరుతోంది. నీళ్ళలో నడిచివెళ్ళాల్సి వస్తోంది. వాహనదారులు నీరు నిల్వ ఉన్న చోటికి వచ్చి ఆగిపోయి దిక్కుతోచని స్థితిలో భయంభయంగా దాటాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి 216 జాతీయ రహదారి పై గోతులు పూడ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


జాతీయ రహదారిపై వర్షపునీరు

## మండల సమావేశం రేపు

**పెడన-రూరల్ :** ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు అధ్యక్షతన 26వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి పెడన ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## జూనియర్ అసిస్టెంట్ బాధ్యతల స్వీకారం

**పెడన-రూరల్ :** మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా కె.తనూజ గురువారం బాధ్యతలు చేపట్టారు. కారుణ్య నియామకం ఉత్తర్వుల ద్వారా తనూజకు పోస్టింగ్ ఇవ్వడంతో ఎంపీడీవో రామకృష్ణకు నియామక ఉత్తర్వులు అందజేసి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నాగార్జున రెండు నెలల క్రితం వడ్లమన్నాడు హైస్కూల్‌కు బదిలీ అయ్యారు.

## మీ ఇంటికి మీభూమిలో అర్జీల స్వీకారం

**పెడన-రూరల్ :** మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా పెడన తహసీల్దార్ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ ఎం.వి.సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులు తమ భూ సమస్యల వివరాలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సూచనలు చేశామన్నారు. రెవెన్యూ రికార్డులలో తప్పులు ఉన్న వారి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వీటిని త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. ఆర్ఐ అనీల్‌కుమార్, వీఆర్వోలు పుల్లయ్య, హరికృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ వైద్యులు

## గ్రామీణ వైద్యుల హర్షం

**గూడూరు :** గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల గూడూరు మండల తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడికల్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత వైద్యులకు శిక్షణ ఇచ్చేందుకు జీవో జారీ చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆక్సిజన్ ఇచ్చినట్టు అయిందని సంఘ ప్రతినిధి త్రినాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు కాసగాని శ్రీనివాసరావుతో కలసి కేక్ కట్ చేసి సిబ్బందికి స్వీట్లు పంచారు. తెలుగు నాడు కమ్యూనిటీ పారామెడికల్ అసోసి యేషన్ గూడూరు మండల శాఖ అధ్యక్షుడు శివప్రసాద్, త్రినాథ్, సుబ్బారావు, సత్యనారాయణ, పలువురు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.


పీజీ లంకలో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న మైనార్టీ సంక్షేమ అధికారి అచ్యుతకుమారి

## ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

**గూడూరు :** ముస్లిం సమస్యల పరిష్కారానికి మైనార్టీ శాఖ కృషి చేస్తోందని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అచ్యుత కుమారి అన్నారు. పీజీలంక గ్రామంలో బుధవారం ఆమె పల్లెనిద్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామస్తులు సమస్యలు ఏకరవు పెట్టారు. పేద ముస్లిం కుటుంబాల పిల్లల వివాహ సమయంలో ఆసరగా ఉండేందుకు దుల్హాన్ పథకంలో కొంత రుణాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయక పోవడంతో పథకాన్ని వినియోగించుకోలేక పోతున్నారన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తరకటూరు సెంటర్ నుంచి పీజీలంక వచ్చే రహదారి గోతుల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ రహీమున్నీసా ఖాతూన్, వీఆర్వో శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుశీల ఉర్దూ పాఠశాలలో పల్లెనిద్ర చేశారు.

## చేవేంద్ర చెరువులో తూడు తొలగింపు



**పెడన-రూరల్ :** తాగు నీటి చెరువుల పరి శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నా మని ఈవోఆర్డీ హరనాథ్‌బాబు అన్నారు. చేవేంద్ర తాగునీటి చెరువులోని తామరాకు, తూడును గురువారం తొలగించారు. మండలంలోని ఇతర తాగునీటి చెరువుల్లో కూడా తూడును తొలగించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

## పల్లెల్లో పచ్చదనం పెంపునకు మొక్కల పంపిణీ

**పెడన-రూరల్ :** గ్రామాల్లో పచ్చదనం వెల్లివెరిసేలా మొక్కలను నాటుతున్నామని ఎంపీడీవో కె.వి.రామకృష్ణ అన్నారు. అన్ని పాఠశాలలు, పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటామన్నారు. ఉపాధి కూలీలు తమ సొంత ఇళ్ళ వద్ద ఫలసాయం వచ్చే మొక్కలు నాటేందుకు కడియం నుంచి 2500 మామిడి, కొబ్బరి మొక్కలు పంచామన్నారు. పీఏ దొండపాటి నాగేశ్వరరావు ఫీల్డు అసిస్టెంట్లకు గ్రామాల వారీగా మొక్కలు పంపిణీ జరిగింది.

## గుడ్లవల్లేరులో భారీ వర్షం

**గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరులో గురువారం భారీ వర్షం కురిసింది. దాదాపు ఒక దుక్కి వర్షం కురిసింది. రహదారులన్ని జలమయ మయ్యాయి. ఎంఎన్‌కె రహదారి నీటమునగడంతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగింది. దాదాపు రెండు, మూడు గంటలపాటు నీరు నిలిచి ఉంది. డ్రెయిన్‌లోకి నీరు లాగడంతో ప్రయాణికులకు ఊరట కలిగింది.





దరఖాస్తులుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో జ్యోతి

## అర్హులందరికీ రుణాలు : ఎంపీడీవో

**గుడివాడ రూరల్ :** అర్హులందరికీ కార్పొరేషన్ రుణాలు అందిస్తామని ఎంపీడీవో కె.జ్యోతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రకాల కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 21 గ్రామ పంచాయతీల నుంచి 952 మంది దరఖాస్తు చేసుకోగా 630 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ వర్గాలకు చెందిన 630 మందికి బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలకు ఎంపికైన వారందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోపు ఆ బ్యాంక్‌లో ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు దొండపాడు మాజీ సర్పంచ్ అడుసుమిల్లి వెంకటరత్నం, మాజీ రూరల్ మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు గంటా బాలాజి, తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్టర్‌బెడ్ల పరిశీలన

మండలంలోని రక్షిత తాగునీటి పథకాల ట్యాంక్‌లను, ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించి శుభ్రం చేయిస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం చౌటపల్లి, మల్లాయిపాలెంలో ఉన్న ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్‌లు సమయానికి మరమ్మతులు చేయించడం జరుగుతుందని, తాగునీటి పైపుల లీకులను గుర్తించి వాటిని పంచాయతీ ద్వారా మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాయిపాలెం సర్పంచ్ సాబెరుల్లాబేగ్, చౌటపల్లి గ్రామానికి చెందిన అట్లూరి వెంకటరమణ ప్రసాద్, ఘంటసాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **- గుడివాడ రూరల్**

## రోడ్లపై నిలిచిన వర్షపునీరు డ్రైన్లలోకి మళ్లింపు



అంగలూరు గ్రామంలో వర్షాల కారణంగా రోడ్లపై నిలిచిన నీటిని డ్రైనేజీలోకి మరలించి రోడ్లపై నీరు నిల్వ కుండా అంగలూరు గ్రామ పంచా యతీ సిబ్బంది గురువారం చర్యలు చేపట్టారు. ఈమేరకు రోడ్లపై నుంచి డ్రెయిన్లలోకి పారిశుధ్య సిబ్బంది దారులు తీసి నీటిని మరలించారు. ఈ పనులను కార్యదర్శి సత్యనారాయణ పరిశీలించారు.

**- గుడ్లవల్లేరు**

# చవితి కోలాహలం

### భారీగా పత్రి అమ్మకాలు

**గుడివాడ (రాజేంద్రనగర్) :** వినాయక చవితిని పురస్కరించుకొని గుడివాడ పట్టణంలోని ప్రధాన రోడ్లు గురువారం కోలాహలంగా మారాయి. పండుగ సందర్భంగా ఎక్కడ చూసిన వినాయకుని ప్రతిమలు, పత్రి అమ్మకాలతో పట్టణంలోని ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. ముఖ్యంగా స్వామిని చవితిరోజున 21 రకాల ఔషద గుణాలు కలిగిన ఆకులతో స్వామిని పూజిస్తారు.

మాచపత్రి, గరిక, ఉత్తరేణి, ములక, ఉమ్మెత్త, మారేడు, మామిడి, రేగి, గన్నేరు, జమ్మి, దవళం, వావిలి, రావి, దానిమ్మ, మద్ది, లతదుర్వ, జాజిమల్లి, జిల్లేడు, తులసి, దేవదారు తదితర పత్రాలతో స్వామివారికి విశేష పూజలు చేస్తారు.

ఏలూరు రోడ్డు నుంచి నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా, డివైడర్లపైన పత్రి అమ్మకాలు జరిగాయి. దీనివల్ల ట్రాఫిక్ భారీగా పెరిగి పండుగ వాతావరణం నెలకొంది. రంగు రంగుల గొడుగులతో, బూరలతో పలువురు అమ్మకందారులు రహదారి పక్కన, ఫుట్‌పాత్‌లైన అమ్మకాలు చేశారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ గణనాథుని పేరుతో మట్టి విగ్రహాలను అమ్మడంతో ఎక్కువ మంది మట్టి విగ్రహాలపై ఆసక్తి చూపుతున్నారు.





మెయిన్‌రోడ్డులో పువ్వులు, పత్రి అమ్మకాలు

## నేత్రదానం

**గుడివాడ టౌన్ :** నేత్రదానం వల్ల అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని కొనకళ్ళ సీతయ్య ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ సీతయ్య అన్నారు. 20వ వార్డులో చక్కా అర్జునరావు సతీమణి చక్కా వరలక్ష్మి (70) మృతి చెందగా నేత్రాలు దానం చేసి మరొకరికి చూపు ప్రసాదించవచ్చని మృతుల కుటుంబ సభ్యులకు తెలుపగా విజయవాడ ఎల్.వి.ప్రసాద్ హాస్పటల్ సిబ్బంది వచ్చి వరలక్ష్మి నేత్రాలను సేకరించారు.



గుడివాడ సబ్ ట్రెజరీ కార్యాలయంపై పడిన భారీ వృక్షం

## ప్రమాదం తప్పింది ...

**గుడివాడ రూరల్ :** గుడివాడ సబ్ ట్రెజరీ కార్యాలయంపై బుధవారం రాత్రి ఈదురుగాలులు, వర్షానికి కార్యాలయం పక్కనే ఉన్న భారీ వృక్షం కొమ్మ విరిగి కార్యాలయం ముందు భాగంపై పడింది. కార్యాలయం ముందు భాగం పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. ఈ వృక్షం పగలు పడిఉంటే భారీ ప్రాణనష్టం జరిగేది. చాలా మండలాల నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది ఈ చెట్టు కిందే ఉండేవారు. దీంతో గురువారం సబ్ ట్రెజరీ కార్యాలయంలో కార్యకలాపాల నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.



వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న సూపర్ మార్కెట్ నిర్వాహకులు

## గణేష్ ప్రతిమల పంపిణీ

**గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు శ్రీ విజేత మినీ సూపర్‌మార్కెట్ నిర్వాహకుడు బొప్పా రాకేష్ మట్టి వినాయకుడి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్ళ నుంచి మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

● **గుడివాడ టౌన్ :** వినాయక చవితికి శాస్త్రీయమైన మట్టి విగ్రహాలనే పూజకు వినియోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండల విద్యాశాఖ అధికారి భవిరి శంకర్‌నాథ్ బాబు అన్నారు. గురువారం పెంజండ్ర గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆయన మట్టి విగ్రహాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మజ తదితరులు పాల్గొన్నారు. విఘ్నేశ్వరస్వామి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం విద్యుత్ దీప కాంతులతో ముస్తాబు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి సెప్టెంబరు 2 వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ పరిసే వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్‌కె కిషోర్‌లు తెలిపారు.

● **గుడివాడ రూరల్ :** శ్రీసాయి షైనింగ్ స్టార్ స్కూలులో బాల బాలికలు వినాయక ప్రతిమలను మట్టి, పిండిలతో చేశారు. వివిధ రూపాల్లో వినాయకులను తయారుచేశారు. పాఠశాల కరస్పాండెంట్ లింగమనేని జగదీష్, దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లిం గమనేని స్రవంతి, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయక ప్రతిమలను తయారుచేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేశారు.

### కూరగాయల ధరలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| టమోట | 38 | | | | | కంద | 24 |
| వంకాయ | 24 | | | | | బీట్‌రూట్ | 22 |
| బీర | 14 | | | | | కీరదోస | 20 |
| బెండ | 18 | క్యారెట్ | 46 | దోస | 10 | బీన్స్ | 58 |
| దొండ | 22 | బంగాళాదుంప | 13 | చిక్కుళ్ళు | 28 | కాప్సికం | 49 |
| కాకర | 10 | ఉల్లిపాయలు | 21 | చేమదుంప | 25 | | |
| మిర్చి | 20 | గోరుచిక్కుడు | 20 | క్యాబేజి | 20 | | |

### గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ నెం. |
|---|---|---|---|
| విజయ్ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 243398 | 9666023456 |
| అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 244345 | 9666023456 |
| సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 247888 | 9848824365 |
| పద్మనాభ ఎంటర్ ప్రైజెస్ | 2లేక 3రోజులకు | 243558 | 9848824365 |

## భారీ అన్న సమారాధన

**గుడివాడ టౌన్ :** కార్మికనగర్‌లో ఉన్న భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆశ్రమంలో వెంకయ్యస్వామి 35వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా గురువారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 22వ తేదీ నుంచి స్వామివారి ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు సేవా ట్రస్టు చైర్మన్ జి.శ్రీనివాస్ గుప్తా తె లిపారు. భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజిద్దాం

**గుడివాడ టౌన్ :** మట్టి వినాయక విగ్రహాలే పర్యావరణ పరిరక్షణకు మేలైనవని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. జగన్నాథపురంలోని బీజేపీ పట్టణ శాఖ కార్యాలయంలో జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షుడు నిమ్మగడ్డ హితేంద్ర (నాని) ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గురువారం మట్టి వినాయక విగ్రహాలను యలవర్తి, రావిలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాల తయారీలో కెమికల్స్ వాడడం వల్ల నిమజ్జనం చేసినప్పుడు నీరు కలుషితమై ప్రజలకు అనారోగ్యం కలుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగిద్దామని కోరారు. నిమ్మగడ్డ నాని, బీజేపీ పట్టణ అధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ కలుషిత నీటి వల్ల పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గోర్జి సత్యనారాయణ, బీజేపీ బీసీ నేత పల్లపోతు మురళి పాల్గొన్నారు.

● **గుడివాడ (రాజేంద్రనగర్) :** గుడివాడలో వినాయక చవితి పురస్కరించుకొని పలు పాఠశాలల్లో గురువారం చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ కెకెఆర్స్ గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్లో మట్టి విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించి కాలుష్య రహిత విగ్రహాలను ఎందుకు వినియోగించాలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కెకెఆర్ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**వినాయక మట్టి ప్రతిమలను అందజేస్తున్న రావి, యలవర్తి, బీజేపీ నేతలు నిమ్మగడ్డ నాని, తదితరులు**

● **నారాయణ పాఠశాలలో....**

నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చవితి సందర్భంగా గురువారం ఎల్లో బ్లూమ్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వినాయకుని విగ్రహాలు మట్టితో తయారుచేసి వాటికి పసుపురంగు అద్దారు. పాఠశాల డీన్ సురేష్ ఎల్లో బ్లూమ్‌డే ప్రాధాన్యత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్. అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







## వినాయకుని ప్రతిమల తయారీలో 'అక్షర' విద్యార్థులు



వినాయక చవితి పురస్కరించుకొని గుడివాడ టీచర్స్ కాలనీలోని అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం మట్టితో రకరకాల వినాయక ప్రతిమలను తయారుచేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ కరస్పాండెంట్‌లు లావు శేషుకుమార్, లావు సుధారాణి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థుల ఉదయం నుంచే మట్టితో రకరకాల వినాయక ప్రతిమలు తయారుచేశారు. ఈ ప్రతిమలను సుమారు 600 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ లావు సుధారాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గురించి తెలియజేయడానికి విద్యార్థుల చేత మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో లావు శేషుకుమార్, ప్రిన్సిపాల్ బాలామణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **- గుడివాడ (రాజేంద్రనగర్)**




## మున్సిపల్ పాఠశాలకు మహర్దశ

**గుడివాడ (రాజేంద్రనగర్) :** ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా వసతులు కల్పన చేస్తుందని, చంద్రబాబు పాలనలో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ పట్టిందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. గజల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాస్ రూ. 2.5 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన యలవర్తిని బేతవోలు హైస్కూల్ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బేతవోలు హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థి డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రూ. 40 లక్షల విరాళాలను సేకరించారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ లింగిశెట్టి నయన జోత్స్న, శొంఠి రామకృష్ణ, హెచ్ఎం ఇందిర, బూరగడ్డ అనీల్ కుమార్ (బాబ్జి), ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చవితి పందిళ్లకు మైక్ అనుమతులు తప్పనిసరి

**నందివాడ :** గ్రామాల్లో ఏర్పాటుచేసే వినాయక చవితి పందిళ్ళకు తప్పనిసరిగా మైక్ అనుమతులు పొందాలని ఎస్సై పి.రాంబాబు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చలువ పందిళ్ళను ఏర్పాటుచేసే నిర్వాహకులతో గురువారం ఎస్సై సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ డీఎస్పీ పి.మహేష్ ఆదేశాల ప్రకారం తప్పనిసరిగా నిర్వాహకులు మైక్ అనుమతులు పొందాలన్నారు. పాఠశాలలు, దేవాలయాలు ఉన్నచోట అసౌకర్యం లేకుండా చూసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మైక్‌ను ఉపయోగించాలన్నారు. నిమజ్జనాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్సైలు, సిబ్బంది చలువ పందిళ్ళ నిర్వాహకులు పాల్గొన్నారు.









# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచిన రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఎరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



**సందీప్ కంభంపాటి**
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సాం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషెల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సాం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

### సమాధానాలు

1) డి 2) సి 3) బి 4) సి 5) బి 6) ఎ 7) ఎ 8) బి 9) ఎ 10) బి 11) ఎ 12) సి 13) బి 14) సి 15) బి 16) ఎ 17) బి 18) డి 19) సి 20) డి 21) బి 22) ఎ 23) డి 24) సి 25) సి 26) ఎ 27) ఎ 28) సి 29) బి 30) సి 31) సి 32) డి 33) సి 34) సి 35) సి 36) డి 37) డి 38) సి 39) ఎ 40) బి

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు: 26**
**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13
**అర్హత:** సీఏ/ సీఏఎం ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు: 40**
**కాంట్రాక్ట్ వ్యవధి:** ఐదేళ్లు
**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న
**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు: 25**
**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(అగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ అగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియాలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటీ/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న
**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు: 16**
**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు**
**ఖాళీలు:** 11
**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25
**వెబ్‌సైట్:** www.nalcoindia.com

## సినిమాలు

**కైకలూరు**
వెంకటరమణ : అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : వివేకం

**ముదినేపల్లి**
పూర్ణిమ : జయ జానకీ నాయక

## సానారుద్రవరంలో స్మార్ట్ విలేజ్

**కలిదిండి :** సానారుద్రవరంలో గురువారం స్మార్ట్ విలేజ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మంచినీటి చెరువులు, ఎన్టీఆర్ ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణాలను అధికారుల బృందం పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి రామరాజు మాట్లాడుతూ అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచ్ దాసరి అనిత, ఎంపీటీసీ సభ్యురాలు రామసీత, పంచాయతీ కార్యదర్శి మోజేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.


బర్లి ఆంధ్రా స్మార్ట్ విలేజ్ ఆధ్వర్యంలో..


వదర్లపాడులో


పెరికెగూడెంలో వెన్నార్ సిరామిక్స్ ఆధ్వర్యంలో

# పండుగలు పర్యావరణ హితం కావాలి

**కైకలూరు :** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగ జరుపుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యు.ఉదయప్రకాశ్ అన్నారు. కళాశాలలో వినాయక చవితి - పర్యావరణ హితం, మొక్కల ప్రాముఖ్యతపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులు పత్రిని ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను తెలియచేశారు. మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలన్నారు. అధ్యాపకులు వి.మదన్‌మోహన్, వై. జ్ఞాన ప్రసూనాంబ తదితరులు పాల్గొన్నారు.

**వదర్లపాడులో..**

పర్యావరణం హితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని పేర్కొంటూ విద్యార్థులు స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు విద్యార్థులు.

వదర్లపాడులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఎం.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**బర్లి ఆంధ్రా స్మార్ట్ విలేజ్ ఆధ్వర్యంలో..**

మట్టి వినాయక విగ్రహాల వాడకం పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని స్మార్ట్ విలేజ్ మండల డైరక్టర్ పోలవరపు పునీత్ అన్నారు. బర్లి ఆంధ్రా స్మార్ట్ విలేజ్ ద్వారా మట్టి వినాయక విగ్రహాలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. స్మార్ట్ విలేజ్ ప్రారంభ కార్యక్రమం ద్వారా పలు వ్యాపారులకు అవగాహన కల్పించారు. వివిధ సంస్థల వ్యాపారులు ఒడిదుడుకులు ఎదుర్కొంటే ప్రారంభం కార్యక్రమం ద్వారా చేయూతను అందిస్తామని అన్నారు. మండల డైరక్టర్‌లు రాగాలపల్లి ఫణీంద్రకుమార్, ఎస్.సాయి, ఎం.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**వెన్నార్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ**

**మండవల్లి(పెరికెగూడెం):** పెరికెగూడెంలోని వెన్నార్ సిరామిక్స్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాల సందర్భంగా గురువారం మట్టి విగ్రహాలను ఏజీఎం సుధాకర్ చేతులు మీదగా పంపిణీ చేశారు. పర్యవరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి విగ్రహాలనే వినియోగించాలని సుధాకర్ కోరారు. సీనియర్ మేనేజర్ (ప్రొడక్షన్ ) బాలు, హెచ్ఆర్ మేనేజర్ వి.శ్రీనివాస్, సీనియర్ ఎగ్జక్యూటివ్ ఎం.పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ముదినేపల్లిలో**



వినాయక చవితి పండగకు ముదినేపల్లిలో గ్రామ గ్రామాన విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మండలం లోని 32 గ్రామాల్లో సుమారు 300 మండపాలను ఏర్పాటుచేసి గణేష్ నవరాత్రులను జరిపేందుకు నిర్వాహకులు మండపాలను నిర్మించారు. ముదినేపల్లి హైస్కూల్ సమీపంలోని వినాయకుడి ఆలయంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా స్వామిని విశేషంగా పట్టువస్త్రాలతో అలంకరించి గురువారం పూజలు నిర్వహించారు.


చైతన్య స్కూల్ విద్యార్థుల ర్యాలీ

## చైనా వస్తువుల్ని నిషేధించాలి

**కైకలూరు :** చైనా వస్తువులను నిషేధించాలని డిమాండ్ చేస్తూ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. చైతన్య స్కూల్ వద్ద నుంచి జాతీయ రహదారి వెంబడి కైకలూరు సబ్ పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. మన మేధా సంపత్తి దేశాభివృద్ధికి ఉపయోగపడేలా తగిన నిధులు, మౌలిక వసతులు కల్పించాలని పోస్టు కార్డులపై రాసి రాష్ట్రపతి, గవర్నర్లకు పంపారు. ప్రిన్సిపాల్ ఎన్. బలరాం, డీన్ సీహెచ్. వెంకటేశ్వరరావు, ఏవో పి. దానయ్య, సీసీఏ ఇన్‌ఛార్జి జి. వీరాంజనేయులు, పోస్టల్ అధికారి జి. గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.


నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సీతారామరాజు, ఎంఈవో రామారావు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య

**కైకలూరు :** అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు బోధన చేయడం జరుగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సీతారామరాజు అన్నారు. భుజబలపట్నం గ్రామానికి చెందిన ముదునూరి రవీంద్రవర్మ ఆర్థిక సహకారంతో గ్రామంలోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల, సీబీసీఎన్‌సీ విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంఈవో డి.రామారావు, జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం సారధి, ముదునూరి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కృష్ణారావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ

## హత్య కేసులో నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

**మాజీ ఎమ్మెల్యే జయమంగళ**

**మండవల్లి :** మండవల్లి మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావు హత్య సంఘటన జీర్ణించుకోలేనిదని, నిందితుల్ని కఠినంగా శిక్షించాలని కైకలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ డిమాండ్ చేశారు. మండవల్లిలో గురువారం ఉదయం కృష్ణారావు భౌతికకాయానికి గురువారం ఆయన నివాళులర్పించారు. ఆనంతరం మండవల్లిలో బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య కృష్ణారావు అంతిమ యాత్ర సాగింది. పలువురు ప్రముఖులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొల్లేరు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి



**కైకలూరు :** కొల్లేరు సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు జీవనోపాధి కల్పించాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ కోరారు. విజయవాడలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు దృష్టికి కొల్లేరు సమస్యలను తీసుకువెళ్లారు. కొల్లేరు సమస్యలపై సబ్ కమిటీ నియామకం, సర్కార్ కాల్వపై వారధి నిర్మాణం చేపట్టాలని కోరారు. కలిదిండి మండలం మూలలంకలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు.

## కోరుకొల్లులో పారిశుధ్యం అధ్వానం

**కలిదిండి :** కోరుకొల్లు మేజర్ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. రోడ్లపై చెత్తాచెదారం కుప్పలు తెప్పలుగా ఉన్నప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్లపైనే నీరు నిల్వ ఉం టుందని వాపోయారు. రోడ్లపై చెత్తకుప్పలు, నీరు నిల్వ ఉండడంతో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంత మార్కెట్‌లో చెత్తాచె దారం పేరుకు పోయి కంపు కొట్టడంతో కూరగాయలు కొను గోలు చేయ డానికి అవస్తలు పడు తున్నామని మహిళలు వాపోతున్నారు. సర్పంచ్ చెన్నంశెట్టి సరోజిని అస్వస్థతకు గురై అందు బాటులో లేకపోవడంతో పంచాయతీ అధికా రులు, ప్రతి గురువారం స్మార్ట్ విలేజ్ నిర్వహించే అధికా రులు పారిశుధ్యం గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఇప్ప టికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కోరుకొల్లు మేజర్ పంచాయతీలో పారిశుధ్య పనులచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


కోరుకొల్లు సంత మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్తకుప్ప

### యూటీఎఫ్ మండల అధ్యక్షుడి రాజీనామా

**ముదినేపల్లి :** యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు పి.రాము తన పదవికి గురువారం రాజీనామాచేశారు. తన రాజీనామాలేఖను జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు మనోహర్‌కుమార్‌కు అందజేశారు. ముదినేపల్లిలో జరిగిన ఉపాధ్యాయుల యూనియన్‌ల కో ఆర్డినేషన్ సమావేశానికి అధికారికంగా ఆహ్వానం పంపకపోవడంతో మనస్తాపంతో తన పదవికి రాజీనామా చేశారు.

## ఇండియన్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవం

**మండవల్లి :** ఇండియన్ బ్యాంకు అవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనం నిర్వహించారు. ఖాతాదారుల సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ పి.రామమూర్తి కోరారు. రాష్ట్ర సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక కార్యదర్శి ఎల్.ఎస్.భాస్కరరావు, ఏబీఎం సుబ్బారావు, కైకలూరు నియోజక వర్గ బీసీ సంక్షేమ సంఘాధ్యక్షుడు గంగునేని వరప్రసాద్, బీజేపీ నాయకుడు కలిదిండి సుబ్బారాజు, కె.మోహనరావు, గన్నవరం సహకార సంఘాధ్యక్షుడు గుడివాడ తమ్మిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మండవల్లి (లోకుమూడి):** లోకుమూడిలోని టీడీపీ కార్యాలయంలో గురువారం కైకలూరు మండలం శృంగవరప్పాడు గ్రామానికి చెందిన బలే రామ్మోహనరావు కుటుంబానికి రూ.50వేల సీఎం సహాయ నిధి చెక్కును మాజీఎమ్మెల్యే జయమంగళ వెంకట రమణ అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మీ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గుర్రాజు, కలిదిండి జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**ముదినేపల్లి :** ప్రతి పౌరుడు చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ సత్యకుమారి తెలిపారు. కైకలూరు బార్ అసోసియేషన్, తాలూకా లీగల్ సెల్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో ముదినేపల్లి పంచాయతీ కార్యాలయంలో గురువారం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ అధ్యక్షతన జరిగిన సదస్సును మేజిస్ట్రేట్ సత్యకుమారి మాట్లాడుతూ అన్ని రకాల చట్టాలు పౌరుల అభివృద్ధి కోసమేనని తెలుసుకోవాలన్నారు. సర్పంచ్ విన్నకోట శ్రీహరిరావు, కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి కారే శరత్‌బాబు, ఉచిత న్యాయ సలహాదారు వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది శ్రీరామ్‌చంద్రమూర్తి, ఎస్ఐ రాజేంద్రప్రసాద్, పలు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## స్మార్ట్ విలేజీల్లో అధికారుల పర్యటన

**పెదపారుపూడి :** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వెంట్రప్రగడ గ్రామ ప్రత్యేక అధికారి ఆదిల్ అన్నారు. వెంట్రప్రగడ, వానపాముల, నాగాపురం, యలమర్రు తదితర గ్రామాల్లో గురువారం స్మార్ట్ విలేజ్ అధికారులు పర్యటించారు. వెంట్రప్రగడలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లనిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. వానపాములలో ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ, పాఠశాలలను పరిశీలించారు. యలమర్రులో పీఆర్ఏఈ రాఘవరావు, నాగాపురంలో వ్యవసాయ విస్తరణాధికారి రవికుమార్ పర్యటించి పలు సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

# కనకదుర్గ(మ్మ)ంధం కాలనీ



కనకదుర్గమ్మ కాలనీ వ్యూ

**(తోట్లవల్లూరు)**

తోట్లవల్లూరు శివారు కనకదుర్గమ్మ కాలనీ మురుగుతో కంపు కొడుతోంది. కాలనీ కాస్తా కనకదుర్గంధం కాలనీగా తయారయింది. డ్రెయిన్‌లు లేవు. రహదారుల అభివృద్ధి జరగలేదు. నాలుగు రోడ్లు మాత్రమే అభివృద్ధి జరిగాయి. లక్షలు వ్యయం చేసి మురుగు పారేందుకు నిర్మించిన తూములు మట్టిలో పూడకుపోయాయి. దీంతో వర్షాలకు మురుగు, గృహాల్లో వాడే నీరు బయటకు పోయే మార్గం లేకుండా ఉంది. మురుగంతా రోడ్లపైన పారుతోంది. అలాగే ఇళ్లమధ్య ఖాళీ స్థలాలు పల్లంగా ఉండటంతో నీరు నిలబడి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారయ్యాయి. కాలనీలో ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. కాలనీలో సుమారు వెయ్యిమంది జనాభా ఉన్నారు. అభివృద్ధికి పాలకులు దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.



కాలనీలో గృహాల మధ్య నిలిచిన మురుగు.. దుర్గంధంతో ఇబ్బందులు



రహదారిపై పారుతున్న మురుగు

### జ్వరాలతో బాధపడుతున్నాం..



పిల్లలకు జ్వరాలు సోకాయి. ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. చీకటి పడితే దోమలతో అల్లాడిపోతున్నాం. దోమల మందు చల్లించినా ప్రయోజనం లేదు. పటిష్ట చర్యలు చేపట్టాలి.

**కట్టా నాగేశ్వరరావు**

### మురుగుతోనే సమస్యలు



గృహాల మధ్య మురుగు దుర్గంధం వెలజల్లుతోంది. డ్రెయినేజీలు లేకపోవటం, రహదారులు పల్లంగా ఉండటంతో నిల్వ ఉంటోంది. వర్షాకాలమంతా మురుగు సమస్యే.

**కె.భూలక్ష్మి**

### ఖాళీ స్థలాలను మెరక చేసుకోవాలి



కాలనీలో ఖాళీ స్థలాలను యజమానులే మెరక చేసుకోవాలి. దోమల నివారణకు మందు స్ప్రే చేయిస్తున్నాం. కచ్చాడ్రెయిన్‌లు తవ్వించినా పూడిపోయాయి. అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం.

**డి.రాణి, కార్యదర్శి**



గుర్రాలంకలో చవితి పందిరి వేసిన యువత



మట్టిప్రతిమలను పూజించాలంటూ కనుమూరు విద్యార్థుల ప్రదర్శన



కూచిపూడిలో పత్రి విక్రయాలు

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజిద్దాం..

**పామర్రు :** పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకుని ప్రతిమలనే పూజించాలంటూ పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించి, అవగాహన కలిగించారు. కురుమద్దాలి ఎస్‌వీఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వంద వినాయక మట్టి ప్రతిమలను ఇంటింటికీ తిరిగి పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లంకపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అనూరాధ, సౌజన్య, సుగుణ, శిరీష, ప్రసన్న పాల్గొన్నారు. జుఝవరం ఉషోదయ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి ప్రతిమలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. కనుమూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు టి.ఫణిరాజమోహన్, పీఈటీ ప్రసాద్, పరిశి యానాదయ్య, లలిత, ఆశాజ్యోతి, నాగినిదేవి, నీరజ పాల్గొన్నారు.

**● కూచిపూడిలో..**

వినాయక చవితికి ఏర్పాట్లు గ్రామాల్లో కోలాహలంగా జరుగుతున్నాయి. చలువ పందిళ్లు వేసి విద్యుత్‌దీపాలంకణ చేసి వినాయకుల విగ్రహాలను తరలిస్తున్నారు. పూజా సామగ్రి, వినాయక ప్రతిమలు, పండ్లు, పూలు, పత్రి తదితరాలను భక్తులు గురువారం సాయంత్రం నుంచి కొనుగోళ్లు చేపట్టారు. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గిరాకీ తగ్గిందని వ్యాపారలంటున్నారు.

**● తోట్లవల్లూరు మండలంలో..**

వినాయక చవితి వేడుకలకు భక్తులు పందిళ్ళను ముస్తాబు చేస్తున్నారు. 16 గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పందిళ్ళను నిర్మించి విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. 20 వినాయక పందిళ్లకు అనుమతిచ్చినట్లు పోలీసులు తెలిపారు.

**● పమిడిముక్కల మండలంలో..**

వినాయక చవితిని ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సకల ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో గణేష్ ప్రతిమను ప్రతిష్ఠించేందుకు మందిరాలను, షామియానాలు, చలువ పందిళ్లు వేశారు. వర్షానికి తడవకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ ఆకృతుల్లో ఉన్న గణేష్ ప్రతిమలను తీసుకొస్తున్నారు. గుర్రాలంకలో దశాబ్దాలుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. యువకులు లింగమూర్తి బజారులో మందిరాన్ని సుందరంగా అలంకరించారు. ఎంపీపీ పాఠశాల ఎదుట బాలగణేష్ ఆధ్వర్యంలో పందిరి వేశారు. కపిలేశ్వరపురం, వీరంకి, కృష్ణాపురం, శ్రీరంగపురం, లంకపల్లి, కూడేరు, ఐనపూరు, అగినపర్రు, హనుమంతపురం, మంటాడ, తాడంకి, గురజాడ తదితర గ్రామాల్లో గణేష్ పందిళ్లు రంగురంగుల దీపాలతో అందంగా అలంకరించారు.

వీరంకిలాకు దిగువ సెంటర్‌లో వినాయక చవితి పండుగకు అవసరమైన అన్ని రకాల పత్రిలను భక్తులకు అందుబాటులో ఉంచారు. వివిధరకాల పండ్లు, పూలు, పత్రి స్టాల్స్ ఏర్పాటు చేశారు. వారాంతపు సంతతో పాటు పండుగ స్టాల్స్ నెలకొల్పడంతో సందడి నెలకొంది.

**● పెదపారుపూడి మండలంలో..**

వెంట్రప్రగడ, వానపాముల, వింజరంపాడు, పెదపారుపూడి, దోసపాడు, యలమర్రు తదితర గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా పందిళ్లను నిర్వాహకులు గురువారం సిద్ధం చేశారు. శుక్రవారం ఉదయమే స్వామివారిని పందిరిప్రవేశం చేసి పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించాలన్నారు. ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలన్నారు. మండల ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మాజమ్మకు నివాళి

**పెదపారుపూడి :** టీడీపీ జిల్లా రైతు నాయకులు సుంకర కుటంబరావు సతీమణి అలివేలు మంగతాయారమ్మ (అమ్మాజమ్మ)(60) గురువారం మృతిచెందారు. యలమర్రు లో ఆయన నివాసంలో పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పనమృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమెతోపాటు ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, ఎంపీటీసీ సభ్యురాలు కూచిపూడి జ్యోతి, మూల్పూరి నరేంద్ర, మూల్పూరి శేఖర్, పలువురు నాయకులు నివాళులు అర్పించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కల్పన

## టీడీపీ నేత రాజులపాటి మృతి



**వల్లూరుపాలెం(తోట్లవల్లూరు) :** వల్లూరుపాలెం మాజీ సర్పంచ్, జిల్లా టీడీపీ బీసీ విభాగం కార్యదర్శి రాజులపాటి వెంకట సుబ్బారావు(45) బుధవారం రాత్రి మృతిచెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వెంకట సుబ్బారావు సర్పంచ్‌గా, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా, తోట్లవల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పనిచేశారు. భౌతిక కాయాన్ని గురువారం ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, కొనకళ్ళ జగన్నాథరావు(బుల్లయ్య), రాష్ట్ర ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా టీడీపీ బీసీసెల్ అధ్యక్షుడు నిమ్మనపూడి విజయ్‌కుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

**పామర్రులో సినిమాలు**

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: పటేల్ ఎస్ఐఆర్
నేనే మంత్రి

**గ్యాస్ సమాచారం**

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

**పామర్రు రైతుబజారు ధరలు**

టమాట 37.00, వంగ 24.00, బెండ 18.00, పచ్చిమిర్చి 15.00, కాకర 13.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 46.00, దొండ 17.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 14.00, సొర 10/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్ళ హైబ్రిడ్ 30.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస18.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

# మట్టి తవ్వకంపై జేసీ విచారణ

లంకపల్లిలంక (పమిడిముక్కల): అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తవ్వారని తహసీల్దార్ పంపిన సమాచారంతో కలెక్టర్ ఆదేశాలతో జేసీ గంధం చంద్రుడు గురువారం లంకపల్లిలంకలో పర్యటించారు. కృష్ణానది గర్భంలో ఉన్న లంకపల్లిలంక పొలాల్లోని సర్వే నెంబర్ 40 నుంచి 44 వరకు ఉన్న భూముల్లో మట్టిని మంటా సురేష్, మరికొందరు అక్రమంగా తవ్వారని తహసీల్దార్ జి.విక్టర్‌బాబు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జేసీ చంద్రుడు అక్రమ తవ్వకాలు జరిపారనే ఆరోపణలు వచ్చిన భూములను పరిశీలించారు. ఈ భూముల్లో మట్టిని ఎప్పుడు తవ్వారనే దానిపై స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. నిందితుడు మంటా సురేష్ తాను గతంలో మట్టిని తవ్విన పొలాలను కొనుగోలు చేశానని, పొలంలో ఎగుడుదిగుడుగా ఉన్న మట్టిని లెవల్ మాత్రమే చేశానన్నారు. తనపై తహసీల్దార్ అక్రమంగా కేసు పెట్టారని జేసీకి వివరించారు. మెట్ట పైరు సాగుచేసేందుకు చదును చేయాల్సి వచ్చిందని, తాను మట్టిని బయటకు తరలించాను తప్పితే అమ్మకాలు జరపలేదన్నారు. భూముల్లో ఏ పంటలు పండిస్తారని జేసీ ప్రశ్నించడంతో పసుపు సాగుచేయవచ్చని సురేష్ తెలిపారు. తహసీల్దార్‌ను భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ పద్మప్రియ, సర్వేయర్ హుమాయూన్‌బేగ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.




లంకపల్లిలంకలో భూములను పరిశీలిస్తున్న జేసీ గంధం చంద్రుడు

## ఇంటర్వ్యూలకు ఆసక్తి చూపని అభ్యర్థులు

మొవ్వ (కూచిపూడి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, వికలాంగుల కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు ఆన్‌లైన్ ద్వారా అర్జీలు దాఖలు చేసు కున్న అభ్యర్థులు ఇంట ర్వ్యూకు హాజరయ్యేం దుకు ఆసక్తి చూపడంలేదు. 1233 మంది దరఖాస్తు చేసుకోగా, బుధ, గురువారాల్లో మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలకు కేవలం 525 మంది హాజరయ్యారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ, ఎంపీడీవో ఆనందరావు, వివిధ బ్యాంకుశాఖల అధికారులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు





## పాములలంకలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు



రోడ్ల వెంట చెత్తను తొలగిస్తున్న పంచాయతీ

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో గురువారం కూడా పారిశుధ్య పనులను కొనసాగిస్తున్నారు. నాలుగు రోజులుగా అంతర్గత రహదారుల్లో పెంటకుప్పలు, మట్టిని తొలగించగా గురువారం ప్రధాన రహదారి వెంట పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. రహదారుల మార్జిన్‌లు లేకుండా వేసిన చెత్తకుప్పలను, దట్టంగా పెరిగిన పిచ్చిచెట్ల పొదలను తొలగించారు. వర్షానికి పలు చోట్ల మురుగు చేరింది. ఆరోగ్య ఉప కేంద్రం వద్ద, మరికొన్ని సీసీరోడ్ల వెంట మురుగు నిలిచింది. సిబ్బంది తక్షణం స్పందించి మురుగుని తొలగించి సున్నం, బ్లీచింగ్ పౌడర్‌లను చల్లారు.

## అదుపులో జ్వరాలు

పెదపారుపూడి: గ్రామంలో జ్వరాలు అదుపులోనే ఉన్నాయని అప్పికట్ల సర్పంచ్ ప్రమీలారాణి అన్నారు. వారం మెడికల్ క్యాంప్ నిర్వహించామన్నారు. ప్రతిఒక్కరికీ వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గురువారం గ్రామంలో దోమల మందును పిచికారి చేయించామన్నారు. డ్రెయిన్‌లు, మంచినీటి ట్యాంక్‌ను శుభ్రపరిచి స్వచ్ఛమైనీటిని ప్రజలకు అందిస్తున్నామన్నారు. కాచివల్లార్చిన నీటిని తాగాలని ప్రజలను కోరారు. కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.



వర్షం కురవడంతో శిబిరంలోని రోగుల తరలింపు



అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యసేవలు

# వర్షంతో వైద్యసేవలకు ఇబ్బందులు

● అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రంలోకి రోగుల తరలింపు ● సేవలందించిన డీఎంఅండ్‌హెచ్‌వో సీతమ్మ

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో గురువారం వర్షానికి ప్రత్యేక వైద్య శిబిరం తడిసిపోయింది. ఆరోగ్య ఉపకేంద్రం చిన్నది కావడంతో పక్కనే షామియానా ఏర్పాటు చేసి జ్వరం బాధితులకు సెలైన్‌లు ఎక్కించేందుకు మంచాలను ఏర్పాటు చేశారు. ఐదు రోజులుగా రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారు. గురువారం ఉదయం భారీ వర్షం కురవడంతో వైద్యసేవలకు ఆటంకం కలిగింది. దీంతో రోగులను కొందరిని అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రంలోకి మార్చి వైద్యసేవలందిస్తున్నారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీతమ్మ, డాక్టర్ గోపాలనాయక్‌లు రోగులకు వైద్య సేవలు అందించారు. జిల్లా ఎపిడిమాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వరరావు పాములలంకలోని పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అయిన జ్వరం బాధితులు వైద్యం కోసం వస్తున్నేఉన్నారు. వర్షం రావటంతో జ్వరాలు మళ్ళీ పెరుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచిన రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



**సందీప్ కంభంపాటి**
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సాం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషెల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) ఆల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సాం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 20) డి | 27) ఎ | 34) సి |
| | | 14) సి | 21) బి | 28) సి | 35) సి |
| 1) డి | 7) ఎ | 15) బి | 22) ఎ | 29) బి | 36) డి |
| 2) సి | 8) బి | 16) ఎ | 23) డి | 30) సి | 37) డి |
| 3) బి | 9) ఎ | 17) బి | 24) సి | 31) సి | 38) సి |
| 4) సి | 10) బి | 18) డి | 25) సి | 32) డి | 39) ఎ |
| 5) బి | 11) ఎ | 19) సి | 26) ఎ | 33) సి | 40) బి |
| 6) ఎ | 12) సి | | | | |

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు: 26**
**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13
**అర్హత:** సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు: 40**
**కాంట్రాక్ట్ వ్యవధి:** ఐదేళ్లు
**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సీఏటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న
**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఏఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు: 25**
**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(అగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంపిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ అగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియాలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న
**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు: 16**
**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5
**అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 11
**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబీబీఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25
**వెబ్‌సైట్:** www.nalcoindia.com

## గుడ్లవల్లేరులో భారీ వర్షం

**గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరులో గురువారం భారీ వర్షం కురిసింది. దాదాపు ఒక దుక్కి వర్షం కురిసింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. ఎంఎన్‌కె రహదారి నీటమునగడంతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగింది. దాదాపు రెండు, మూడు గంటలపాటు నీరు నిలిచి ఉంది. డ్రెయిన్‌లోకి నీరు లాగడంతో ప్రయాణికులకు ఊరట కలిగింది.





దరఖాస్తులుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో జ్యోతి

## అర్హులందరికీ రుణాలు : ఎంపీడీవో

**గుడివాడ రూరల్ :** అర్హులందరికీ కార్పొరేషన్ రుణాలు అందిస్తామని ఎంపీడీవో కె.జ్యోతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రకాల కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో 21 గ్రామ పంచాయతీల నుంచి 952 మంది దరఖాస్తు చేసుకోగా 630 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ వర్గాలకు చెందిన 630 మందికి బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలకు ఎంపికైన వారందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోపు ఆ బ్యాంక్‌లో ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు దొండపాడు మాజీ సర్పంచ్ అడుసుమిల్లి వెంకటరత్నం, మాజీ రూరల్ మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు గంటా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్టర్‌బెడ్ల పరిశీలన

మండలంలోని రక్షిత తాగునీటి పథకాల ట్యాంక్‌లను, ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించి శుభ్రం చేయిస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం చౌటపల్లి, మల్లాయిపాలెంలో ఉన్న ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్‌లు సమయానికి మరమ్మతులు చేయించడం జరుగుతుందని, తాగునీటి పైపుల లీకులను గుర్తించి వాటిని పంచాయతీ ద్వారా మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాయిపాలెం సర్పంచ్ సాబెరుల్లాబేగ్, చౌటపల్లి గ్రామానికి చెందిన అట్లూరి వెంకటరమణ ప్రసాద్, ఘంటసాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. - **గుడివాడ రూరల్**

## రోడ్లపై నిలిచిన వర్షపునీరు డ్రైన్లలోకి మళ్లింపు

అంగలూరు గ్రామంలో వర్షాల కారణంగా రోడ్లపై నిలిచిన నీటిని డ్రైనేజీలోకి మరలించి రోడ్లపై నీరు నిల్వ కుండా అంగలూరు గ్రామ పంచా యతీ సిబ్బంది గురువారం చర్యలు చేపట్టారు. ఈమేరకు రోడ్లపై నుంచి డ్రెయిన్లలోకి పారిశుధ్య సిబ్బంది దారులు తీసి నీటిని మరలించారు. ఈ పనులను కార్యదర్శి సత్యనారాయణ పరిశీలించారు.

- **గుడ్లవల్లేరు**



# చవితి కోలాహలం

**భారీగా పత్రి అమ్మకాలు**

**గుడివాడ (రాజేంద్రనగర్) :** వినాయక చవితిని పురస్కరించుకొని గుడివాడ పట్టణంలోని ప్రధాన రోడ్లు గురువారం కోలాహలంగా మారాయి. పండుగ సందర్భంగా ఎక్కడ చూసిన వినాయకుని ప్రతిమలు, పత్రి అమ్మకాలతో పట్టణంలోని ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. ముఖ్యంగా స్వామిని చవితిరోజున 21 రకాల ఔషధ గుణాలు కలిగిన ఆకులతో స్వామిని పూజిస్తారు.

మాచపత్రి, గరిక, ఉత్తరేణి, ములక, ఉమ్మెత్త, మారేడు, మామిడి, రేగి, గన్నేరు, జమ్మి, దవళం, వావిలి, రావి, దానిమ్మ, మద్ది, లతదుర్వ, జాజిమల్లి, జిల్లేడు, తులసి, దేవదారు తదితర పత్రాలతో స్వామివారికి విశేష పూజలు చేస్తారు.

ఏలూరు రోడ్డు నుంచి నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా, డివైడర్లపైన పత్రి అమ్మకాలు జరిగాయి. దీనివల్ల ట్రాఫిక్ భారీగా పెరిగి పండుగ వాతావరణం నెలకొంది. రంగు రంగుల గొడుగులతో, బూరలతో పలువురు అమ్మకందారులు రహదారి పక్కన, ఫుట్‌పాత్‌లైన అమ్మకాలు చేశారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ గణనాథుని పేరుతో మట్టి విగ్రహాలను అమ్మడంతో ఎక్కువ మంది మట్టి విగ్రహాలపై ఆసక్తి చూపుతున్నారు.





మెయిన్‌రోడ్డులో పువ్వులు, పత్రి అమ్మకాలు

## నేత్రదానం

**గుడివాడ టౌన్ :** నేత్రదానం వల్ల అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని కొనకళ్ళ సీతయ్య ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ సీతయ్య అన్నారు. 20వ వార్డులో చక్కా అర్జునరావు సతీమణి చక్కా వరలక్ష్మి (70) మృతి చెందగా నేత్రాలు దానం చేసి మరొకరికి చూపు ప్రసాదించవచ్చని మృతుల కుటుంబ సభ్యులకు తెలుపగా విజయవాడ ఎల్.వి.ప్రసాద్ హాస్పటల్ సిబ్బంది వచ్చి వరలక్ష్మి నేత్రాలను సేకరించారు.



గుడివాడ సబ్ ట్రెజరీ కార్యాలయంపై పడిన భారీ వృక్షం

## ప్రమాదం తప్పింది ...

**గుడివాడ రూరల్ :** గుడివాడ సబ్ ట్రెజరీ కార్యాలయంపై బుధవారం రాత్రి ఈదురుగాలులు, వర్షానికి కార్యాలయం పక్కనే ఉన్న భారీ వృక్షం కొమ్మ విరిగి కార్యాలయం ముందు భాగంపై పడింది. కార్యాలయం ముందు భాగం పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. ఈ వృక్షం పగలు పడిఉంటే భారీ ప్రాణనష్టం జరిగేది. చాలా మండలాల నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది ఈ చెట్టు కిందే ఉండేవారు. దీంతో గురువారం సబ్ ట్రెజరీ కార్యాలయంలో కార్యకలాపాల నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.



వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న సూపర్ మార్కెట్ నిర్వాహకులు

## గణేష్ ప్రతిమల పంపిణీ

**గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు శ్రీ విజేత మినీ సూపర్‌మార్కెట్ నిర్వాహకుడు బొప్పా రాకేష్ మట్టి వినాయకుడి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్ళ నుంచి మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

● **గుడివాడ టౌన్ :** వినాయక చవితికి శాస్త్రీయమైన మట్టి విగ్రహాలనే పూజకు వినియోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండల విద్యాశాఖ అధికారి భవిరి శంకర్‌నాథ్ బాబు అన్నారు. గురువారం పెంజెండ్ర గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆయన మట్టి విగ్రహాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మజ తదితరులు పాల్గొన్నారు. విఘ్నేశ్వరస్వామి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం విద్యుత్ దీప కాంతులతో ముస్తాబు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి సెప్టెంబరు 2 వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పరిసే వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్‌కె కిషోర్‌లు తెలిపారు.

● **గుడివాడ రూరల్ :** శ్రీసాయి షైనింగ్ స్టార్ స్కూలులో బాల బాలికలు వినాయక ప్రతిమలను మట్టి, పిండితో చేశారు. వివిధ రూపాల్లో వినాయకులను తయారుచేశారు. పాఠశాల కరస్పాండెంట్ లింగమనేని జగదీష్, దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లిం గమనేని స్రవంతి, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయక ప్రతిమలను తయారుచేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేశారు.

### కూరగాయల ధరలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| టమోట | 38 | | | | | కంద | 24 |
| వంకాయ | 24 | | | | | బీట్‌రూట్ | 22 |
| బీర | 14 | | | | | కీరదోస | 20 |
| బెండ | 18 | క్యారెట్ | 46 | దోస | 10 | బీన్స్ | 58 |
| దొండ | 22 | బంగాళాదుంప | 13 | చిక్కుళ్ళు | 28 | కాప్సికం | 49 |
| కాకర | 10 | ఉల్లిపాయలు | 21 | చేమదుంప | 25 | | |
| మిర్చి | 20 | గోరుచిక్కుడు | 20 | క్యాబేజి | 20 | | |

### గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ నెం. |
|---|---|---|---|
| విజయ్ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 243398 | 9666023456 |
| అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 244345 | 9666023456 |
| సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 247888 | 9848824365 |
| పద్మనాభ ఎంటర్ ప్రైజెస్ | 2లేక 3రోజులకు | 243558 | 9848824365 |

ఆంధ్రజ్యోతి
4
జగ్గయ్యపేట
కృష్ణా । శుక్రవారం 25 ఆగస్టు, 2017
జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి

### సినిమాలు

| | |
|---|---|
| కమల | : అర్జున్‌రెడ్డి |
| నటరాజ్ ఏసీ | : వివేకం |
| సాయికృప | : నేనేరాజు నేనేమంత్రి |

### జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

| | |
|---|---|
| బంగారం | : రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా) |
| | : రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా) |
| వెండి | : రూ.40,000 (కేజీ) |

## కె.అగ్రహారంలో రెవెన్యూ గ్రామసభ


మాట్లాడుతున్న కొండలరావు

**జగ్గయ్యపేటరూరల్ :** రైతులు భూములకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని భద్రపరుచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ కొండలరావు సూచించారు. మండలంలోని కె.అగ్రహారం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. రైతులకు పాస్‌పుస్తకాలు, అడంగళ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎల్‌ఎల్‌ఆర్ మేళాలో రికార్డుల పరిశీలన



**జగ్గయ్యపేటరూరల్ :** జగ్గయ్యపేట రవాణాశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎల్‌ఎల్‌ఆర్ మేళాలో 123 మంది లెసెన్సులకు దరఖాస్తులు అందచేశారని బ్రేక్ ఇన్స్‌పెక్టర్ ఎంవీఎన్‌రాజు తెలిపారు. లెర్నింగ్ లైసెన్సులు అందచేయడం జరిగిందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

**జగ్గయ్యపేటరూరల్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహన చోదకులతోపాటు ఎదురుగా వచ్చే వారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని చిల్లకల్లు టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్ అన్నారు. బుధవారం రాత్రి చిల్లకల్లు సెంటర్‌లో జీఆంఎర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో రోడ్డు ప్రమాదాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులతోపాటు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణమేళా..

**జగ్గయ్యపేటరూరల్ :** చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు గురువారం నిర్వహించిన రుణమేళాలో 305 మంది లబ్ధిదారుల దరఖాస్తులను ఆయా బ్యాంక్‌ల మేనేజర్లు, ఎంపీడీవో ప్రసాద్ పరిశీలించారు. ఎస్‌బీఐ, ఇండియన్ బ్యాంక్, కేడీసీసీ, ఆంధ్రాబ్యాంక్, సెంట్రల్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా మేనేజర్లు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎస్‌లో ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ



**జగ్గయ్యపేట :** స్థానిక ఎస్జీఎస్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం, పీజీ విద్యార్థులకు గురువారం సాఫ్ట్, అనలిటికల్ స్కిల్స్‌పై సంస్థ ట్రైనర్ ప్రభాకరరావు శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసిందని ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. పీజీ డైరెక్టర్ జీడీవీ ప్రసాద్, హసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ప్రారంభం



**జగ్గయ్యపేట :** వీఎస్పీ టౌన్‌షిప్‌లో జేడీఏవీ పబ్లిక్‌స్కూల్‌లో రూ.3.50లక్షలతో ఏర్పాటుచేసిన రెండు డిజిటల్ తరగతి గదులను వీఎస్పీ ఇన్‌చార్జ్ ఏజీఎం శివప్రసాద్ గురువారం ప్రారంభించారు. సంప్రదాయ బోధనకు భిన్నంగా దృశ్య, శ్రవణ విధానంలో బోధనకు యాజమాన్యం ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. అన్నితరగతులకు దశల వారీగా డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదనరావు, పేరెంట్స్ కమిటీ సభ్యుడు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో వినాయకచవితి



**పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో వినాయక చవితి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీప్రైమరి విద్యార్థులచే శివపార్వతులు, గణేష్‌తోపాటు కుమారస్వామి, వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వినాయక చవితి ప్రాధాన్యను ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో డీన్ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఇళ్ల వద్ద చేసిన పలు వంటకాలను పాఠశాలలో ప్రత్యేక వేదిక వద్ద ప్రదర్శనగా ఉంచారు.

# సమయపాలన పాటించండి

- రేషన్ డీలర్లకు తహసీల్దార్ ఆదేశం


మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాదరావు

**వత్సవాయి :** రేషన్‌షాపు డీలర్లు సమయవేళలు తప్పనిసరిగా పాటించాలని తహీసల్దార్ ప్రసాదరావు ఆదేశించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మండల ఫుడ్ కమిటీ సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18972 తెల్లరేషన్ కార్డులు, 1199 అంత్యోదయకార్డులు, అన్నపూర్ణకార్డు ఒకటి లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరికి 41 రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ జరుగుతుందని చెప్పారు. 19565 గ్యాస్ కనెక్షన్లలో 854 దీపం పథకం ఉన్నట్లు చెప్పారు. రేషన్ డీలర్లు ప్రతినెల ఒకటోతేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకుల పంపిణీ, 16 నుంచి 20వ తేదీ వరకు రేషన్ తీసుకువెళ్లని వారిని గుర్తించి తిరిగి 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి సరుకు వివరాలు షాపులో బోర్డుపై ఎప్పటికప్పుడు సూచించాలన్నారు. ఎలక్ట్రిక్ కాటాలు కాకుండా కొలతలతో రేషన్ పంపిణీ చేస్తే సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు స్వీకరించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పీడీఎస్‌డీటీ రమేష్, ఆర్‌ఐ గోపాల్, డీలర్లు, వీఆర్‌వోలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిబంధనలు విస్మరిస్తే కఠిన చర్యలు

**వత్సవాయి :** వినాయక పందిళ్ల వద్ద అశ్లీల పాటలు, డ్యాన్సలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ప్రసాదరావు హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భక్తుల హక్కులకు ఎవరు భంగం కలిగించరాదన్నారు. ప్రసాదం పంపిణీలో కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైక్‌లు, డీజేలు ఏర్పాటు చేసుకునే భక్తులు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ జేవీ రమణ, బీజేపీ విజయవాడ పార్లమెంటరీ ఇన్‌చార్జి మన్నె శ్రీనివాసరావు, జగ్గయ్యపేట డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ కార్యదర్శి కేఆర్ భరద్వాజ్, వి.భార్గవ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పెనుగంచిప్రోలులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఎంపీపీ వెల్దిజ్యోతి, జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి తదితరులు

## నైతిక విలువలతో కూడిన విద్య బోధించాలి

**పెనుగంచిప్రోలు :** విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల నుంచి బదిలీ అయిన 24మంది ఉపాధ్యాయులకు పంచాయతీ సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం, వీడ్కోలు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారెందరో ఉన్నతస్థానాల్లో ఉంటున్నారని, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ, కార్యదర్శి ఎంవైదార్‌ఎలను ఎమ్మెల్సీ అభినందించారు. పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

**జగ్గయ్యపేట :** పట్టణంలో మైనార్టీ రుణ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం స్థానిక ఎస్వీఎస్ కల్యాణ మండపంలో గురువారం జరిగింది. వివిధ బ్యాంకుల నుంచి అధికారులు, కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. పురపాలక సంఘ కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, కొర్రకూటి సైదులు, కటికల అనిల్‌కుమార్, మారేపల్లి శౌరి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ తదితరులు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశాల మేరకు వచ్చి పరిశీలించారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సత్తార్ మైనార్టీలకు రుణాలు మంజూరు చేసిన బ్యాంకు మేనేజర్లకు ముస్లింల తరపున పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గత రెండేళ్లగా ఒక్క మైనార్టీకి సబ్సిడి రుణం మంజూరు చేయని ఎస్‌బీహెచ్ అధికార్లకు నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు.

## కాకినాడ ప్రచారంలో తాతయ్య, ఉదయభాను..

**జగ్గయ్యపేట :** నియోజకవర్గ ముఖ్య నేతలు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభానులు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో తలమునకలయ్యారు. వినాయక చవితికి ఎప్పుడూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే నేతలు కాకినాడలో కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. గురువారం తాతయ్య మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ప్రచారం నిర్వహించారు.

## గిరిజన గురుకుల ప్రిన్సిపాల్‌కు సత్కారం


ప్రిన్సిపాల్ దేవరాజ్‌ను సత్కరిస్తున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు

**జగ్గయ్యపేట :** స్థానిక గిరిజన గురుకుల పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ జాన్సన్ దేవరాజ్‌ను పాఠశాల పేరెంట్స్ కమిటీ గురువారం ఘనంగా సత్కరించింది. గురువారం జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రులు స్కూల్ నిర్వహణపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వ గురుకులాల పట్ల ఉన్న చులకన భావం పోగొట్టారని ప్రిన్సిపాల్‌ను సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఈ ఏడాది నూరుశాతం విద్యార్థుల నమోదుతో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందని, స్వీకారం కార్యక్రమం ద్వారా పాఠశాల భవనాన్ని చక్కగా తీర్చిదిద్దినందుకు కలెక్టర్ లక్ష్మీకాంతం స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రత్యేక ప్రశంసాపత్రం అందచేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు ఏ.రమేష్, ఏ.గోవిందు, ఏ దుర్గారావు, బి.మీట్యానాయక్, బి.రాములు నాయక్, జి.చందు, పాస్టర్ ఆదామ్ తదితరులు ప్రిన్సిపాల్‌ను సత్కరించగా, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుబజార్ ధరలు

| | | | |
|---|---|---|---|
| టమాటో (కిలో) | రూ.36 | ఆకుకూరలు | 2.50 |
| వంగ | 25 | కంద | 25 |
| వంగ (గుండ్రం) | 20 | బీట్‌రూట్ | 22 |
| బెండ | 17 | కీర దోస | 18 |
| పచ్చిమిర్చి | 16 | ఫ్రెంచ్ బీన్స్ | 54 |
| బజ్జి మిర్చి | 24 | కాప్సికం | 46 |
| కాకర | 14 | అకాకర | 130 |
| బీర | 14 | కూర గుమ్మడి | 16 |
| క్యాబేజి | 20 | బూడిద గుమ్మడి | 16 |
| క్యారెట్ | 44 | చిలకడదుంప | 22 |
| దొండ | 16 | విడి గోంగూర | 40 |
| బంగాళాదుంప | 14 | నిమ్మకాయలు | |
| ఉల్లిపాయలు | 24 | (పెద్దవి/చిన్నవి) | 16/14 |
| గోరుచిక్కుళ్లు | 22 | బొప్పాయి | 22 |
| దోస | 10 | కొత్తిమీర కట్ట | |
| సొర | 8/7 | (పెద్దది/చిన్నది) | 12/6 |
| పొట్ల | 20 | పొదీన | |
| అరటి (పెద్దది/చిన్నది) | 7/6 | (పెద్దది/చిన్నది) | 7/3 |
| చిక్కుళ్లు | 40/30 | ముల్లంగి దుంప | 8 |
| చామ దుంప | 25 | పచ్చిమామిడి | |
| మునగ | 5/4 | (పెద్దది/చిన్నది) | 10/8 |

కోడిగుడ్డు - 1 3.85

## గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ బుకింగ్ నెం |
| --- | --- | --- | --- |
| • జయసంతోషిమాత (ఇండేన్) | 20.8.17వరకు | 08654 - 222359<br>223492 | 9848824365 |
| • అన్నపూర్ణ (హెచ్‌పీ) | 21.8.17 వరకు | 225500, 225400 | 9666023456 |
| • శ్రీరామసత్య (ఇండేన్) | 22.8.17 వరకు | 08654 - 225666 | 9848824365 |


చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయం వద్ద వర్షపునీరు

### మండలంలో భారీ వర్షం

**జగ్గయ్యపేటరూరల్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. పిడుగులు పడే అవకాశం ఉందని సమాచారం అందడంతో స్థానిక రెవెన్యూ అధికారులు వీఆర్వోలను అప్రమత్తం చేశారు.


ప్లకార్డులతో విద్యార్థుల ప్రదర్శన

### ఎంపీయూపీ పాఠశాల విద్యార్థుల ర్యాలీ

**జగ్గయ్యపేటరూరల్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడినే పూజించాలని తొర్రగుంటపాలెం ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతపట్టి రంగులు, రసాయానలు ఉపయోగించి చేసే విగ్రహాల వల్ల వచ్చే అనర్థాలను వివరిస్తూ గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్‌బాబు, వెంకటేశ్వర్లు, క్రిస్టపర్ తదితరులు పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు

### తక్షశిల స్కూల్‌లో మట్టి ప్రతిమల పంపిణీ

**పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలులోని తక్షశిల పబ్లిక్‌స్కూల్‌లో వినాయకచవితి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల చిన్నారులచే మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు పిల్లలకు పంపిణీ చేశారు. వినాయక చవితి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**జగ్గయ్యపేట :** పట్టణానికి చెందిన కిరాణా వ్యాపారి కె.చంద్రశేఖర్ ఎన్టీఆర్ సర్కిల్‌లో గురువారం వినయక మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. పత్రి ఇతర సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారికి ఉచితంగా అందచేశారు.

# పూజకు సిద్ధం..

● పందిళ్లకు తరలిన గణేశ ప్రతిమలు ● ఊరంతా సందడి

**జగ్గయ్యపేటరూరల్/పెనుగంచిప్రోలు/వత్సవాయి:** వినాయక చవితికి చిల్లకల్లు విగ్రహాల తయారీ కేంద్రం నుంచి మండలంలోని గ్రామాలతోపాటు ఇతర గ్రామాలకు పెద్దఎత్తున విగ్రహాలను ట్రాక్టర్‌లు, మినీ వ్యాన్‌లు, ఆటోలలో తరలించారు. భారీ విగ్రహాలను క్రేన్‌ల సహాయంతో వాహనాలలోకి ఎక్కించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చిల్లకల్లు ఎస్‌ఐ షణ్ముఖసాయి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పెనుగంచిప్రోలులో, వత్సవాయిలో పలు సెంటర్లలో పందిళ్లను ఏర్పాటు చేశారు. మండల ప్రధాన కేంద్రాల్లో గణేష్ నవరాత్రులను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలకు పెద్దఎత్తున పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు.


పెనుగంచిప్రోలులో నవరాత్రులకు సిద్ధం చేస్తున్న పందిరి


చిల్లకల్లులో క్రేన్ సహాయంతో ట్రాక్టర్‌పైకి ఎక్కిస్తున్న భారీ గణేశ ప్రతిమ

# మట్టి గణపతే.. మహా గణపతి


మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్న టీడీపీ సమన్వయకమిటీ సభ్యుడు నెట్టెం శివరామ్

**జగ్గయ్యపేట :** ప్రకృతి ఆరాధనే ప్రధానంగా సాగే వినాయక చవితి పూజలో పర్యావరణానికి నష్టం కలిగించే ప్లాస్టర్ ఆఫ్‌ప్యారిస్ విగ్రహాలను వాడరాదని నియోజకవర్గ టీడీపీ సమన్వయకమిటీ సభ్యుడు నెట్టెం శివరామ్ అన్నారు. గురువారం కమలాసెంటర్‌లో గోపాలకృష్ణ గోకులం డెయిరీ పాల విక్రయకేంద్రం వద్ద కన్నెబోయిన లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం సతీమణి వెంకటనరసమ్మ, కుమారుడు, కోడలు రాంప్రసాద్, రామలక్ష్మీయాదవ్‌లు పర్యావరణ హిత మట్టి గణపతి ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని శివరామ్ ప్రారంభించారు. గోకులమ్ డెయిరీ యాజమాన్యం పర్యావరణహిత మట్టి గణపతులను పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అప్పన కాశయ్య, జగ్గు, ఎంఈవో రవీంద్ర, తూమాటి వెంకన్న, గురవయ్య, ఆదినారాయణ, రాములు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

**● విజ్ఞాన్ విద్యార్థుల ఆధ్వర్యంలో..**

పిల్లల్లో పండుగలు, పర్యావరణం పట్ల అవగాహన కల్పించేందుకు తమ విద్యార్థులతో మట్టి గణపతుల ప్రతిమలు చేయించినట్టు విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి చెప్పారు. వినాయక చవితి సందర్భంగా గురువారం పిల్లలతో మట్టి గణపతుల ప్రతిమలు చేయించారు. మట్టి గణపతుల వల్ల పర్యావరణానికి నష్టం ఉండదని, రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల జలకాలుష్యం పెరిగి, జీవజాలం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని సుధారాణి అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


మట్టి ప్రతిమలతో విజ్ఞాన్ విద్యార్థులు

**● అక్షర భారతిలో..**

స్థానిక అక్షర భారతి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులకు, పట్టణ ప్రజలకు మట్టి విగ్రహాలను గురువారం పంపిణీ చేశారు. ఉరిమెళ్ల సతీష్ కృష్ణ ద్రవ్యసహాయంతో పర్యావరణహిత గణపతి విగ్రహాలనే పూజించాలని ప్రజలకు సందేశం ఇస్తూ వెయ్యికి పైగా మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అక్షరభారతిస్కూల్ కరస్పాండెంట్ సర్వా రాము, దాత సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

**● నారాయణ స్కూల్‌లో..**

వినాయక చవితి సందర్భంగా స్థానిక నారాయణ స్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థులతో గురువారం వినాయక మట్టి ప్రతిమలను ఉపాధ్యాయులు తయారు చేయించారు. మట్టి ప్రతిమలపై బాల్యదశలోనే పిల్లలకు అవగాహన కల్పించటం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల వారిని చైతన్యపరచినట్టు అవుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం గణేశ ప్రతిమలకు పూజలు చేశారు.


చిన్నారులు తయారుచేసిన ప్రతిమలకు పూజలు చేస్తున్న టీచర్లు

# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



**సందీప్ కంభంపాటి**
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 20) డి | 27) ఎ | 34) సి |
| 1) డి | 7) ఎ | 14) సి | 21) బి | 28) సి | 35) సి |
| 2) సి | 8) బి | 15) బి | 22) ఎ | 29) బి | 36) డి |
| 3) బి | 9) ఎ | 16) ఎ | 23) డి | 30) సి | 37) డి |
| 4) సి | 10) బి | 17) బి | 24) సి | 31) సి | 38) సి |
| 5) బి | 11) ఎ | 18) డి | 25) సి | 32) డి | 39) ఎ |
| 6) ఎ | 12) సి | 19) సి | 26) ఎ | 33) సి | 40) బి |

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 26
**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13
**అర్హత:** సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 40
**కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న
**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 25
**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న
**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 16
**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు**
**ఖాళీలు:** 11
**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25
**వెబ్‌సైట్:** www.nalcoindia.com

ఆంధ్రజ్యోతి
17
నందిగామ
కృష్ణా ●శుక్రవారం 25 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

## ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై దాడులు దారుణం : రవీంద్రనాథ్

**నందిగామ:** ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై విద్యార్థి సంఘాలు దాడులు చేయడం దారుణమని కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ అన్నారు. ఇటీవల పలు పాఠశాలల యాజమాన్యాలపై విద్యార్థి సంఘాల నాయకులు చేసిన దాడులకు నిరసనగా గురువారం పట్టణంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి చిన్న విషయానికీ యాజమాన్యాలను విమర్శించడం, దాడులకు పాల్పడడం పరిపాటిగా మారిందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. విద్యా సంస్థల ప్రతినిధులు మేకల సీతారామ్‌ప్రసాద్, రామ్మోహన్, కోమటి రవి, వీరేష్, షేక్ ఆలీ, పూర్ణేష్, కిరణ్, మంగపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపాం

### మండల సమావేశంలో ఆర్‌అండ్‌బీ డీఈ మోహన్‌రావు

**వీరులపాడు:** మండలంలో 30 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బిరోడ్డు విస్తరణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆర్‌అండ్‌బీ డీఈ ఎం.మోహన్‌రావు తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ జయపాల్ అధ్యక్షతన జరిగింది. డీఈ మాట్లాడుతూ ఆర్‌అండ్‌డీ రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పొన్నవరం క్రాస్‌రోడ్డు నుంచి జమ్మవరం వరకు ఐదు కిలోమీటర్ల విస్తరణకు రూ.7.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయని, నెలలో రోడ్డు పూర్తవుతుందన్నారు.

కంచికచర్ల నుంచి ఎర్రుపాలెం వరకు 20 కిలోమీటర్లు, పల్లెంపల్లి నుంచి జమ్మవరం వరకు పది కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపామన్నారు. వెల్లంకి, దాచవరం రోడ్డు మరమ్మతులకు గుర్తైందని, చట్టన్నవరం వద్ద లోలెవల్ చప్టాకు మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో తోపాటు పలు శాఖలకు చెందిన అధికారులు సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, మండల ఎంపీటీసీ సంఘం నాయకులు వట్టికొండ చంద్రమోహన్, దుర్గాభవాని, వైస్ ఎంపీపీ వీరబాబు, తహసీల్దార్ రాజకుమారి, ఏపీవో రమాదేవి పాల్గొన్నారు.


ఎంపీపీ జయపాల్ అధ్యక్షతన జరిగే సమావేశంలో మాట్లాడుతున్న డీఈ మోహన్‌రావు

## వసతిగృహాల్లో అధ్వానంగా వసతులు

● కలెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల వినతి

**నందిగామ:** సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయని, తక్షణం చర్యలు చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు సోమేశ్వరరావు కలెక్టర్ లక్ష్మీకాంతంను కోరారు. జొన్నలగడ్డలో పల్లె నిద్రకు వచ్చిన ఆయనను బుధవారం బీసీ హాస్టల్‌లో కలసి పరిస్థితులను వివరించారు. మెనూ సరిగా అమలు కావడం లేదని, కాస్మోటిక్స్ చార్జీలు సరిగా పంపిణీ చేయడం లేదన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు లాల్ సలాం, అనిఫ్, జాన్‌సైదా, గోపి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

## గురుకుల పాఠశాలల పటిష్టతకు కృషి

● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ:** పేద, మధ్యతరగతి విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పట్టణంలోని ఎస్టీ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆధునిక వసతులు, మంచి విద్య అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అంకిత భావంతో చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎంఈవో బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య


మద్యం దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న చక్రాల బజార్ వాసులు

## సీఎం ఆదేశాలు.. ఎక్సైజ్ అధికారులు బేఖాతర్

### నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

**నందిగామ:** నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయవద్దంటూ సీఎం చంద్రబాబు ప్రకటించినా ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పట్టణంలోని చక్రాల బజార్ వాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రామన్నపేట రోడ్డులోని మద్యంషాపు ఏర్పాటును నిరసిస్తూ పది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలసి వినతి పత్రం కూడా అందజేశారు. అయినా షాపు ఏర్పాటు ప్రయత్నాలు విరమించకపోవ డంతో గురువారం మద్యం దుకాణం వద్ద ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు ఉంటే శాంతి భద్రతల విఘాతం ఏర్పడుతుందన్నారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి దుకాణం ఏర్పాటు నిలిపివేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. స్థానికులు భరణి, వెంకన్న, బండారు వెంకటేశ్వరరావు, స్వామి, దుద్దుకూరి శ్రీనివాసరావు, అన్సారి, మహిళలు పాల్గొన్నారు.


విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

## హైకోర్టు ఉత్తర్వులపై నిరసన

### విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**నందిగామ:** కేసుల రోజువారీ విచారణ వల్ల కక్షిదారులు, న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హైకోర్టు తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. రోజువారీ విచారణపై హైకోర్టు విడుదల చేసిన ఉత్తర్వులపై నిరసనగా న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ 2016 పూర్వం కేసులు రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు నిర్ణయించడం దారుణమన్నారు. తక్షణమే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. న్యాయవాదలు కన్నెకంటి జీవరత్నం, తలమాల డేవిడ్‌రాజు, వేల్పుల పరమేశ్వరరావు, టీవీఎస్ శర్మ పాల్గొన్నారు.

## ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు విశేష స్పందన

**నందిగామ:** రవాణాశాఖ ఉప కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్‌టీఏ కార్యాలయంలో ఆటోరిక్షా ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కోసం ఏర్పాటు చేసిన ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్‌టీవో డి.ఎస్.ఎన్. మూర్తి ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన మేళాకు 136 మంది డ్రైవర్లు హాజరయ్యారు. ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. మూర్తి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగియుండాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఐ నాయక్, పరిపాలనా విభాగం అధికారి శ్రీనివాసరావు పాలొన్నారు.


డ్రైవర్‌కు ఎల్‌ఎల్‌ఆర్ అందజేస్తున్న ఆర్టీవో మూర్తి

### హోమియో మందు పంపిణీ

**నందిగామ:** వర్షాకాలంలో విష జ్వరాలు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. ప్రముఖ హోమియో వైద్యుడు బొందలపాటి నరసింహారావు సౌజన్యంతో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విష జ్వరాల నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్లబ్ సభ్యులు దుడ్డు నాగేశ్వరరావు, జల్లా రవి, వైసీపీ నాయకులు మంగునూరి కొండారెడ్డి, రబ్బాని, విశ్వనాథపల్లి కృపారావు, కత్తురోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సాధారణ కార్యదర్శిగా వెంకటరమణ


నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

**కంచికచర్లరూరల్ :** భారతీయ జనతాపార్టీ జిల్లా సాధారణ కార్యదర్శిగా పరిటాలకు చెందిన మాగంటి వెంకట రమణ నియమితుల య్యారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమార స్వామి నియామక పత్రాన్ని వెంకట రమణకు అందజేశారు. పశ్చిమకృష్ణాలో బీజేపీ బలోపేతానికి స్థానిక నాయకుల సహకారాలతో కృషి చేస్తానని రమణ అన్నారు.

## ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై దాడులు దారుణం : రవీంద్రనాథ్

**నందిగామ:** ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై విద్యార్థి సంఘాలు దాడులు చేయడం దారుణమని కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ అన్నారు. ఇటీవల పలు పాఠశాలల యాజమాన్యాలపై విద్యార్థి సంఘాల నాయకులు చేసిన దాడులకు నిరసనగా గురువారం పట్టణంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి చిన్న విషయానికీ యాజమాన్యాలను విమర్శించడం, దాడులకు పాల్పడడం పరిపాటిగా మారిందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. విద్యా సంస్థల ప్రతినిధులు మేకల సీతారామ్‌ప్రసాద్, రామ్మోహన్, కోమటి రవి, వీరేష్, షేక్ ఆలీ, పూర్ణేష్, కిరణ్, మంగపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపాం

### మండల సమావేశంలో ఆర్‌అండ్‌బీ డీఈ మోహన్‌రావు

**వీరులపాడు:** మండలంలో 30 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బిరోడ్డు విస్తరణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆర్‌అండ్‌బీ డీఈ ఎం.మోహన్‌రావు తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ జయపాల్ అధ్యక్షతన జరిగింది. డీఈ మాట్లాడుతూ ఆర్‌అండ్‌డీ రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పొన్నవరం క్రాస్‌రోడ్డు నుంచి జమ్మవరం వరకు ఐదు కిలోమీటర్ల విస్తరణకు రూ.7.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయని, నెలలో రోడ్డు పూర్తవుతుందన్నారు.

కంచికచర్ల నుంచి ఎర్రుపాలెం వరకు 20 కిలోమీటర్లు, పల్లెంపల్లి నుంచి జమ్మవరం వరకు పది కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపామన్నారు. వెల్లంకి, దాచవరం రోడ్డు మరమ్మతులకు గురైందని, చట్టన్నవరం వద్ద లోలెవల్ చప్టాకు మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో తోపాటు పలు శాఖలకు చెందిన అధికారులు సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, మండల ఎంపీటీసీ సంఘం నాయకులు వట్టికొండ చంద్రమోహన్, దుర్గాభవాని, వైస్ ఎంపీపీ వీరబాబు, తహసీల్దార్ రాజకుమారి, ఏపీవో రమాదేవి పాల్గొన్నారు.


ఎంపీపీ జయపాల్ అధ్యక్షతన జరిగే సమావేశంలో మాట్లాడుతున్న డీఈ మోహన్‌రావు

## వసతిగృహాల్లో అధ్వానంగా వసతులు

**• కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి**

**నందిగామ:** సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయని, తక్షణం చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు సోమేశ్వరరావు కలెక్టర్ లక్ష్మీకాంతంను కోరారు. జొన్నలగడ్డలో పల్లె నిద్రకు వచ్చిన ఆయనను బుధవారం బీసీ హాస్టల్‌లో కలసి పరిస్థితులను వివరించారు. మెనూ సరిగా అమలు కావడం లేదని, కాస్మోటిక్స్ చార్జిలు సరిగా పంపిణీ చేయడం లేదన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు లాల్ సలాం, అనిఫ్, జాన్‌సైదా, గోపి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

## గురుకుల పాఠశాలల పటిష్టతకు కృషి

**• ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ:** పేద, మధ్యతరగతి విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పట్టణంలోని ఎస్టీ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆధునిక వసతులు, మంచి విద్య అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అంకిత భావంతో చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎంఈవో బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య



మద్యం దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న చక్రాల బజార్ వాసులు

## సీఎం ఆదేశాలు.. ఎక్సైజ్ అధికారులు బేఖాతర్

### నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

**నందిగామ:** నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయవద్దంటూ సీఎం చంద్రబాబు ప్రకటించినా ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పట్టణంలోని చక్రాల బజార్ వాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రామన్నపేట రోడ్డులోని మద్యంషాపు ఏర్పాటును నిరసిస్తూ పది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలసి వినతి పత్రం కూడా అందజేశారు. అయినా షాపు ఏర్పాటు ప్రయత్నాలు విరమించకపోవ డంతో గురువారం మద్యం దుకాణం వద్ద ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు ఉంటే శాంతి భద్రతల విఘాతం ఏర్పడుతుందన్నారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి దుకాణం ఏర్పాటు నిలిపివేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. స్థానికులు భరణి, వెంకన్న, బండారు వెంకటేశ్వరరావు, స్వామి, దుద్దుకూరి శ్రీనివాసరావు, అన్సారి, మహిళలు పాల్గొన్నారు.


విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

## హైకోర్టు ఉత్తర్వులపై నిరసన

### విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**నందిగామ:** కేసుల రోజువారీ విచారణ వల్ల కక్షిదారులు, న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హైకోర్టు తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. రోజువారీ విచారణపై హైకోర్టు విడుదల చేసిన ఉత్తర్వులపై నిరసనగా న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ 2016 పూర్వం కేసులు రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు నిర్ణయించడం దారుణమన్నారు. తక్షణమే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. న్యాయవాదలు కన్నెకంటి జీవరత్నం, తలమాల డేవిడ్‌రాజు, వేల్పుల పరమేశ్వరరావు, టీవీఎస్ శర్మ పాల్గొన్నారు.

## ఎల్ఎల్ఆర్ మేళాకు విశేష స్పందన

**నందిగామ:** రవాణాశాఖ ఉప కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్‌టీఏ కార్యాలయంలో ఆటోరిక్షా ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కోసం ఏర్పాటు చేసిన ఎల్ఎల్ఆర్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్‌టీవో డి.ఎస్.ఎన్. మూర్తి ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన మేళాకు 136 మంది డ్రైవర్లు హాజరయ్యారు. ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. మూర్తి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగియుండాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఐ నాయక్, పరిపాలనా విభాగం అధికారి శ్రీనివాసరావు పాలొన్నారు.


డ్రైవర్‌కు ఎల్ఎల్ఆర్ అందజేస్తున్న ఆర్టీవో మూర్తి

## హోమియో మందు పంపిణీ

**నందిగామ:** వర్షాకాలంలో విష జ్వరాలు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. ప్రముఖ హోమియో వైద్యుడు బొందలపాటి నరసింహారావు సౌజన్యంతో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విష జ్వరాల నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్లబ్ సభ్యులు దుడ్డు నాగేశ్వరరావు, జల్లా రవి, వైసీపీ నాయకులు మంగునూరి కొండారెడ్డి, రబ్బాని, విశ్వనాథపల్లి కృపారావు, కత్తురోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సాధారణ కార్యదర్శిగా వెంకటరమణ


నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

**కంచికచర్లరూరల్ :** భారతీయ జనతాపార్టీ జిల్లా సాధారణ కార్యదర్శిగా పరిటాలకు చెందిన మాగంటి వెంకట రమణ నియమితులయ్యారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి నియామక పత్రాన్ని వెంకట రమణకు అందజేశారు. పశ్చిమకృష్ణాలో బీజేపీ బలోపేతానికి స్థానిక నాయకుల సహకారాలతో కృషి చేస్తానని రమణ అన్నారు.

ఆంధ్రజ్యోతి

# నందిగామ

5

కృష్ణా ●శుక్రవారం 25 ఆగస్టు 2017

నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

**నందిగామలో సినిమాలు**

లక్ష్మీప్రసన్న : అర్జున్‌రెడ్డి
విజయ : వీఐపీ-2
మయూరి : వివేకం
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : వివేకం
స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : అర్జున్‌రెడ్డి

**గ్యాస్ సమాచారం**

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ బుకింగ్ నెం. |
|---|---|---|---|
| హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల) | 23 వరకు | 273234 | 9666023456 |
| ఇండేన్ గ్యాస్(నందిగామ) | 23 వరకు | 275238 | 9848824365 |



వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు ప్రమీలరాణి



కంచికచర్లలో ఎస్సై ఈశ్వరరావు



వివిధ ఆకృతుల్లో గణనాథులు



నారాయణ పాఠశాలలో గణపతికి చిన్నారుల పూజ

# వినాయక చవితి సందడి

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య**

**నందిగామ:** నియోజకవర్గ వర్గ ప్రజలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. గాంధీ సెంటర్‌లో గురువారం పర్యావరణ ప్రేమికుడు రామిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పట్టణంలో చవితి సందడి నెలకొంది. జోరున వర్షం పడుతున్నప్పటికీ గురువారం భక్తులు బొజ్జ గణపయ్య పూజకు ఏర్పాట్లు చేసున్నారు. పట్టణంలోని పలు కూడళ్లలో భారీ గణనాథులకు పూజలు నిర్వహించేందుకు పెద్దయెత్తున ఏర్పాట్లు చేసున్నారు. వాసవీ మార్కెట్, మెయిన్ బజార్, గీతామందిరం, ముక్కోటి మహామండపం, రైతుపేటల్లో ఏర్పాట్లు చేసున్నారు. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయన్న వాతావరణ హెచ్చరికలతో అప్రమత్తమైన నిర్వాహకులు వాటర్ ప్రూఫ్ టెంట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో పత్రి, పూలు, పండ్లు, వినాయక ప్రతిమ వ్యాపారం జోరుగా సాగుతోంది.

● **కంచికచర్లరూరల్:** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఎస్సై కె.ఈశ్వరరావు అన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో గురువారం విఘ్నేశ్వరాలయం వద్ద మట్టి గణేష్ ప్రతిమలను ఉచితంగా భక్తులకు అందజేశారు. సంఘం కార్యదర్శి ముండ్లపాటి పోతురాజు, సి.హచ్.నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, బి.వి.సర్వేశ్వరరావు, బొల్లం కృష్ణమూర్తి, వేమా రామసుబ్బారావు, గోగినేని గోపాలకృష్ణయ్య, వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అక్షరా టెక్నో పాఠశాల యాజమాన్యం గురువారం కంచికచర్ల పోలీస్ స్టేషన్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులతోపాటు పూజా సామగ్రిని ఉచితంగా అందచేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఎస్సై ఈశ్వరరావు అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

● **నందిగామరూరల్:** ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించి ప్రకృతిని కాపాడుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు కొవెలమూడి ప్రమీలారాణి కోరారు. మూడువేల మట్టి ప్రతిమలను గురువారం ఆమె పంపిణీ చేశారు. ఐదురోజులుగారామలింగేశ్వర నగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయప్రాంగణంలో మట్టి వినాయకుడి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు.

పల్లగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో మట్టి వినాయకుడి ప్రతిమలను పూజించాలని విద్యార్థులు వినాయకుడి వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ప్రకృతిని కాపాడాలని కొండూరు సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు అన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం కొండూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రజలకు, విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

## క్రీమీలేయర్ ఎత్తివేతపై హర్షం

**నందిగామరూరల్:** బీసీలకు మాత్రమే క్రీమీలేయర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటి అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ అన్నారు. విలేకర్లతో గురువారం మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు ఆర్.కృష్ణయ్య పోరాటం చేస్తున్నారని, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టులో తీసుకున్న నిర్ణయం శుభపరిణామమన్నారు.

## రైతుబజార్ల ధరలు

| | నందిగామ | కంచికచర్ల |
|---|---|---|
| టమాటో | 36 | 36 |
| వంగ | 24 | 24 |
| బెండ | 16 | 16 |
| పచ్చిమిర్చి | 15 | 15 |
| బజ్జీ మిర్చి | 22 | 22 |
| కాకర | 12 | 11 |
| బీర | 14 | 14 |
| కాలిఫ్లవర్ | 19 | 17 |
| క్యాబేజి | 19 | 19 |
| క్యారెట్ | 45 | 45 |
| దొండ | 16 | 17 |
| బంగాళ దుంప | 14 | 14 |
| ఉల్లిపాయలు | 23 | 21 |
| గోరు చిక్కుళ్లు | 20 | 20 |
| దోస | 10 | 10 |
| సొరకాయ | 8 | 10 |
| అరటికాయ | 8 | 8 |
| చామ దుంప | 26 | 25 |
| మునగకాయ | 5 | 5 |
| కంద | 25 | 26 |
| బీట్‌రూట్ | 22 | 22 |
| కీరదోస | 18 | 18 |
| బీన్స్ | 54 | 55 |
| కాప్సికం | 46 | 46 |
| చిలకడ దుంప | 22 | 25 |

## అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలి

**నందిగామ:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా నాయకుడు చిగురుపాటి కుమారస్వామి కోరారు. ఆర్‌అండ్‌బీ బంగ్లాలో బీజేపీ నియోజకవర్గ సమావేశం గురువారం జరిగింది. కుమారస్వామి మాట్లాడుతూ 28న షా పర్యటనకు ప్రతి ఒక్క కార్యకర్త హాజరు కావాలని కోరారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గుంటి నరసింహారావు, మారం వెంకటేశ్వరరావు, ముక్కపాటి నరసింహారావు, వందేమాతరం అశోక్, షేక్ బాబి, శ్రీనివాసరావు, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**నందిగామరూరల్:** పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ అన్నారు. మాగల్లు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలువురు దాతలు ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో టైలు, బెల్ట్‌లు, స్కూలు బ్యాగ్‌లు అందజేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తహసీల్దార్ శ్రీరామకృష్ణ, సీడీపీవో లక్ష్మీభార్గవి, సూపర్‌వైజర్ రేవతి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు

**కంచికచర్లరూరల్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఏడుగురు నిందితులకు గురువారం నందిగామ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.ప్రభాకర్ జైలుశిక్ష విధించినట్టు ఎస్సై ఈశ్వరరావు తెలిపారు. ఏడుగురిలో ఇద్దరికి వారం, మరో ఇద్దరికి రెండు రోజులు, మిగిలిన ముగ్గురికి ఒక్కొక్క రోజు జైలు శిక్ష విధించారని చెప్పారు.

## పత్తికి వేరుకుళ్లు తెగులు : ఏవో

**కంచికచర్ల:** అధిక వర్షాల వల్ల కంచికచర్ల మండలంలో పత్తికి వేరుకుళ్లు తెగులు ఉధృతంగా సోకినట్టు మండల వ్యవసాయాధికారి ఆర్.సురేష్ తెలిపారు. అధిక వర్షాల వల్ల పత్తి వేర్లు కుళ్లిపోయి నిలువునా దెబ్బతింటున్నాయి. ఏవో సురేష్ గురువారం కీసర, కంచికచర్ల, మోగులూరు తదితర గ్రామాల్లో పర్యటించి పత్తి పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేరుకుళ్లు తెగులు నివారణకు ఎకరాకు కార్బెంజిడమ్ రెండు వందల గ్రాములు లేదా, కాపర్ ఆక్సిక్లోరైడ్ ఆరు వందల గ్రాముల మందును పత్తి మొదళ్లు తడిచేటట్టుగా పిచికారి చేయాలన్నారు. ఎకరానికి ట్రైకోడెర్మా నిరిడి రెండు కిలోలు పత్తి సాళ్ల మధ్యలో వేయాలని సూచించారు.



కీసరలో తెగులు సోకిన పత్తి పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో సురేష్

# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచిన రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరకు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర
24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సాం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషెల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగుళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సాం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగుళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 20) డి | 27) ఎ | 34) సి |
| | | 14) సి | 21) బి | 28) సి | 35) సి |
| 1) డి | 7) ఎ | 15) బి | 22) ఎ | 29) బి | 36) డి |
| 2) సి | 8) బి | 16) ఎ | 23) డి | 30) సి | 37) డి |
| 3) బి | 9) ఎ | 17) బి | 24) సి | 31) సి | 38) సి |
| 4) సి | 10) బి | 18) డి | 25) సి | 32) డి | 39) ఎ |
| 5) బి | 11) ఎ | 19) సి | 26) ఎ | 33) సి | 40) బి |
| 6) ఎ | 12) సి | | | | |

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 26
**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13
**అర్హత:** సీఏ/ సీఏంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 40
**కాంట్రాక్ట్ వ్యవధి:** ఐదేళ్లు
**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఏటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న
**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఏఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 25
**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(అగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంపిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ అగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియాలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న
**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 16
**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు**
**ఖాళీలు:** 11
**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25
**వెబ్‌సైట్:** www.nalcoindia.com

## సినిమాలు

| | |
|---|---|
| కమల | అర్జున్‌రెడ్డి |
| నటరాజ్ ఏసీ | వివేకం |
| సాయికృప | నేనేరాజు నేనేమంత్రి |

## జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

| | |
|---|---|
| బంగారం | రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా) |
| | రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా) |
| వెండి | రూ.40,000 (కేజీ) |

## కె.అగ్రహారంలో రెవెన్యూ గ్రామసభ


మాట్లాడుతున్న కొండలరావు

**జగ్గయ్యపేటరూరల్ :** రైతులు భూములకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని భద్రపరుచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ కొండలరావు సూచించారు. మండలంలోని కె.అగ్రహారం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. రైతులకు పాస్‌పుస్తకాలు, అడంగళ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎల్‌ఎల్‌ఆర్ మేళాలో రికార్డుల పరిశీలన



**జగ్గయ్యపేటరూరల్ :** జగ్గయ్యపేట రవాణాశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎల్‌ఎల్‌ఆర్ మేళాలో 123 మంది లెసెన్సులకు దరఖాస్తులు అందచేశారని బ్రేక్ ఇన్స్‌పెక్టర్ ఎంవీఎన్‌రాజు తెలిపారు. లెర్నింగ్ లైసెన్సులు అందచేయడం జరిగిందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

**జగ్గయ్యపేటరూరల్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహన చోదకులతోపాటు ఎదురుగా వచ్చే వారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని చిల్లకల్లు టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్ అన్నారు. బుధవారం రాత్రి చిల్లకల్లు సెంటర్‌లో జీఆంఎర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో రోడ్డు ప్రమాదాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులతోపాటు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణమేళా..

**జగ్గయ్యపేటరూరల్ :** చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు గురువారం నిర్వహించిన రుణమేళాలో 305 మంది లబ్ధిదారుల దరఖాస్తులను ఆయా బ్యాంక్‌ల మేనేజర్లు, ఎంపీడీవో ప్రసాద్ పరిశీలించారు. ఎస్‌బీఐ, ఇండియన్ బ్యాంక్, కేడీసీసీ, ఆంధ్రాబ్యాంక్, సెంట్రల్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా మేనేజర్లు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎస్‌లో ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ



**జగ్గయ్యపేట :** స్థానిక ఎస్జీఎస్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం, పీజీ విద్యార్థులకు గురువారం సాఫ్ట్, అనలిటికల్ స్కిల్స్‌పై సంస్థ ట్రైనర్ ప్రభాకరరావు శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసిందని ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. పీజీ డైరెక్టర్ జీడీవీ ప్రసాద్, హసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ప్రారంభం



**జగ్గయ్యపేట :** వీఎస్పీ టౌన్‌షిప్‌లో జేడీఏవీ పబ్లిక్‌స్కూల్‌లో రూ.3.50లక్షలతో ఏర్పాటుచేసిన రెండు డిజిటల్ తరగతి గదులను వీఎస్పీ ఇన్‌చార్జ్ ఏజీఎం శివప్రసాద్ గురువారం ప్రారంభించారు. సంప్రదాయ బోధనకు భిన్నంగా దృశ్య, శ్రవణ విధానంలో బోధనకు యాజమాన్యం ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. అన్నితరగతులకు దశల వారీగా డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదనరావు, పేరెంట్స్ కమిటీ సభ్యుడు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో వినాయకచవితి



**పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో వినాయక చవితి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీప్రైమరి విద్యార్థులచే శివపార్వతులు, గణేష్‌తోపాటు కుమారస్వామి, వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వినాయక చవితి ప్రాధాన్యను ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో డీన్ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఇళ్ల వద్ద చేసిన పలు వంటకాలను పాఠశాలలో ప్రత్యేక వేదిక వద్ద ప్రదర్శనగా ఉంచారు.

# సమయపాలన పాటించండి

● రేషన్ డీలర్లకు తహసీల్దార్ ఆదేశం


మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాదరావు

**వత్సవాయి :** రేషన్‌షాపు డీలర్లు సమయవేళలు తప్పనిసరిగా పాటించాలని తహీసల్దార్ ప్రసాదరావు ఆదేశించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మండల ఫుడ్ కమిటీ సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18972 తెల్లరేషన్ కార్డులు, 1199 అంత్యోదయకార్డులు, అన్నపూర్ణకార్డు ఒకటి లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరికి 41 రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ జరుగుతుందని చెప్పారు. 19565 గ్యాస్ కనెక్షన్లలో 854 దీపం పథకం ఉన్నట్లు చెప్పారు. రేషన్ డీలర్లు ప్రతినెల ఒకటోతేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకుల పంపిణీ, 16 నుంచి 20వ తేదీ వరకు రేషన్ తీసుకువెళ్లని వారిని గుర్తించి తిరిగి 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి సరుకు వివరాలు షాపులో బోర్డుపై ఎప్పటికప్పుడు సూచించాలన్నారు. ఎలక్ట్రిక్ కాటాలు కాకుండా కొలతలతో రేషన్ పంపిణీ చేస్తే సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు స్వీకరించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పీడీఎస్‌డీటీ రమేష్, ఆర్ఐ గోపాల్, డీలర్లు, వీఆర్‌వోలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిబంధనలు విస్మరిస్తే కఠిన చర్యలు

**వత్సవాయి :** వినాయక పందిళ్ల వద్ద అశ్లీల పాటలు, డ్యాన్సులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ప్రసాదరావు హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భక్తుల హక్కులకు ఎవరు భంగం కలిగించరాదన్నారు. ప్రసాదం పంపిణీలో కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైకులు, డీజేలు ఏర్పాటు చేసుకునే భక్తులు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జేవీ రమణ, బీజేపీ విజయవాడ పార్లమెంటరీ ఇన్‌చార్జి మన్నె శ్రీనివాసరావు, జగ్గయ్యపేట డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ కార్యదర్శి కేఆర్ భరద్వాజ్, వి.భార్గవ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పెనుగంచిప్రోలులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఎంపీపీ వెల్దిజ్యోతి, జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి తదితరులు

## నైతిక విలువలతో కూడిన విద్య బోధించాలి

**పెనుగంచిప్రోలు :** విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల నుంచి బదిలీ అయిన 24మంది ఉపాధ్యాయులకు పంచాయతీ సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం, వీడ్కోలు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారెందరో ఉన్నతస్థానాల్లో ఉంటున్నారని, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ, కార్యదర్శి ఎంవైదార్‌ఎలను ఎమ్మెల్సీ అభినందించారు. పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

**జగ్గయ్యపేట :** పట్టణంలో మైనార్టీ రుణ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం స్థానిక ఎస్వీఎస్ కల్యాణ మండపంలో గురువారం జరిగింది. వివిధ బ్యాంకుల నుంచి అధికారులు, కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. పురపాలక సంఘ కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, కొర్రకూటి సైదులు, కటికల అనిల్‌కుమార్, మారేపల్లి శౌరి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ తదితరులు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశాల మేరకు వచ్చి పరిశీలించారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సత్తార్ మైనార్టీలకు రుణాలు మంజూరు చేసిన బ్యాంకు మేనేజర్లకు ముస్లింల తరపున పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గత రెండేళ్లగా ఒక్క మైనార్టీకి సబ్సిడి రుణం మంజూరు చేయని ఎస్‌బీహెచ్ అధికార్లకు నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు.

## కాకినాడ ప్రచారంలో తాతయ్య, ఉదయభాను..

**జగ్గయ్యపేట :** నియోజకవర్గ ముఖ్య నేతలు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభానులు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో తలమునకలయ్యారు. వినాయక చవితికి ఎప్పుడూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే నేతలు కాకినాడలో కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. గురువారం తాతయ్య మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ప్రచారం నిర్వహించారు.

## గిరిజన గురుకుల ప్రిన్సిపాల్‌కు సత్కారం


ప్రిన్సిపాల్ దేవరాజ్‌ను సత్కరిస్తున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు

**జగ్గయ్యపేట :** స్థానిక గిరిజన గురుకుల పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ జాన్సన్ దేవరాజ్‌ను పాఠశాల పేరెంట్స్ కమిటీ గురువారం ఘనంగా సత్కరించింది. గురువారం జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రులు స్కూల్ నిర్వహణపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వ గురుకులాల పట్ల ఉన్న చులకన భావం పోగొట్టారని ప్రిన్సిపాల్‌ను సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఈ ఏడాది నూరుశాతం విద్యార్థుల నమోదుతో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందని, స్వీకారం కార్యక్రమం ద్వారా పాఠశాల భవనాన్ని చక్కగా తీర్చిదిద్దినందుకు కలెక్టర్ లక్ష్మీకాంతం స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రత్యేక ప్రశంసాపత్రం అందచేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు ఏ.రమేష్, ఏ.గోవిందు, ఏ దుర్గారావు, బి.మీట్యానాయక్, బి.రాములు నాయక్, జి.చందు, పాస్టర్ ఆదామ్ తదితరులు ప్రిన్సిపాల్‌ను సత్కరించగా, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుబజార్ ధరలు

| | | | |
|---|---|---|---|
| టమాటో (కిలో) | రూ.36 | ఆకుకూరలు | 2.50 |
| వంగ | 25 | కంద | 25 |
| వంగ (గుండ్రం) | 20 | బీట్‌రూట్ | 22 |
| బెండ | 17 | కీర దోస | 18 |
| పచ్చిమిర్చి | 16 | ఫ్రెంచ్ బీన్స్ | 54 |
| బజ్జి మిర్చి | 24 | కాప్సికం | 46 |
| కాకర | 14 | అకాకర | 130 |
| బీర | 14 | కూర గుమ్మడి | 16 |
| క్యాబేజి | 20 | బూడిద గుమ్మడి | 16 |
| క్యారెట్ | 44 | చిలకడదుంప | 22 |
| దొండ | 16 | విడి గోంగూర | 40 |
| బంగాళాదుంప | 14 | నిమ్మకాయలు (పెద్దవి/చిన్నవి) | 16/14 |
| ఉల్లిపాయలు | 24 | బొప్పాయి | 22 |
| గోరుచిక్కుళ్లు | 22 | కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) | 12/6 |
| దోస | 10 | పొదీన (పెద్దది/చిన్నది) | 7/3 |
| సొర | 8/7 | ముల్లంగి దుంప | 8 |
| పొట్ల | 20 | పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) | 10/8 |
| అరటి (పెద్దది/చిన్నది) | 7/6 | | |
| చిక్కుళ్లు | 40/30 | | |
| చామ దుంప | 25 | | |
| మునగ | 5/4 | | |

కోడిగుడ్డు - 1 3.85

## గ్యాస్ సమాచారం

**లక్ష్మిగ్యాస్ ఏజన్సీ:** 24వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

**వైష్ణవి గ్యాస్ ఏజన్సీ:** 24వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

## సినిమాలు

**ద్వారకా -** నేనేరాజు-నేనేమంత్రి
**తిరుమల -**వివేకం
**సత్యనారాయణ -** జైజానకినాయక
**మినీసత్యనారాయణ -** ఫిదా

# శిధిలావస్థలో రంగంపేట పాఠశాల

- శ్లాబు, ఫ్లోరింగ్ ధ్వంసం ● గదుల్లో వర్షం ● ప్రమాదం అంచున భవనం
- భయం గుప్పెట్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు
- స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు

(ముసునూరు)

మండలంలోని బలివేగ్రామశివారు రంగంపేట మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం శిధిలావస్థకు చేరి ఏక్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం గుప్పెట్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు గడుపుతున్నారు. 1వ తరగతినుంచి 5వ తరగతివరకు 27మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో ఉన్నారు. శ్లాబుపెచ్చులూడి పడటం, వర్షంవస్తే శ్లాబునాని వర్షపునీరు పాఠశాలలోకి నేరుగాపడటంతో విద్యార్థులు కూర్చొనే పరిస్థితి లేదు. అలాగే తరగతిగదుల్లోని ఫ్లోరింగ్ ధ్వంసమై ఇసుకబయటకు కనిపించడంతో పాటు కిటికీలు, దర్వాజాలు పోర్టుకో భాగాల్లో కాంక్రీట్ ఊడిపోయి ఇనుపచువ్వలు దర్శనమిస్తున్నారు. దీంతో కొద్దిపాటి వర్షానికే పాఠశాల పూర్తిగా తడుస్తుండటంతో ఏ సమయంలో భవనం కూలిపోతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నామంటూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. సర్వశిక్షాఅభయాన్, రాజీవ్‌విద్యామిషన్ వంటి ఎన్నోపథకాలు ఉన్నప్పటికీ పాఠశాలకు అవసరమైన నిధులు మంజూరు చేయటం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పాఠశాల భవనం శిధిలావస్థకు చేరిందని, నూతన భవనాన్ని నిర్మించాలని గత నాలుగేళ్ళుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని, పట్టించుకునే నాథుడు కరువయ్యాడని విద్యార్థుల తల్లిదండ్రు లు, గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల భవనం మరింత శిథిలావస్థకు చేరుకుని, వర్షంనీటితో నిండిపోవడంతో పాఠశాల పలుమార్లు మూసివేసిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. దీంతో పిల్లలభవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే నూతనభవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.



శిధిలావస్థకు చేరుకున్న రంగంపేట పాఠశాల

### పిల్లలను పంపాలంటే భయమేస్తోంది
### విద్యార్థి తండ్రి వెంకయ్య



గత మూడుసంవత్సరాలుగా వర్షంపడినప్పుడల్లా పాఠశాల మూసివేసే పరిస్థితి నెలకొంది. పాఠశాల శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో పాఠశాలకు పిల్లలను పంపాలంటే భయమేస్తోంది.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాం: ఎంఈవో శాంతభూషణం

బలివేశివారు రంగంపేట ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. ప్రత్యామ్నాయంగా విద్యార్థులకు తరగతులను గ్రామంలోవున్న ప్రభుత్వభవనంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



## సబ్సిడీపై ఆటో అందజేత

**నూజివీడు:** నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం ఎస్సీకార్పొరేషన్ ద్వారా సబ్సిడీపైమంజూరైన ఆటోను పార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు లబ్దిదారునికి అందించారు. రూ.2లక్షల కార్పొరేషన్ రుణంతో బేతే నాగేశ్వరరావుకు ఆటోను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు లాయర్‌కుమార్, కార్యదర్శి మోచర్లకృష్ణంరాజు, 30వవార్డు కౌన్సిలర్ రాజ్‌కుమార్, బీసీసెల్ అధ్యక్షుడు తలపంటి రాజశేఖర్, పాల్గొన్నారు.



## ఎంఈవోకు ఘన సన్మానం

**నూజివీడు రూరల్:** రామన్నగూడెం పౌల్ట్రీకాంప్లెక్స్‌యూత్ ఆధ్వర్యంలో గురువారం ఎంఈవో ఆర్.ఎస్.వి ప్రసాద్‌కు ఘనసన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంఈవోగా ప్రసాద్ సేవలు మరువలేనివన్నారు. రామన్నగూడెం పౌల్ట్రీయూత్, ఎంపీయూపీ పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు ప్రసాద్‌ను దుశ్శాలువా కప్పి గజమాలతో సత్కరించి, మెమోంటోను బహుకరించారు. విద్యాశాఖ అధికారిగానే కాకుండా రామన్నగూడెం గ్రామప్రత్యేక అధికారిగా గ్రామాభివృద్ధికి సహకరించినందుకు ఎంఈవోకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయసంఘం నాయకులు జగదీష్, కె.సురేష్, రామన్నగూడెం యూత్‌ప్రసిడెంట్ జోసఫ్‌తంబి, వేణు, కె.రాజేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



నృత్యాలతో ఉర్రూతలూగిస్తున్న విద్యార్థినులు



బహుమతి ప్రదానం చేస్తున్న కళాశాల డైరెక్టర్ రవిబాబు

## సందడిగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**నూజివీడు టౌన్:** నూజివీడు సిద్ధార్థ డిగ్రీకళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ రవిబాబు ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్సుల్లో ఏ విధంగా తర్ఫీదుపొందితే బెటర్‌గా రాణిస్తామనేది సీనియర్లనుంచి నేర్చుకోవాలన్నారు. అదేవిధంగా ఏ విద్యాభ్యాసంలోనైనా 50నుంచి 60శాతం మాత్రమే అధ్యాపకుల బోధన ఉంటుందని, మిగిలినది విద్యార్థులు పరిశీలనాత్మక అభ్యాసనం ద్వారానే నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కోకిలమ్మ అంటూ తేజ, ప్రసన్న, మువ్వగోపాలం అంటూ ఆయేషా, ప్రశాంతిలు చేసిన నృత్యాలు విద్యార్థినీ విద్యార్థులను కేరింతలు కొట్టించాయి.

## గుడిపాడు ఊరచెరువు మట్టి అక్రమంగా తరలింపు

**ముసునూరు:** గుడిపాడు గ్రామంలోని ఊరచెరువు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా బుధవారం రాత్రి ఇటుక రాయిబట్టీకి అక్రమంగామట్టిని తరలించారు. దీనిపై గురువారం గ్రామస్థులు, నాయకులు స్థానిక తహసీల్దార్ కె.బిసీతారామ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూఅధికారులు, అక్రమ మట్టిని తరలించిన ఊరచెరువులోని గోతులను పరిశీలించడంతో పాటు ఇటుకరాయిబట్టీలకు తోలిన మట్టిగుట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేకుండా విచ్చలవిడిగా చెరువుల్లోని మట్టిని రాత్రిసమయాల్లో తరలిస్తున్నారని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని గ్రామస్థులు, పలువురు నాయకులు ఆరోపించారు. దీని పై తహసీల్దార్ కె.బిసీతారామ్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులనుంచి అక్రమంగా మట్టిని తరలిస్తే వారి పై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి పనులు మరలా పునరావృతం అయితే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.



ఇటుక రాయిబట్టీకి అక్రమంగా తోలిన మట్టి

## రహదారి గండి పరిశీలన

**ముసునూరు:** బలివేతమ్మిలేరు పైకృష్ణా - పశ్చిమగోదావరి జిల్లాలను కలుపుతూ వేసిన తాత్కాలిక రహదారికి ఇటీవల కురిసిన వర్షాలకు గండిపడగా, గురువారం తహసీల్దార్ కె.బిసీతారామ్, టీడీపీ నాయకులు అట్లూరిరమేష్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా అట్లూరిరమేష్ మాట్లాడుతూ ఈ తాత్కాలిక రహదారికి పోలవరం కాలువకు వేసిన హెవీ తూరలను వేసి రహదారికి కాంక్రీట్ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే హైలెవల్‌బ్రిడ్జి నిర్మాణానికి ప్రజాప్రతినిధులతో, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే నిధులు మంజూరుచేసేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలివే ఆలయఛైర్మన్ మానం గంటేశ్వరరావు పాల్గొన్నారు.



గండిని పరిశీలిస్తున్న అట్లూరి రమేష్, తహసీల్దార్



## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నూజివీడు రూర ల్:** పోలసానపల్లి పాఠశాల లో పనిచేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యా యులను గురువారం సర్పంచ్ పద్మ, పాఠశాల సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ అజయ్‌కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇంటర్వ్యూ

## పారిశుధ్య మెరుగుకు చర్యలు

### ఈవోపీఆర్డీ శంకర్‌రావు



(ముసునూరు)

**ప్రశ్న:** గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో జ్వరాలు ఎక్కువగా వున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఏం చర్యలు తీసుకుం టున్నారు?

**జ:** గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం. కార్యదర్శుల కొరతవల్ల కొన్నిగ్రామాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉన్నమాటవాస్తవమే. ముఖ్యంగా డ్రెయినేజీలు, మురుగుగుంతల్లో నీరునిల్వలు, దోమలనివారణ తదితర అంశాల పై ప్రత్యేకదృష్టిసారించి పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రశ్న:** సాలిడ్ వెల్త్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ సెంటర్ ఎందుకు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు? చెత్తసేకరణ కొన్నిప్రాంతాల్లోనే జరుగుతోంది?

**జ:** చెత్తనుంచి సంపద సృష్టించేకేంద్రాన్ని నెలాఖరులోగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికి 200 కుటుంబాలకు 400 ప్లాస్టిక్‌బుట్టలను అందించాం.

**ప్రశ్న:** పలుగ్రామాల్లో పంచాయతీస్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి? వీటి పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**జ:** పంచాయతీ స్థలాలు ఆక్రమణకు గురైనమాటవాస్తవమే. తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళి ఆక్రమణలు త్వరలోనే తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

## రైతుబజార్ ధరలు

| | | |
|---|---|---|
| వంగ - రూ. 23 | పచ్చిమిర్చి - రూ.17 | కంద - రూ.28 |
| బెండ - రూ. 23 | బంగాళదుంప - రూ.16 | క్యారెట్ - రూ.28 |
| బీర - రూ.15 | చామదుంప - రూ.29 | దొండ - రూ.15 |
| కాకర - రూ.12 | ఉల్లిపాయలు - రూ.24 | ఆకుకూర కట్టలు - రూ.2 |
| టమాట - రూ.38 | దోస - రూ.13 | చిక్కుడు - రూ.33 |
| | | బీట్‌రూట్ -25 |
| | | బీన్స్ - రూ.60 |

## దరఖాస్తుల వెల్లువ

**నూజివీడు టౌన్:** పట్టణంలో నిర్వహించిన కార్పొరేషన్ రుణమేళాకు దరఖాస్తుదారులు పోటెత్తారు. నూజివీడు మున్సిపల్‌పరిధిలో గురువారం ఇంటర్వ్యూలను నిర్వహించారు.



చెక్‌డ్యాంను ప్రారంభిస్తున్న ఎంపీడీవో అనురాధ

## చెక్‌డ్యాం ప్రారంభం

**నూజివీడు రూరల్:** రావిచర్ల గ్రామ సరిహద్దులోని ఊటవాగుపై కోస్టల్‌లోకల్ ఏరియాబ్యాంకు ఆధ్వర్యంలో రూ.3లక్షలతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను గురువారం ఎంపీడీవో పి.అనురాధ ప్రారంభించారు. కోస్టల్‌బ్యాంకు ఆధ్వర్యంలో చెక్‌డ్యామ్‌నిర్మాణం చేయటం అభినందనీయమన్నారు. అనంతరం కోస్టల్‌బ్యాంకు ఏరియా జనరల్‌మేనేజరు ఎన్.సాంబశివరావు మాట్లాడుతూ నూజివీడుపరిధిలో ఏడుగ్రామాల్లో 10నీటికుంతలను కోస్టల్‌బ్యాంకు ఆధ్వర్యంలో నిర్మించటంతో పాటు రెండుచెక్‌డ్యామ్‌ల నిర్మించామన్నారు.. సామాజిక దృక్పథంగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని బ్యాంకు చేపట్టడం అభినందనీయమని సర్పంచ్ కాపాశ్రీనివాసరావు అన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడి కల్యాణం

**నూజివీడు రూరల్:** రావిచర్ల గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం శ్రీకృష్ణుడి కల్యాణాన్ని అశేష భక్తగణం పాల్గొనగా గ్రామసర్పంచ్ కాపాశ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

**చాట్రాయి:** స్మార్ట్‌విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్డీవో నాగేశ్వరరావుగురువారం చాట్రాయి మాలపల్లి అంగన్‌వాడీకేంద్రాన్ని తనిఖీ చేశారు.అన్నఅమృతహస్తం అమలుతీరు, చిన్నారుల హాజరు మొదలైన రికార్డులు పరిశీలించారు.

## రైతులకు అధునాతన పంపుసెట్లు అందిస్తాం

**చాట్రాయి:** రైతుల వద్దవున్నపాత వ్యవసాయ మోటారు పంపుసెట్లు తీసుకుని అధునాతన సిఆర్‌ఐ పంపుసెట్లు అందజేస్తామని ఏపీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ సంజయ్‌కుమార్ చెప్పారు. చాట్రాయి పంచాయతీ కార్యాలయంలో గురువారం అధునాతన పంపుసెట్ల పంపిణీపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు.

## మల్లయ్యస్వామి హుండీ లెక్కింపు

**విస్సన్నపేట:** కొండపర్వ మల్లయ్యస్వామికి భక్తులు సమర్పించే కానుకల హుండీలు ఆరింటిని ఎస్సై, తహసీల్దార్ రాజ్యలక్ష్మి సమక్షంలో వీఆర్వోలు ఆధ్వర్యంలో లెక్కించగా. రూ.1,98,051లు భక్తులు సమర్పించినట్లుగా అధికారులు లెక్కించారు



పల్లెనిద్రలో రావిచర్ల ప్రజలతో ప్రభుత్వఅధికారులు

## రావిచర్లలో పల్లెనిద్ర

**నూజివీడు రూరల్:** గ్రామాల్లోని సమస్యలను ఉన్నతాధికారులకు వివేదించేందుకు రావిచర్ల గ్రామంలో ఎంపీడీవో పి.అనురాధ గురువారం పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీరోడ్లు, అంగన్‌వాడీకేంద్రాలు, ప్రభుత్వపాఠశాలలు, ఆరోగ్యసబ్‌సెంటర్లను తనిఖీచేయడంతో పాటు గ్రామంలో పలు సమస్యలను మండలస్థాయి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లుపక్కన పేడకుప్పలు తొలగించాలని, డ్రైన్‌లపూడి కతీత, కచ్చాడ్రెయిన్‌ల నిర్మాణం చేపట్టాలని ప్రజలనుంచి అర్జీలు అందించారు. అదేవిధంగా రావిచర్ల గ్రామాన్ని రెవెన్యూగ్రామంగా మార్చాలని సర్పంచ్ కాపాశ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎనిగళ్ళ సాంబశివరావు, తహసీల్దార్ డి.వనజాక్షి, ఎంపీడీవోలకు అర్జీలను అందజేశారు.

# దాతలకు ఘన సన్మానం



దాతలను సన్మానిస్తున్న ఆలయకమిటీ సభ్యులు, అధికారులు

### బలివే శ్రీరామలింగేశ్వరస్వామి అలయంలో దుశ్శాలువాలతో సత్కారం

**ముసునూరు:** బలివేశ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పడిన దాతలను ఆలయకమిటీసభ్యులు, దేవాదాయ అధికారులు గురువారం ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయఛైర్మన్ మానం గంటేశ్వరరావు, ఆలయ ఈవో నాగసురేష్ మాట్లాడుతూ స్వామివారి ఆలయ ప్రాంగణంలో అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారి ఆలయాన్ని రూ.12లక్షలతో నిర్మించగా అమ్మవారి ఆలయప్రహరీని రూ.1,50,000లతో నోవా విద్యాసంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి కృష్ణారావు నిర్మించారు. మడిచర్ల గ్రామానికి చెందిన మోటూరి మారుతీశ్రీధర్, అమ్మవారి ఆలయం ఎదుట ఆర్చిగేటు, బాహ్యాలింగం వద్ద మండపం, వాటర్‌ట్యాంకును సుమారు రూ.3లక్షలతో ఏర్పాటు చేశారు. మూల్పూరి లక్ష్మణస్వామి ఆలయఅభివృద్ధికి 100 సిమెంట్‌కట్టలు ఉచితంగా అందించగా విజయవాడకు చెందిన తుమ్మల వెంకటేశ్వరరావు రూ.1,60,000లతో స్వామివారి తూర్పు భాగంలో ఆర్చినిర్మాణం చేశారు. చిలకలపూడి జితేంద్ర కుటుంబసభ్యులు రూ.2 లక్షలతో హోమశాల, స్వామివారి ఆలయ ద్వారపు గేట్లు, మహారు ద్రాక్షమండపం నిర్మించారు. ముసునూరుకు చెందిన వి.బాలవెంకటరామ్ రూ.1,70,000 లతో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశపీఠాలను ఏర్పాటుచేశారు. విజయరాయికి చెందిన పావులూరి సుబ్బారావు అమ్మవారి ఆలయనిర్మాణానికి ఐదుసెంట్లు స్థలాన్ని వితరణగా అందజేశారు. ఏలూరుకు చెందిన ఆర్.వెంగళరెడ్డి మంచినీటి సరఫరా ట్యాంకును నిర్మించారు. బలివేకు చెందిన కాట్రుఅలివేలు ఆలయ ప్రాంగణంలో టైల్స్‌వేయించగా దిమ్మటలక్ష్మీనారాయణ, దేవాదాయ భూముల్లో బోర్లువేయడంతో పాటు జల్లులస్నానాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఏలూరుకు చెందిన పర్వతనేని రాధాకృష్ణ స్వామివారి పవళింపుసేవకు సంబంధించిన ఉయ్యాలలు చేయించగా చెక్కపల్లికి చెందిన పర్వతనేని బాలగంగాధర్‌రావు ప్రతి శివరాత్రికి భక్తులకు జల్లులస్నానాలు ఏర్పాటు చేస్తున్నారు. గొల్లపల్లికి చెందిన చలసాని మల్లిఖార్జున్‌రావు స్వామివారి అంతరాలయంలో ఏసీ ఏర్పాటుచేయగా, ఏలూరుకు చెందిన వేల్పుల సురేష్ కార్తీక పౌర్ణమి లక్ష వొత్తుల పూజాకార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజా సామాగ్రిని అందిస్తున్నారని ఆలయకమిటీ సభ్యులు, ఆలయఈవో నాగసురేష్ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. బలేరామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాసరావు, కమిటీసభ్యులు చిన్నంశ్రీనివాస రావు, తుమ్మల నాగేశ్వరరావు, గోరింట్ల లలితకుమారి, గుడివాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో వైద్యశిబిరం

**నూజివీడు రూరల్:** గొల్లపల్లి గ్రామంలో జ్వరపీడితులను గుర్తించేందుకు గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యఅధికారిణి డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో ఎస్సీకాలనీలో ప్రత్యేక మెడికల్ క్యాంపును నిర్వహించారు.

## స్లూయిజ్ పనుల పరిశీలన

**నూజివీడు రూరల్:** రావిచర్ల గ్రామంలోని చిన్నచెరువుకు ఏర్పాటుచేస్తున్న స్లూయిజ్ (షటర్లు, తూము) పనులను గ్రామసర్పంచ్ కాపా శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క స్లూయిజ్‌ను రూ.3లక్షలతో నిర్మిస్తున్నామన్నారు.

## సంపూర్ణ పారిశుధ్య మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

**ముసునూరు:** స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా లోపూడి గ్రామంలో పలుకాలనీల్లో నిర్మాణంలోవున్న మరుగుదొడ్లను గురువారం ఎంపీడీవో కె.పార్థసారధి, వెలుగు సిబ్బందితో కలిసి మండలప్రత్యేక అధికారి వి.ఎస్ సత్యనారాయణ పరిశీలించారు.మండలాన్ని సంపూర్ణపారిశుధ్యమండలంగా తీర్చిదిద్దేందుకు అందరు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## నివాసగృహాల మంజూరుకు అవగాహన సదస్సు

**నూజివీడు టౌన్:** అందరికి నివాసగృహాలు అనే పథకం కింద నూజివీడు పురప్రజలకు 3070 గృహాలుమంజూరు అయ్యాయని, అయితే లబ్ధిదారుని వాటా చెల్లించాల్సి ఉంటుందని మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి రాంబాబు తెలిపారు. మున్సిపల్ పరిధిలో నివాసగృహాల మంజూరుకు సంబంధించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కేటగిరిలుగా నివాసగృహాలను జిప్లస్-3 విభాగంలో మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.

## సబ్సిడీపై ట్రాక్టర్లు అందజేత

**నూజివీడు రూరల్:** వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మోపర్తికల్యాణి, నూజివీడుకు చెందిన వడిత్యాదేవిలకు రాష్ట్రప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లద్వారా రూ.2.50లక్షల సబ్సీడీతో అందజేసిన రెండుట్రాక్టర్‌లను గురువారం నూజివీడు తెలుగుదేశంపార్టీ నాయకులు నూతక్కివేణుగోపాలరావు, వెంకటాయపాలెం గ్రామసర్పంచ్ బాణావతు గోప్యాలు అందజేశారు.

## విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**నూజివీడు టౌన్:** కర్నూలుజిల్లాలో విద్యార్థిని మృతికి సంబంధించి సమగ్ర విచారణ నిర్వహించడంతో పాటు పాఠశాల యాజమాన్యం పై దాడిచేసిన విద్యార్థిసంఘాల నాయకుల పై కూడా చర్యలు తీసుకోవాలని నూజివీడు ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘటనపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు.

## ఆవులను కబేళాకు తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**ఆగిరిపల్లి:** ఆవులను కబేళాకు తరలిస్తున్న సలీమ్‌అనేవ్యక్తి పై గురువారం ఆగిరిపల్లి పోలీసులు కేసునమోదు చేశారు. హనుమాన్‌జంక్షన్ నుండి విజయవాడ కబేళాకు ఆటోలో గోవులను తరలిస్తుండగా ఈదులగూడెం గ్రామంవద్ద ఆగిరిపల్లి ఎస్సై ఎం.లక్ష్మణ్ పట్టుకున్నారు.

## అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయండి

**నూజివీడు రూరల్:** బీజేపీ జాతీయఅధ్యక్షుడు అమిత్‌షా మూడురోజుల విజయవాడ పర్యటనలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని ఘనస్వాగతంపలకాలని పార్టీ పరిశీలకులు డి.శివాజి అన్నారు. గురువారం మండలపార్టీ అధ్యక్షుడు నక్కాశ్రీనివాసరావు అధ్యక్షతన మండలస్థాయి మోర్చా నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజి మాట్లాడుతూ భారీగా బైక్‌ర్యాలీతో విజయవాడకు వెళ్ళాలన్నారు.

# దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

## భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 20) డి | 27) ఎ | 34) సి |
| 1) డి | 7) ఎ | 14) సి | 21) బి | 28) సి | 35) సి |
| 2) సి | 8) బి | 15) బి | 22) ఎ | 29) బి | 36) డి |
| 3) బి | 9) ఎ | 16) ఎ | 23) డి | 30) సి | 37) డి |
| 4) సి | 10) బి | 17) బి | 24) సి | 31) సి | 38) సి |
| 5) బి | 11) ఎ | 18) డి | 25) సి | 32) డి | 39) ఎ |
| 6) ఎ | 12) సి | 19) సి | 26) ఎ | 33) సి | 40) బి |

## ఉద్యోగాలు

### మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 26
**సీనియర్ ఇంజనీర్** **ఖాళీలు:** 13
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్** **ఖాళీలు:** 13
**అర్హత:** సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**చిరునామా:** CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
**వెబ్‌సైట్:** www.mazdock.com/

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 40
**కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
**అర్హత:** ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 30న
**వేదిక:** Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in/data/Advt.AME.docx

### ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 25
**రీసెర్చ్ అసోసియేట్** **ఖాళీలు:** 5
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
**అర్హత:** (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో** **ఖాళీలు:** 20
**విభాగాలు:** క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
**అర్హత:** (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
**వయసు:** రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 7న
**వేదిక:** Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
**వెబ్‌సైట్:** www.iari.res.in/

### నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 16
**జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు** **ఖాళీలు:** 5
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
**సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు**
**ఖాళీలు:** 11
**విభాగాలవారీ ఖాళీలు:** మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
**అర్హత:** ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 25
**వెబ్‌సైట్:** www.nalcoindia.com

## గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ నెం. |
| --- | --- | --- | --- |
| ● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ | ఏరోజుకారోజు | 252208 | 9848824365 |
| ● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ | ఏరోజుకారోజు | 251644 | 9966552447 |

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

## సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణా - వివేకం
వెంకట్రామా - జయ జానకి నాయక

# సమస్యల నిలయం డ్రైవర్స్ కాలనీ



కాలనీ రోడ్డుపై నిలిచిన మురుగునీరు



రోడ్డు మూసివేస్తూ పెరిగిన చెట్లు

■ తాగునీటికి కటకట ■ అంతర్గత రహదారులు అధ్వానం
■ విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో జీవనం
■ అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టని ప్రజల బాధలు

(తిరువూరు)

స్థానిక 9వ వార్డులోని డ్రైవర్స్ కాలనీలో కనీస అవసరాలైన తాగునీరు, విద్యు త్ సౌకర్యం లేక చీకట్లో విషకీటకాల మధ్య జీవనం సాగిస్తున్నారు. తమ కాలనీలో అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలు పర్యాయాలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేస్తున్నా తమ గోడు పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రైవేటు హాస్టల్ ఉండటంతో హాస్టల్ వినియోగించిన నీరురోడ్డుమీదే నిలిచి రాకపోకలకు ఇబ్బం దిగా మారుతోంది. రహదారికి ఇరుపైపులా కచ్చా డ్రెయిన్లు లేకపోవడంతో రోడ్డుపై మురుగునీరు నిలిచి పరిసర వాసులు అంటువ్యాధుల బారిన పడుతున్నట్లు ఆ ప్రాంత మహిళలు పేర్కొంటున్నారు. తమ కాలనీలో అంతర్గత రహదారుల్లో ఒకేఒక్క సిమెంట్‌రోడ్డు నిర్మించారని ఈ రోడ్డుకు ఇరువైపులా పిచ్చిచెట్లు పెరిగి రోడ్డు మూసుకు పోయిందని కాలనీ వాసులు తెలిపారు. ఈరోడ్డులో పాములు తిరుగుతుంటాయని, సాయంత్రమైతే ఈ కాలనీలో లైట్లు వెలగక పోవడంతో ట్యూషన్‌నుంచి తమ పిల్లలు ఇంటికివచ్చే సందర్భంలో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రైవర్స్ కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

## రూ.42.50 లక్షలతో రోడ్డు పనులు



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న స్వామిదాసు

**తిరువూరు:** ఎరుకోపాడులో చంద్రన్నబాట పథకంలో రూ.42.50 లక్షలతో చేపట్టిన సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగల జనార్దన్, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కారుమంచి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డా లక్ష్మణరావు జడ్పీకోఆప్షన్ సభ్యుడు పుష్పరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థినికి అభినందన



**తిరువూరు:** ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన స్థానిక నాగార్జున కాలేజీ విద్యార్థిని షేక్ రేష్మను గురువారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ కె.శేషగిరిరావు మాట్లాడుతూ ఎ.కొండూరు మండలం కోడూరు గ్రామంలో చిల్లర దుకాణం నడుపుకునే ఇమామ్ కుమార్తె రేష్మ ఇంటర్‌లో 975 మార్కులు సాధించి తన లక్ష్యం అయిన వైద్యరంగంలో సీటును కైవసం చేసుకుందని అభినందించారు. ఈ విద్యార్థినికి ఎటువంటి ఫీజులేకుండా తమ కాలేజీలో చదువు చెప్పడంతో పాటు రెండు సంవత్సరాలు నీట్ శిక్షణ అందించామన్నారు. రేష్మను కాలేజి కరస్పాండెంట్ వేమూరి నాగేశ్వరరావు, చైర్మన్ దిరిశాల హనుమంతరావు, డైరెక్టర్లు సూరిబాబు, నరసింహారావు, తదితరులు అభినందించారు.

## కళా రూపాలపై అవగహన సదస్సు

**తిరువూరు:** స్థానిక సత్యబీఈడీ కాలేజీలో వివిధ కళా రూపాలు అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుడు వాణిరంగారావు విద్యార్థినీ విద్యార్థులకు నటన, పౌరాణిక, పద్యనాటకాలు, చిత్రలేఖనం తదితర అంశాలను వివరించారు.

# ఎన్.హెచ్ ఆక్రమణల తొలగింపు



**ఎ.కొండూరు:** విజయవాడ - భద్రాచలం జాతీయ రహదారి 30 ప్రధానరహదారి పక్కన ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేస్తామని ఎ.కొండూరు తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన ఎ.కొండూరు ప్రధాన రహదారి మెయిన్ సెంటర్లో కొందరు వ్యాపారులు తమ గృహానికి ఆనుకుని ఉన్న ఎన్.హెచ్ ఆక్రమణలకు పాల్పడుతున్నారని, వారికి తొలగించమని హెచ్చరించినా నెలరోజులుగా పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ఇటీవల ఎన్.హెచ్ రహదారి పనులు పూర్తికావడంతో వాహనాల రాకపోకలు రద్దీగా ఉంటున్నాయని, గ్రామానికి చెందిన వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకుని పక్కాగా నిర్మాణాలను చేపట్టడ వల్ల వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వీటిని తొలగించమని నెలరోజుల క్రితమే హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో గురువారం ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టారు. డిప్యూటీ తహసీల్దార్ డేవిడ్‌రాజు, ఆర్ఐ మోహనరావు, పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్‌లతోపాటు రెవెన్యూ సిబ్బంది ప్రొక్లెయిన్‌ను ఏర్పాటు చేసి ఆక్రమణలు తొలగించి పనులు చేపట్టారు.

## ముగిసిన ఇంటర్వ్యూలు

**ఎ.కొండూరు:** గత మూడు రోజులుగా వివిధ కార్పొరేషన్‌లకు జరుగుతున్న ఇంటర్వ్యూలు గురువారంతో ముగిశాయని ఎంపీడీఓ ఏఎన్‌వి నాంచారరావు తెలిపారు. గురువారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బీసీ, కాపు కార్పొరేషన్‌లకు ఇంటర్వ్యూలు నిర్వహించగా బీసీలకు 135 మంది అభ్యర్థులు, కాపులకు 67 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఇఓపిఆర్‌డి ఝాన్సీరాణి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, కమిటీ సభ్యుడు గడ్డి కృష్ణారెడ్డి, పిన్నమనేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పంపిణీ



**తిరువూరు:** స్థానిక పాతతిరువూరు ప్రాంతంలో శ్రీవసుధవెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మునిసిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి ప్రారంభించారు. సుమారు రెండువేల మంది భక్తులకు ఈ మట్టి విగ్రహాల పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘుకుమార్, కౌన్సిలర్ యండ్రాతి మాధవి, జెవివి.ప్రతినిధి యం.రాంప్రదీప్, వసుధ డైరెక్టర్ దుబ్బాకు ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ఎ.కొండూరులో:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చీమలపాడు గ్రామానికి చెందిన అంజనీపుత్ర సేవాసమితికి సంబంధించి నాగరాజు తయారుచేయించిన 50 మట్టి విగ్రహాలను పాఠశాల విద్యార్థులకు తహసీల్దార్ సురేష్‌కుమార్‌అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి కృష్ణారెడ్డి, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యార్థుల ర్యాలీ



**విస్సన్నపేట:** మట్టిగణపతేమహాగణపతి అనే నినాదంతో విస్సన్నపేట సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ మేడామోహన్‌రావు ర్యాలీని ప్రారంభించారు. డైరెక్టర్ మేడాశ్రీహర్ష, టెక్నోస్కూల్ ప్రిన్సిపల్ రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాల సాధనగా చదువులు సాగించాలి

**తిరువూరు:** విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనగా చదువులు సాగించాలని ప్రిన్సిపాల్ టీ.రంగరాజు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకాలేజీలో జూనియర్ విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. ఎస్సై సురేష్‌కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి విషసంస్కృతికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముంగా జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ పరిశీలిన

**తిరువూరు:** పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు పరిశీలించారు. విద్యార్థినీలకు అందిస్తున్న ఆహారం పరిశీలించారు.

## కార్పొరేషన్ రుణాలకై ఇంటర్వ్యూలు

**తిరువూరు:** స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 300 మంది హాజరయ్యారు. చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, కమిషనర్ జి.రఘుకుమార్, ఆయా బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ఐదోరోజు కొనసాగిన వైద్యశిబిరం

-గంపలగూడెం: విషజ్వరాలకు సంబంధిచి తునికిపాడు ఉచిత వైద్యశిబిరం గురువారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ వై. పల్లవి 20మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## ఉపాధిహామీ రికార్డులు పరిశీలన



**విస్సన్నపేట:** విస్సన్నపేట మండలపరిషత్ హాల్లో మండల ఉపాధిహామీ రికార్డులను సీఆర్‌డీ ఏ డిప్యూటీ కమిషనర్ సునీత, రాష్ట్రమొక్కల పెంపకం మేనేజరు తదితరులు గురువారం పరిశీలించారు. ఏపీవో ప్రమీల ఆధ్వర్యంలో ఉపాధిహామీ రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డులు రాసే విధానాన్ని, అందులో లోటుపాట్లను వివరించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



మరుగుదొడ్డి పరిశీలిస్తున్న తహసీల్దార్

**ఎ.కొండూరు:** అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లులో నాణ్యత తక్కువగా ఉందని ఎ.కొండూరు తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఆయ న అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయగా ప్రభుత్వం ఈ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లు చిన్నగా నాశిరకంగా ఉన్నాయని వీటిని నాణ్యముగా అందించేందుకు కాంట్రాక్టర్‌తో మాట్లాడతామన్నారు. గ్రామాల్లో పచారీ షాపుల్లో విక్రయించే నూనెల్లో కల్తీ ఎక్కువగా జరుగుతుందని, ఎ.కొండూరు గ్రామంలో మూడు పచారీ షాపుల్లో విక్రయిస్తున్న నూనెల శ్యాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపామని తెలిపారు. కల్తీ జరిగినట్లు తెలిస్తేవారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.